ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-2-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 4, పేజీలు : 12 వెల : 6.50

జమ్మూ-కాశ్మీర్‌లోనూ కుంగుతున్న భూమి 5లో
నిర్మలమ్మ బడ్జెట్‌ను మెచ్చుకున్న తాలిబన్లు

# ఇక జగనన్న విదేశీ విద్యాదీవెన

## విదేశీ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు పొందిన 213మంది విద్యార్థులకు రూ.19.95 కోట్ల సాయం

### ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల పేద విద్యార్థులకు చేయూత

### అర్హులైన విద్యార్థుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ: సిఎం జగన్



శుక్రవారం జగనన్న విదేశీ విద్యాదీవెనకు అందించిన మొత్తానికి భారీ చెక్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాలకు చెందిన సామాజికంగా పేద విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుతం కీలక నిర్ణయం తీసుకుంది. జగనన్న విదేశీ విద్యాదీవెన పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది. ఏ విధమై కోటాలు లేకుండా అర్హులైన విద్యార్థులందరికి సంతృప్త స్థాయిలో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ప్రతి ఏడాది రెండు తరుణాల్లో విదేశీ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు. సంబంధిత శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీల నేతృత్వంలో రాష్ట్ర స్థాయి ఎంపిక కమిటీ ద్వారా పూర్తి పారదర్శకంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు.ఈ ఏడాది టాప్ 200 విదేశీ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు పొందిన 213 మంది విద్యార్థులకు మొదటి విడత సాయంగా రూ.19.95 కోట్లను శుక్రవారం సీఎం జగన్ తన వ్యక్తిగత మజిలీ కార్యాలయం నుంచి బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాలకు జమచేసారు.ఇందుకు సంబంధించిన భారీ నకలు చెక్కును మంత్రులు,అధికారులు,విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు.విదేశీవిద్యా దీవెన అర్హత లభించిన విద్యార్థినిలను ఆయన స్వయంగా ఆశ్శీసులు అందించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విదేశీ విద్య విషయంలో విద్యార్థులకు అన్యాయం చేసిందన్నారు.పారదర్శకతలేకుండా వ్యవహరించిందన్నారు.ఈ పథకం కింద కొద్దిమందికి అవకాశం కల్పించినట్లు చెప్పుకున్న గత ప్రభుత్వం ఎంపికల్లో తీవ్ర అన్యాయాలకు పాల్పడిందన్నారు.పూర్తి అవినీతి,ఆశ్రిత పక్షపాతంతో వ్యవహరించిందన్నారు. విదేశీ విద్యాసంస్థల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు,పేలవమైన ర్యాంకున్న సంస్థల ఎంపికతో విద్యార్థులకు నాణ్యమై విద్యను అందించని దుస్థితి కొనసాగిందన్నారు.అరకొర సాయంగా ఎస్సీ,ఎస్టీలకు రూ.15లక్షలు,ఇతరులకు రూ.10లక్షలు ఇచ్చిందన్నారు. ఫీజుల చెల్లింపులో పెద్దఎత్తునబకాయిలును చంద్రబాబు ప్రభుత్వం పెట్టిందన్నారు. 2016-17విద్యావత్సరం నుంచి 3.326మంది విద్యార్థులకు సంబంధించిన రూ.318కోట్లు ఫీజులకు ఎగనామం పెట్టిందన్నారు. చంద్రబాబు ఈ దుశ్చర్య కారణంగా ఎందరో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారన్నారు.కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి రూ.6లక్షల లోపు వారికే అవకాశం కల్పించిందన్నారు.ఇప్పుడు తాము ఈ నిబంధనలు సడలించామన్నారు. కుటుంబ వార్షికాదాయాన్ని రూ.8లక్షలకు పెంచామన్నారు.తమ ప్రభుత్వం గతప్రభుత్వ విధానాలకు పూర్తి భిన్నంగా, గర్వంగా పారదర్శకంగా విదేశీ విద్య దీవెనను అమలు చేస్తుందన్నారు.నాణ్యమైన విద్యకు అవకాశం కల్పిస్తూ ప్రపంచ విశ్వవిద్యాలయాల క్యూఎస్ ర్యాంకింగ్ ఆధారంగా 200ల నాణ్యమై విద్యను అందించిన యూనివర్శిటీలను ఎంపిక చేసామన్నారు.ప్రతిభకు పట్టం గడుతూ టాప్100క్యూస్ కలిగిన విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గరిష్టంగా ≫2


శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

# అనిల్! నీకు చేసింది మరచిపోయావా!

## నేను తప్పు చేసి ఉంటే శిక్షించాలని దేవుడిని అడుగుతున్నా

## నా కుటుంబాన్ని ఎందుకు శపించావు?

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** నన్ను అనుమానించకుంటే, నేను తప్పుచేసి ఉంటే, నేనే జగన్మోహన్‌రెడ్డికి దూరమైఉంటే ఆ దేవుడిని అడుగుతా నన్నే శిక్షించమని అని శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం రూరల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనిల్‌కుమార్ యాదవ్ మీద నేను ఏనాడు విమర్శలు చేసే పరిస్థితి లేదని, కానీ నాపై అనిల్ విమర్శలు చేసిన నేపథ్యంలో వాటికి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏర్పడిందని, అంతేకాక నేను అడిగే ప్రశ్నలకు అనిల్‌కుమార్ యాదవ్ సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. మా ఇద్దరి బంధం చాలా గొప్పదని, ప్రాణ స్నేహితుల కన్నా ఎక్కువగా ఉండేవాళ్లం. కానీ కొన్ని ≫2


బంగారుపాళ్యంలో మాట్లాడుతున్న నారా లోకేష్

# లోకేష్‌ను అడ్డుకొన్న పోలీసులు

### ప్రచార వాహనం సీజ్
### టిడిపి కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట
### 2 గంటల పాటు స్తంభించిన ట్రాఫిక్

**బంగారుపాళ్యం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం మండల కేంద్రం బంగారుపాళ్యంలో శుక్రవారం యువగళం పాదయాత్ర నిర్వహిస్తూ వచ్చిన జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను పోలీసులు అడ్డుకొన్నారు. ప్రచార వాహనానికి పోలీసుల అనుమతి లేదని, ఈ కూడలిలో నారా లోకేష్ మాట్లాడటానికి వీలులేదని పోలీసులు హుకుం ప్రదర్శించారు. ఆ సమయంలో పోలీసులకు తెలుగుదేశం కార్యకర్తల మధ్య వాగ్వివాదం, తోపులాట జరిగింది. ప్రచార వాహనంను సీజ్ చేయడానికి ప్రయత్నించిన పోలీసులపై టిడిపి కార్యకర్తలు దాడికి పూనుకొన్నారు. టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 8వ రోజు మండలంలోని మొగిలి నుండి ప్రారంభించారు. సుమారు 10 కిమీ నడచి సాయంత్రం మండల కేంద్రం బంగారుపాళ్యంకు లోకేష్ చేరుకొన్నారు. తొలుత జామియా మసీదు సందర్శించి అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన లోకేష్ అనంతరం బంగారుపాళ్యం నాలుగు రోడ్లకూడలికి చేరుకొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి ప్రచారరథం పైకివెళ్లి మాట్లాడటానికి ప్రయత్నించారు. ఆ సమయంలో పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి మీరు మీ ప్రచార రథానికి అనుమతులు లేదని పేర్కొన్నారు. ఆ సమయంలో నారా లోకేష్, మాజీ మంత్రి అమరనాథరెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తినాని, పలువురు టిడిపి నాయకులు పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డితో వాగ్వివాదంకు దిగారు. ఆ సమయంలో ≫2

# పార్లమెంటులో అదానీ తుఫాన్

### ● హిండెన్‌బర్గ్ కుంభకోణంపై చర్చకు పట్టుపట్టిన విపక్షాలు ● జెపిసి వేయాలంటూ నినాదాలు ● స్తంభించిన కార్యకలాపాలు ● నిరసనల మధ్య సోమవారానికి వాయిదా




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** పార్లమెంటు బడ్జెట్‌సమావేశాల్లో రెండోరోజు కూడా సభా కార్యక్రమాలకు విపక్షాలు ఆటంకం కలిగించాయి. అదాని హిండెన్‌బర్గ్ నివేదికలపై చర్చలుజరపాల్సిందేనని పట్టుబట్టాయి. ప్రస్తుతం స్టాక్‌మార్కెట్‌లో అదానిగ్రూప్ కంపెనీలపైనా దర్యాప్తులుజరపాలని పట్టుబట్టారు. ఉభయ సభలను వాయిదా అనంతరం ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. ప్రతిపక్ష సభ్యులు ఉభయసభల్లో వెల్‌లోనికి దూసుకువచ్చి మాకు జెపిసి కావాలి అంటూ నినాదాలుచేసారు. రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ సభ్యులు వెల్‌లోనికి దూసుకుని రావడం నిబంధనలకు వ్యతిరేకమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అంతకుముందు ప్రీలంచ్ సమావేశంలోకూడా ఉభయసభలు మొదటి అర్ధభాగం వాయిదాపడ్డాయి. తర్వాత ప్రారంభించినప్పటికీ రాజ్యసభలో విపక్షాలు 15 నోటీసులు ఇచ్చాయి. 267 నిబంధన కింద ఆదాని గ్రూప్ హిండెన్‌బర్గ్ అంశాలపై సమగ్ర విచారణ జరపించాలని పట్టుబట్టాయి. ఈ ఆరునోటీసులు కాంగ్రెస్‌ఎంపిలు ఇచ్చారు. లోక్‌సభలో సభా కార్యకలాపాలుకూడామధ్యాహ్నం రెండు గంటలవరకూ వాయిదాపడ్డాయి. కాంగ్రెస్ సభాపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే ఆధ్వర్యంలోని మొత్తం విపక్షాల కూటమి అదానిగ్రూప్‌పై విచారణ జరిపించాలని, జెపిసి లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని పట్టుబట్టాయి. శుక్రవారం కూడా విపక్షనేతలు మల్లిఖార్జున్‌ఖర్గే ఛాంబర్‌లో సమావేశం అయి సభల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. అదాని గ్రూప్ స్టాక్ కుంభకోణంపై మరింతగా నిలదీయాలని కోరారు. గతనెల 31వ తేదీ ప్రారంభించిన బడ్జెట్‌సమావేశాలు ఏప్రిల్ ఆరవ తేదీవరకూ జరుగుతాయి. మొత్తం 66 రోజుల్లో 27 సార్లు సమావేశాలుంటాయి. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోనికి దూసుకువచ్చి మరీ నినాదాలుచేయడంతో పదేపదే సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తుండటంతో ఉభయసభలను సోమవారానికి వాయిదావేసారు.



**సుప్రీంకోర్టుకు అదాని వ్యవహారం**

దేశంలో ఇపుడు రెండేరెండు ప్రధాన సంఘటనలు కుదిపేస్తున్నాయి. ఒకటి ఎన్నికైన ప్రజాప్రతినిధులతో ముడిపడి ఉన్న న్యూఢిల్లీ లిక్కర్‌స్కామ్‌కాగా ఇపుడు తాజాగా వెలుగులోకి వచ్చిన అదాని హిండెన్‌బర్గ్ వ్యవహారం రెండోదిగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. హిండెన్‌బర్గ్ నివేదికతో అదానిగ్రూప్ సంస్థలు గడచిన పదిరోజుల్లోనే 108 బిలియన్ డాలర్లు నష్టపోయింది. ప్రపంచ కుబేరుల జాబితాలో రెండోస్థానంనుంచి అదాని 21వ స్థానానికి పడిపోయారు. కేవలం పదిరోజుల్లోనే అంతా తారుమారై పోయింది. నివేదికను ఖండించిన అదాని తమ సంస్థపై చేసిన దాడి కాదని దేశంపై జరిగిన ≫2


కేంద్ర బడ్జెట్‌లో రైల్వేకు కేటాయించిన నిధుల వివరాలను వెల్లడిస్తున్న డిఆర్ఎం రమణారెడ్డి

# రాష్ట్రంలో రైల్వేకు రూ.8,406 కోట్లు

### కొత్తరైలు మార్గాలు, విద్యుద్దీకరణ, ఇతర సౌకర్యాల కోసం మంజూరు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** రాబోయే 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబంధించి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రూ.13,786.19 కోట్ల రూపాయల నిధులను కేటాయించారని గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ కె.వెంకటరమణారెడ్డి వెల్లడించారు. ఇది గత ఏడాదితో పోలి చ్తే 65 శాతం అధికం అని ఆయన అన్నారు. శుక్రవారం సాయంత్రం అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, కీలక విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు సుదర్శన్‌రెడ్డి, తులసీరాం, కుందా ప్రదీప్ బాబు, రాజేంద్రప్రసాద్, పుష్పరాజ్,గంగరాజ్, డాక్టర్ ప్రభావతి గజలక్ష్మి తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ నెల 1న ప్రవేశ పెట్టిన 2023-24 వార్షిక బడ్జెట్‌లో రైల్వే శాఖ రూ.2.41 లక్షల కోట్ల రూపాయల నిధులను కేటాయించిందన్నారు. ఈ కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాల్లోని తెలంగాణకు రూ.4,418కోట్లు,ఆంధ్రప్రదేశ్‌కు రూ.8,406కోట్లను మంజూరు చేసిందన్నారు.

**ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు:** డబ్లింగ్, ట్రిప్లింగ్, బైపాస్‌రైలుమార్గాలకు రూ.3,374.44కోట్లను మంజూరుచేశారు. నూతన రైలుమార్గాలకు రూ.819కోట్లు, విద్యుద్దీకరణకు రూ.588 ≫2


శుక్రవారం హైదరాబాద్‌లో విశ్వనాథ్ అంతిమయాత్ర దృశ్యం

# 'కళా తపస్వి'కి కన్నీటి వీడ్కోలు

### అభిమాన జనసందోహం మధ్య విశ్వనాథ్ అంత్యక్రియలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** తెలుగు చిత్ర పరిశ్రమకు అద్భుతమైన చిత్రాలను అందించిన దిగ్గజ దర్శకుడు కళాతపస్వి కాశీనాథుని విశ్వనాథ్ (93) ప్రస్తానం ముగిసింది.ఆయన భౌతికకాయానికి శుక్రవారం మధ్యాహ్నం పంజాగుట్ట శ్మశానవాటికలో బ్రాహ్మణ సాంప్రదాయాల ప్రకారం అంతిమ సంస్కారాలు పూర్తయ్యాయి.కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. విశ్వనాథ్ పార్థివదేహానికి ఆయన కుమారులిద్దరు నాగేంద్రనాథ్, రవీంద్రనాథ్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన కడసారి చూపు కోసం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సినీ ప్రముఖులు తరలివచ్చారు.

అంతకు ముందు ఫిలింనగర్‌లోని ఆయన నివాసం నుంచి పంజాగుట్ట శ్మశానవాటిక వరకు అంతిమ యాత్ర నిర్వహించారు. తెలుగు జాతి గర్వించదగ్గ దిగ్గజ దర్శకుడు కె.విశ్వనాథ్‌కు కడసారి వీడ్కోలు పలికేందుకు అభిమానులు భారీ సంఖ్యలో అంతిమ యాత్రలో పాల్గొన్నారు. కాగా, తెలుగు సినిమాకు ఒక స్థాయిలో నిలిపారు కళాతపస్వి ప్రముఖ దర్శకుడు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత కె.విశ్వనాథ్. ఆయన మరణంతో ≫2

# ఐఎఎస్ అధికారులపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధి హామీ పథకంబిల్లుల చెల్లింపులో ఐఎఎస్ అధికారులపై ఏపీ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.ఈ కేసులో సీనియర్ ఐఎఎస్ అధికారులు గోపాలకృష్ణ ద్వివేది.ఎస్ఎస్‌రావత్, దినేష్‌కుమార్ హైకోర్టుకు హాజరయ్యారు.ఇందులో ద్వివేది, రావత్ 70 కోర్టు ధిక్కరణ కేసుల్లో న్యాయస్థానానికి రావడంపై హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇన్ని కేసులు నమోదవవుతుంటే, కోర్టుఉత్తర్వులంటే అంత లెక్క లేని తనం ఎందుకని న్యాయస్థానం ప్రశ్నించింది. ఏమవుతుందిలే అనే బరితెగింపు వైఖరి ప్రదర్శిస్తే, ఊరుకుంటామనే భ్రమల్లో అధికారులు ఉండొద్దని కోర్టు హెచ్చరించింది. తరచు మిమ్మల్నే చూడటానికి న్యాయస్థానానికే చికాకు వేస్తోంది.దేశంలో కల్లా కోర్టు ధిక్కరణ కేసులు ఏపీలోనే ఎక్కువగా ఉన్నాయని హైకోర్టు కామెంట్ చేసింది.

# 6 లక్షల లడ్డూల తయారీ

### తిరుమలలో రూ.50కోట్లతో అత్యాధునిక యాంత్రిక వ్యవస్థ

### భక్తుల అవసరాలకు తగినట్లుగా ఏర్పాట్లు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిదర్శనార్థమ్ దేశవిదేశాల నుంచి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రోజు రోజుకూ రెట్టింపవుతుండటంతో, అందుకు తగ్గట్లు అవసరమైన గోవిందుని లడ్డూప్రసాదాలు తయారు చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు దృష్టి పెట్టారు. తదనుగుణంగా లడ్డూ తయారీలో కీలకమైన బూందీ తయారుపోటులో 50కోట్ల రూపాయలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యంత్రాల వ్యవస్థ అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రతిరోజూ 3.50లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. ఈ లడ్డూ ప్రసాదాల కోసం భక్తులునుంచి డిమాండ్ ఏర్పడుతోంది. సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. అయితే అందుకు తగ్గట్లు ఉత్పత్తి జరగడంలేదు. తిరుమలకొండపై భక్తుల రద్దీ లక్షమంది పైగాచేరిన రోజుల్లో సరాసరి 80వేలమందికి పైగా 90వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించిన రోజుల్లో ఒక్కో భక్తునికి 2నుంచి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తున్నారు. చాలావరకు లడ్డూప్రసాదాల కోసం భక్తులు లడ్డూవితరణ శాల వద్ద క్యూలలో నిలబడి తంటాలు పడుతున్నారు. ఏడుకొండల వెంకన్న దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత,పవిత్రత ఉన్న లడ్డూప్రసాదం అందుకునేందుకు ప్రతి భక్తుడు ఉవ్విళ్ళూరుతుంటారు. ప్రస్తుతం టిటిడి అమలు చేస్తున్న విధానంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజుకు సరాసరి 70వేలవరకు లడ్డూలు సరిపోతున్నాయి. ఇక మిగిలిన 2.70లక్షల లడ్డూలనే భక్తులకు విక్రయించాల్సి వస్తోంది.ఇందులో టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూ ప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నాయంపై టిటిడి అధికారులు ఆలోచన చేశారు. గత ఏడాది 11.54కోట్ల వరకు లడ్డూలు విక్రయాలు జరిగాయంటే లడ్డూప్రసాదానికి ఉన్న పవిత్రత అర్థమవుతుంది. ప్రతినెలా కూడా 20 లక్షల మంది నుంచి 22లక్షలమంది వరకు భక్తులు వెంకన్నను దర్శించుకుంటుండగా లడ్డూలఅమ్మకాలు మాత్రం కోటిపైనే ఉంటుంది. గోవిందుని దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు ఉత్పత్తిలో కీలకమైన బూందీ తయారీకి అధునాతన యంత్రపరికరాలు వినియోగించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అడుగులేస్తోంది. భక్తుల సంఖ్య లక్షమందికి పైగా పెరిగినా కోరినన్ని లడ్డూలు ఇచ్చే దిశగా కార్యా చరణ రూపొందిస్తోంది. ప్రస్తుతం 24గంటలూ తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు)తోబాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 2వేల వరకు ,వడలు 1500వరకు తయారుచేస్తున్నారు. ఈ ప్రసాదాల తయారీలో బూందీపోటులో సామర్థ్యంపెంచాలనే దిశగా ఆలోచన చేశారు. ఈ ఏడాది డిసెంబర్‌నాటికి ఈ సామర్థ్యంతో అత్యాధునిక యంత్రాల వ్యవస్థ అందుబాటులోకి తీసుకు వచ్చేవిధంగా ప్రణాళికలు రూపొందించారు. ≫2

కృష్ణా జలాలపై తెలంగాణ పోరాటం 2లో



శుక్రవారం జగనన్న విదేశీ విద్యాదీవెన విద్యార్థుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమచేస్తున్న సీఎం జగన్

# ఇక జగనన్న విదేశీ విద్యాదీవెన

రూ.1.25 కోట్ల వరకు.మిగిలిన వారికి గరిష్టంగా రూ.1కోటి వరకు ఎంతైతే అంత 100% ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ అవకాశం కల్పించామన్నారు.100 తరువాత నుంచి 200 వరకు ర్యాంకులు పొందిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థులకు గరిష్టంగా రూ.75లక్షల వరకు100% ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ అవకాశం కల్పించామన్నారు.ఇక మిగిలిన విద్యార్థులకు గరిష్టంగా రూ.50లక్షలు లేని పక్షంలో ట్యూషన్ ఫీజులో 50శాతం ఏదీ తక్కువైతే అది చెల్లించడం జరుగుతుందన్నారు.విదేశీ విశ్వ విద్యాలయానికి వెళ్ళే విద్యార్థులకు విమాన,వీసా చార్జీలు సైతం మన ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేస్తోం దని తెలిపారు.విదేశాలకు వెళ్ళే విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకునేలా వారి చదువులు ఒక్కో మెట్టు ఎక్కే కొద్ది నాలుగు వాయిదాల్లో ఉపకారవేతనం మంజూరు చేస్తామన్నారు.ఇమ్మిగ్రేషన్ కార్డు(I-94) పొందిన విద్యార్థుల మొదటి వాయిదా, మొదటి సెమిస్టర్ ఫలితాలు అనంతరం రెండవ వాయిదా, 2వ సెమిస్టర్ ఫలితాలు విడుదలైన తరువాత 3వ వాయిదా, విజయవంతంగా 4వ సెమిస్టర్ పూర్తి చేసిన తరువాత మార్కుల జాబితా సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన తరువాత చివరి విడతగా నాలుగవ వాయిదా చెల్లిస్తామన్నారు. తద్వారా శాచురేషన్ విధానంలో పూర్తి పారదర్శకంగా నిజమైన అర్హులందరికి లబ్ధి చేకూరుతుందన్నారు.రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీలు ఏర్పాటు చేస్తామన్నారు.దేశంలో మొదటి అత్యుత్తమ విశ్వ విద్యాలయాల్లో మన రాష్ట్ర యూనివర్సిటీలు ఉండాలన్నారు. ఆయా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు మేలు చేసే విధంగా ప్రమాణాలను పెరగడంతో పాటుగా,అన్ని మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు కార్యచరణను రూపొందించాలని ఉన్నత విద్యా శాఖాధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీలు ఐఐటీల స్ధాయిలో తీర్చిదిద్దాలనా న్నరు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్(ఎన్ఐఆర్ఎఫ్)లో విశ్వవిద్యాలయాలను ఉన్నత స్ధాయికి తీసుకుని వెళ్ళే దిశలో అధికారులు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు. కాకినాడ, అనంతపురం రెండు జెఎన్టీ యూ విశ్వవిద్యాలయాలు,ఆంధ్రా విశ్వవిద్యాలయం, ఎస్వీ యూనివర్సిటీ, పద్మావతి మహిళా యూనివర్సిటీ తోపాటు, ట్రిపుల్ ఐటీలను ఇప్పుడున్న పరిస్థితి నుంచి మెరుగైన పరిస్థితుల్లోకి తీసుకువెళ్ళడంపై కార్యాచరణ రూపొందించాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్దం చేసి ఎన్ని నిధులు అవసరమో చెప్పాలన్నారు.కడపలో రానున్న ఆర్కిటెక్ విశ్వవిద్యాలయంపైన కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.గత ప్రభుత్వ హయంలో ట్రిపుల్ ఐటీలకు సంబంధించి రూ.180 కోట్లకు పైగా నిధులను మళ్లించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 11 మెడికల్ కాలేజీలు మా త్రమే ఉన్నాయన్నారు. కొత్తగా 16 మెడికల్ కాలేజీలను తీసుకుని వస్తున్నామన్నారు.దీని వలన మెడికల్ సీట్లు సంఖ్య గణనీయంగా పెరగబోతుందన్నారు. ఆ కాలేజీల్లో 70శాతం సీట్లు కన్వీనరు కోటాలోను, మిగిలిన 30శాతం సీట్లు పేమెంటు కోటాలో ఉండే విధంగా ఆలోచన చేయాలన్నారు. సీట్ల సంఖ్య పెరుగుతుండటంతో పేద విద్యార్థులకు మరిన్ని సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌పాషా,సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున,బీసీ సంక్షేమం,సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి ఏండీ ఇంతియాజ్, ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి,కాపు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీ జి.రేఖారాణి ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమం తరువాత సీఎం జగన్ అధికారులతో జగనన్నకు చెబుదాం కార్యక్రమం సన్నాహక కార్యక్రమాలపై సమీక్షను నిర్వహించారు.జాతీయ సేవా పథకం కింద ఇటీవల భారత గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొన్న,అవార్డులు పొందిన ఎన్ఎస్ఎస్ అధికారులు సీఎం జగన్‌ను కలిసారు.

# అనిల్! నీకు చేసింది మరచిపోయావా!

పరిస్థితుల వలన దూరంగా ఉంటున్నామనే తప్ప పూర్తిగా దూరం కాలేదని తెలిపారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జగన్మోహన్‌రెడ్డికి ద్రోహం చేశాడని, అది నీ బిడ్డలకు శాపంలా తగులుతుందని అన్నావని చెప్పారు. అనిల్ నీ నోటి నుంచి ఆ మాటలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా నువ్వు నన్ను విమర్శించవచ్చు కానీ నా బిడ్డలను ఎందుకు శపించావని బాధను వ్యక్తపరిచారు. నా బిడ్డలకు పెళ్లిళ్ల అయ్యాయి. వారు వేరే ఇంటి కోడళ్లుగా ఉన్నారు. అనిల్ ఆ విషయం మర్చిపోయావా వాళ్లని నాశనం అయిపోతారు అని ఎలా చెప్పావని నిలదీశారు. 2009లో 90 ఓట్లతో నువ్వు ఓడిపోతే నా బిడ్డలు భోజనం కూడా చేయలేదు.ఆ విషయం మరిచిపోయావా నా కుటుంబం నీ కుటుంబం అని నేను అనుకోలేదు.. ఇద్దరి కుటుంబం ఒక్కటేనని నేను అనుకున్నానని తెలియజేశారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నాపై ఎప్పుడూ ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఉండేవాడని అన్నావు, కానీ నీ మీద నేను ఎప్పుడూ ఎత్తుకు పై ఎత్తులు వేయలేదని స్పష్టంగా చెప్పారు. తమ్ముడు అనిల్ నిన్ను కార్పొరేటన్‌ను చేసింది ఎవరు ఆనం వివేకానందరెడ్డి కాదా, మరిచిపోయావా, మీకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చింది వివేకానందరెడ్డి కాదా అని గుర్తు చేశారు. నేను నీ కంటే సీనియర్ నాయకుడిగా ఉన్నా మీ ఎలక్షన్స్‌లో చీఫ్ ఎలక్షన్ ఏజెంట్‌గా పని చేశాను మర్చిపోయావా అని అన్నారు. 2009లోనువ్వు ఓడిపోతే నిన్ను నా భుజాన ఎత్తుకుని చిన్నవాడైనా అనిల్‌కుమార్ యాదవ్ నాయకత్వం వర్ధిల్లాలిఅని గొంతెత్తి అరిచానుకదా ఈ అన్నను ఎలా మరిచావా అని ప్రశ్నించారు. నువ్వు వివేకాందరెడ్డికి దూరంగా ఉండడమే కాకుండా ఓ సమావేశంలో ఆనం వాళ్ల ఇంటి మీదకు వెళ్తావని అన్నావుకదా ఈ విషయాన్ని గుర్తు చేశారు. ఆయన ఆనాడు మీకు కార్పొరేషన్ సీటు ఇవ్వకుంటే నువ్వు ఈ నాడు ఎమ్మెల్యేవి అయ్యేవాడివా అనిల్ అని సూటిగా ప్రశ్నించారు. కానీ నేను ఏనాడు జగన్మోహన్‌రెడ్డి ఇంటి మీదకు పోతానని అనలేదన్నారు. రెండు రోజులలో ఎన్నికలు ఉండగా పార్టీకి దూరం కాలేదు అనిల్..నేడు ఏడాది ఉండగా దూరమయ్యానని, దీనిని గర్వంగా చెప్పుకుంటానన్నారు.

# 6 లక్షల లడ్డూల తయారీ

శుక్రవారం తిరుమలలో జరిగిన డయల్ యువర్ ఇఓ కార్యక్రమంలోనూ ఇఓ ఏవి ధర్మారెడ్డి ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. తిరుమలేశుని లడ్డూప్రసాదానికి ఉన్న ప్రత్యేకత, పవిత్రతతో 2014 లో పేటెంట్ హక్కులు కూడా టిటిడి పొందింది. దీంతో శ్రీవారి లడ్డూలను ఇంకెక్కడా బయట తయారు చేయడానికి వీల్లేదు. లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర(ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్పత్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు,కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తున్నారు. దానికంటే ముందే ఆలయానికి సమీపంలో ఉన్న బూందీపోటులో కిలోల కొద్దీ బూందీ తయారీకి పోటు కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు. భక్తుల రద్దీ పెరిగే ప్రత్యేక రోజుల్లో, వారాంతపుసెలవు రోజుల్లో లడ్డూలు భక్తులకు కోరినన్ని విక్రయించడంలో టిటిడి కొంత ఇబ్బందులు ఎదుర్కొంటోంది. దీన్ని దృష్టిలో ఉంచుకునిపోటులో అధునాతన యంత్రాలు వినియోగించడం వల్ల బూందీ మిశ్రమంతయారీ పెరిగి, 6లక్షల వరకులడ్డూలుతయారుచేసే సామర్థ్యంవస్తుంది. టిటిడి వార్షికఆదాయం 3వేలకోట్ల రూపాయ లపై గానేఉన్నా లడ్డూప్రసాదాలవిక్రయాలద్వారా రూ.500కోట్ల పైగానే సమకూర్చుకునే దిశగా చూస్తున్నారు.

# రాష్ట్రంలో రైల్వేకు రూ.8,406 కోట్లు

కోట్లు, రైలు భద్రతకై రూ.768.14కోట్లు, రైలు మార్గాల పునరుద్దరణకై రూ.1,360 కోట్లు, టిసిఎస్‌కై రూ.68.34కోట్ల చొప్పున మంజూరుచేశారు.అలాగే నడికూడి-శ్రీకాళహస్తి నూతన రైలు మార్గానికి రూ.202 కోట్లు,గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలుమార్గానికి రూ.980కోట్లు, గుత్తి-ధర్మవరం డబ్లింగ్ రైలు మార్గానికి రూ.90.6కోట్లు, ధర్మవరం-పాకాల-కాట్పాడి డబ్లింగ్ ప్రాజెక్టుకై రూ.40కోట్లు అకోల-డోన్ డబ్లింగ్‌కై రూ.60 కోట్లు,విజయవాడ, ఖాజీపేట, రేణిగుంట,వాడి,గుత్తి బైపాస్ రైలుమార్గాలకు రూ.383.12కోట్లను మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా మిషన్ ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టులో భాగంగారూ.588కోట్లు మంజూరు చేసిందన్నారు. మన్మాడ్-ముద్ఖేడ్-డోన్ మార్గంలో విద్యుదీకరణకై రూ.315.6కోట్లు, ఆంధ్రప్రదేశ్‌లో 72, తెలంగాణ రాష్ట్రంలో 39 రైల్వేస్టేషన్లను రూ.555కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నామని, వీటితోపాటు జోన్ పరిధిలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికై రూ.215కోట్లు, ట్రాఫిక్ సదుపాయాలకై రూ.204కోట్లు, ఖాజీపేట పిరియాడికల్ ఓవార్హాలింగ్ వర్క్‌షాపుకై రూ.160కోట్లు, అధికరద్దీగల రైలు మార్గాలలో స్వర్ణచతుర్భుజి స్వర్ణ వికర్ణీ ప్రాజెక్టులో భాగంగా ఆర్ఓబి, ఆర్‌యుబిల నిర్మాణాలకై రూ.200ల కోట్లు, చెర్లపల్లి సెటిలైట్ టెర్మినల్ అభివృద్ధికి రూ.82కోట్లు, కర్నూలులోని రైలు బోగీల మరమ్మత్తుల కర్మాగారానికి రూ.125కోట్లు, తిరుచానూరు రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.8.5కోట్లు, అవసరమైన రైల్వే స్టేషన్లలో ప్లాట్‌ఫాంలో ఎత్తు పెంపు, ఎఫ్ఓబి నిర్మాతలకు రూ.53.43 కోట్లు, గుంతకల్లు రైల్వే విద్యుత్ లోకో షెడ్ అభివృద్ధి పనులకై రూ.5.6 కోట్ల రూపాయలను మంజూరు చేశారని తెలిపారు.



శుక్రవారం హైదరాబాద్‌లో విశ్వనాథ్ భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి తలసాని,చిరంజీవి తదితరులు

# 'కళా తపస్వి'కి కన్నీటి వీడ్కోలు

సినీ పరిశ్రమ ఒక్కసారిగా మూగబోయింది. ఆయన ఎన్నో అద్భుత చిత్రాలను తెరకెక్కించి సినీ ప్రియుల మదిలో చెరగని ముద్రను వేశారు. లోతైన మాటలు, వీనుల విందైన సంగీతంతో ఆయన తెరచెక్కించే చిత్రాలు ప్రతి సినీ ప్రియుల మదిలో చెరగని ముద్రను వేశారు. కళలకు జీవం పోస్తూ ఆయన తీసిన చిత్రాలు అజరామరం. అందులోనూ ఆయన రచించి, తెరకెక్కించిన 'శంకరాభరణం, సప్తపది, స్వాతిముత్యం, సూత్రధారులు, స్వరాభిషేకం' ఈ ఐదు చిత్రాలు అంతటా ప్రాచుర్యం సొంతం చేసుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం ఈఐదు చిత్రాలకు జాతీయ అవార్డులను అందించింది. ఆయన ప్రతి సినిమాలో సంస్కృతి, సంప్రదాయాలకు, కళలకు పెద్దపీట వేశారు. ఎన్నో చిత్రాల్లో నటించారు.

**పార్థివదేహానికి ప్రముఖుల నివాళులు..**

కళాతపస్వి విశ్వనాథ్ మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పార్థివదేహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. మెగస్టార్ చిరంజీవి, నిర్మాతలు అల్లు అరవింద్, దగ్గుబాటి సురేష్ బాబులు విశ్వనాథ్ పార్థివదేహానికి నివాళులర్పించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, సినీనటులు రాజశేఖర్ కోటాశ్రీనివాసరావు, చంద్రమోహన్, మురళీమోహన్,ఆర్.నారాయణమూర్తి,దర్శకుడు బోయపాటి, శేఖర్ కమ్ముల తదితరులు నివాళులర్పించారు.

**అపురూప కళాఖండాలు సృష్టించి, ఇంటిల్లిపాది చూసే సినిమాలను తీశారు: వెంకయ్యనాయుడు**

'విశ్వనాథ్‌పరమదించడం చాలా విచారకరం. ఆయనకు నేనుఅభిమానిని. ఎన్నో అపురూప కళాఖండాలు సృష్టించి ప్రజలకు అందించారు. సమాజంలో మార్పును సృష్టిస్తూ ఎన్నో అధ్భుతమైన సినిమాలు ఆయన తీశారు.అస్లీలత, అసభ్యతకు తావు లేకుండా ఇంటిల్లిపాది చూసే సినిమాలను తీశారు విశ్వనాథ్' అన్నారు.

**సమాజానికి చక్కని సందేశం అందించారు: మంత్రి తలసాని:** "విశ్వనాథ్‌గారు తీసిన చిత్రాల ద్వారా సమాజానికి చక్కని సందేశం అందించారు. ఆయన సినిమాలు చాలా మంది జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయి. ఇండస్ట్రీలో ఎన్నో జానర్ల సినిమాలొచ్చాయి కానీ..విశ్వనాథ్ గారు తీసిన సినిమాలు ప్రత్యేకం. ఆయన సంస్కృతి, సంప్రదాయాలపై ఆయనకు మంచి పట్టుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో ఆయనది ప్రత్యేక స్థానం. ఆయన లేని లోటు తీరనిది" అన్నారు.

**ఆయన సినిమాలు యువదర్శకులకు గ్రంథాలయాలు: చిరంజీవి**

'విశ్వనాథ్ దర్శకత్వంలో నేను ఎంతో నేర్చుకున్నా. ఆయన సినిమాలు యువదర్శకునికి గ్రంథాలయాలు. ఆయన నాకు పితృసమానం. ఆయనతో నాకు పరిచయం ఏర్పడటం దేవుడు ఇచ్చిన వరం. ఇంద్ర సినిమా వారణాసిలో షూటింగ్ అయ్యే టైంలో నా పక్కనే ఉన్నాడు. ఈరోజు శంకరాభరణం సినిమా రిలీజ్ అయింది. అదే రోజు ఆయన మనకి దూరం అయ్యాడు".

# లోకేష్‌ను అడ్డుకొన్న పోలీసులు

పోలీసులు టిడిపి కార్య కర్తల మధ్యతోపులాట చోటు చేసుకొంది. మీ ప్రచార వాహనానికి ఎలాంటి అనుమతులు ఇచ్చేది లేదని డిఎస్పీ ఖరాఖండిగా పేర్కొనడంతో కూడలి ప్రక్కన వున్న ఓ నివాస గృహం పైకి వెళ్లి నారా లోకేష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రసంగం అనంతరం నారా లోకేష్ ఆ ఇంటి పైనుండి కిందికి రావడానికి ప్రయత్నించారు. కానీ అప్పటికే ప్రచార రథంను సీజ్ చేయడానికి పోలీసులు వాహనాన్ని చుట్టుముట్టారు. ఆ సమయంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి మా లోకేష్ ప్రచార రథం నుండి ప్రసంగించలేదని, నివాస గృహం పైనుండి ప్రసంగించారని ఎందుకు వాహనంను సీజ్ చేస్తున్నారని పోలీసులను ప్రశ్నించారు. ప్రచార రథంను సీజ్ చేయడానికి ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంలో కార్యకర్తలు పోలీసులపై దాడి చేయడానికి ప్రయత్నించారు. నివాస గృహంపైన వున్న నారా లోకేష్, మాజీ మంత్రి అమరనాథరెడ్డిలు కార్యకర్తలను సుముదాయించే ప్రయత్నం చేశారు. చివరకు అతికష్టం మీద నారా లోకేష్ నివాస గృహం పైనుండి కిందికి దిగి మళ్ళీ పాదయాత్రకు పూనుకొన్నారు. ఆ సమయంలో ప్రచార వాహనంను కచ్చితంగా సీజ్ చేస్తున్నామని డిఎస్పీ సుధాకర్‌రెడ్డి టిడిపి నాయకులను హెచ్చరించారు. తిరిగి పోలీసులు, టిడిపి కార్యకర్తలకు మధ్య వాగ్వివాదం, తోపులాటలు చోటు చేసుకొన్నాయి. వాహనంను సీజ్ చేయరాదంటూ కార్యకర్తలు వాహనం ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. చివరికి ప్రచార వాహనంను అక్కడే వదలిపెట్టి నారా లోకేష్ పాదయాత్రగా తగ్గువారిపల్లి, కొత్తపల్లి, కరిడివారిపల్లి, వజ్రాలపురం విడిది కేంద్రం వరకు చేరుకొన్నారు. సుమారు 2 గంటల పాటు బంగారుపాళ్యంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఒక సమయంలో పోలీసులు, కార్యకర్తలకు మధ్య జరుగుతున్న తోపులాట, వాగ్వివాదం భయాందోళకు గురి చేసింది.

# అదానీ తుఫాన్

దాడి అన్నారు. అయితే అదానిగ్రూప్ 413 పేజీల స్పందనను హిండెన్‌బర్గ్ తిప్పికొట్టింది. జాతీయ వాదంపేరుతోచేసిన మోసాన్ని దాచలేరని వెల్లడించింది. ఈ క్రమంలో హిండెన్‌బర్గ్‌పై న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని అదానిగ్రూప్ ప్రకటించింది. ఇపుడు అదాని హిండెన్‌బర్గ్ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. అమెరికాకు చెందిన నాథన్ ఆండర్సన్ నేతృత్వంలోని హిండెన్‌బర్గ్‌కు వ్యతిరేకంగా న్యాయవాది ఎంఎల్‌శర్మ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసారు. భారత్‌లోని సంస్థలపైనా దర్యాప్తుచేయించాలనికోరారు. హిండెన్‌బర్గ్ సంస్థ అధికారులు కలిసి అమాయకులైన ఇన్వెస్టర్లను దోపిడీచేస్తున్నారని, కల్పిత కథలతో అదానిగ్రూప్‌స్టాక్స్ కుప్పకూలేలా చేస్తున్నారని ఆరోపించారు. హిండెన్‌బర్గ్ అధినేత నాథన్ అండర్సన్ భారత్‌లోని ఆయన సంస్థలపైనా దర్యాప్తు జరిపించాలని కోరారు. లక్షలాదిమంది అమాయక ఇన్వెస్టర్లను మోసంచేస్తున్నందున ఆండర్సన్‌తోపాటు ఆతనిభాగస్వాములపై కేసునమోదుచేయాలని పిటిషనర్‌కోర్టును అభ్యర్థించారు. హిండెన్‌బర్గ్‌నివేదిక తర్వాత అదానిగ్రూప్‌షేర్లు భారీగాపడిపోయి ఇన్వెస్టర్లు కోట్లాదిరూపాయలు నష్టపోయారు. స్టాక్ ప్రైస్‌లో భారీగా నష్టపోయిన ఇన్వెస్టర్లకు పరిహారం ఇప్పించాలని కోర్టును కోరారు. పిటిషనర్ న్యాయవాది ఎంఎల్‌శర్మ అమాయకుల భవిష్యత్తుపై ఆధారపడిన తీర్పునేపథ్యంలో తక్షణ విచారణచేపట్టాలని కోరారు.

# కృష్ణా జలాలపై తెలంగాణ పోరాటం

## నదీ జలాల్లో న్యాయమైన వాటా తేల్చాలని డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి3:** కృష్ణా నదీ జలాల వివాదాన్ని పరిష్కరించాల్సిన కేంద్రం మరో కొత్త వివాదానికి తెరతీసింది. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి కృష్ణా నదీ వాటా తేల్చాలని తెలంగాణ ప్రభుత్వం 2014 నంచి ఆందోళన చేస్తున్నా స్పందించని కేంద్రం కొత్త కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పాటుపై కీలక పరిణామాన్ని తెరపైకి తెచ్చింది. ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలా? వద్దా? అనే దానిపై అభిప్రాయం తెలిపేందుకు అటార్నీ జనరల్ వెంకటరమణి నిరాకరించారు. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై గతంలోనే ఏజీ అభిప్రాయాన్ని కేంద్రం కోరింది. అయితే, ఏజీగా ఆయన బాధ్యతలు చేపట్టక ముందు.... సీనియన్ న్యాయవాదిగా ఏపీ ప్రభుత్వం తరఫున కొన్ని కేసుల్లో హాజరైనందున తన అభిప్రాయాన్ని చెప్పలేనని స్పష్టం చేశారు. దీంతో ఆ ఫైల్‌ను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు కేంద్రం పంపింది. రాష్ట్ర విభజన తర్వాత... తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీకి కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఆ తర్వాతే బ్రిజెష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును నోటిఫై చేయాలంటూ సుప్రీంకోర్టులో తెలంగాణ పిటీషన్ దాఖలు చేసింది. తెలంగాణ పిటీషన్‌ను ఉపసంహరించుకుంటే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రం పలుమార్లు పేర్కొంది. కేంద్రం హామీ మేరకు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌ను తెలంగాణ ఉపసంహరించుకుంది. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని తొలుత కేంద్ర న్యాయశాఖ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఉన్న బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌తోనే విచారిస్తే సరిపోతుందని అభిప్రాయపడింది. దీనిపై అటార్నీ జనరల్ అభిప్రాయం ప్రకారం ముందుకెళ్లాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ ఏజీ అభిప్రాయాన్ని కోరింది. ఇందుకు ఏజీ విముఖత చూపడంతో ఆ ఫైల్‌ను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు కేంద్రం పంపింది. తుషార్ మెహతా అభిప్రాయం తర్వాత కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై కేంద్రం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. తుషార్ మెహతా నిర్ణయం కీలకంగా మారనుంది. కృష్ణా నదీ పరివాహక ప్రాంతం అధికంగా ఉన్న తెలంగాణ నదీ జలాల్లో న్యాయమైన వాటా కావాలని ఇప్పటికే కృష్ణా నదీ జలాల యాజమాన్య బోర్డు ముందు తెలంగాణ ప్రభుత్వం సమర్థవంతమైన వాదనలు వినిపించింది. బోర్డు జాప్యం చేస్తే న్యాయ పోరాటం తప్పదని హెచ్చరించింది. తెలంగాణకు 299 టిఎంసీలు,ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎంసీల నీటి వాటాను అంగీకార యోగ్యం కాదని కనీసం 50శాతం వాటాను తెలంగాణకు కేటాయించాలని నీటిపారుదల శాఖ డిమాండ్ చేసింది. కృష్ణా నదీ జలాల్లో న్యాయమైన వాటా కోసం న్యాయ పోరాటానికి మరోసారి సిద్దం అవుతున్నట్లు తెలంగాణ నీటిపారుదల శాఖ కేంద్రాన్ని హెచ్చరించింది. ఇప్పటికైనా కేంద్రం స్పందించి కృష్ణా నదీ జలాల వాటా తేల్చాలని నీటిపారుదల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ కేంద్ర జలశక్తిశాఖకు లేఖ రాసినా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని నీటిపారుదల శాఖ అధికారులు ప్రశ్నిస్తున్నారు.

## వారం - వర్జ్యం

4-2-2023 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తె శ్రవణం
చతుర్దశి రా.08-50; పునర్వసు ఉ.09-06
వర్జ్యం సా.05-59 ల 07-45
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** ప్రముఖులతో పరిచయం. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. గృహ ప్రాప్తి.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**కన్య:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**వృశ్చికం:** శారీరక, మానసిక అలసట ఉంటుంది. విలువైన వస్తువులు కొనుగోలు.

**ధనుస్సు:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**మకరం:** భూ తగాదాలు మరింత తీవ్రం. వాక్చాతుర్యంలో పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. స్త్రీలకు స్థిరాస్తి యోగం.

**మీనం:** నూతన వస్త్రాభరణాలు లభిస్తాయి. వ్యవసాయ భూమి కొనుగోలు చేసే సూచన.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:03/02/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 923856
2nd Prize Rs.7000/- 79614
3rd Prize Rs.3500/-
11613 11866 33624 43732 47511
51110 70069 80245 94565 95749
4th Prize Rs.200/-
1783 1970 2181 2499 3306 3955 4572
5051 6737 9198
5th Prize Rs.100/-
2212 4881 6231 6867 7623 7643 8423
8812 9482 9953
6th Prize Rs.50/-
0027 1431 3432 4529 5657 6904 8421
0047 1476 3461 4622 5667 6996 9102
0072 1718 3613 4627 5740 7056 9164
0146 1743 3708 5033 5911 7075 9266
0202 1967 3787 5095 6224 7248 9351
0209 2026 3949 5119 6305 7737 9520
0246 2214 3950 5137 6316 7752 9592
0390 2413 3984 5159 6536 7852 9616
0544 2678 4162 5166 6592 7908 9637
0565 2805 4163 5338 6640 8040 9660
0786 2865 4187 5360 6674 8159
0957 3160 4301 5399 6676 8220
1069 3170 4340 5429 6732 8239
1133 3309 4341 5496 6759 8324
1265 3418 4369 5539 6826 8419

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 796845
2nd Prize Rs.7000/- 96359
3rd Prize Rs.3500/-
01760 23954 27491 29573 60636
68285 71075 77567 83980 86691
4th Prize Rs.200/-
1132 2327 3391 3756 4148 4495 5968
9272 9839 9869
5th Prize Rs.100/-
0100 1026 1315 3187 4815 5414 8175
8248 8604 9807
6th Prize Rs.50/-
0000 1736 2881 4398 5846 7659 9186
0003 1874 2913 4454 5875 7680 9247
0250 1984 2927 4461 6233 7692 9254
0267 2121 2967 4692 6363 7781 9294
0289 2168 2983 4803 6776 7971 9383
0383 2235 3030 5078 6824 7977 9491
0437 2395 3764 5158 6958 8030 9603
0958 2410 3862 5198 7141 8050 9826
1062 2425 4106 5225 7316 8061 9910
1081 2558 4113 5250 7324 8103 9927
1115 2564 4209 5292 7329 8315
1133 2624 4256 5561 7330 8348
1242 2641 4295 5583 7416 8363
1601 2688 4303 5639 7583 8391
1624 2771 4341 5762 7637 9110

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:03/02/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 329974
2nd Prize Rs.7000/- 83531
3rd Prize Rs.3500/-
00243 14803 27651 46388 55439
61404 63358 77007 77722 92887
4th Prize Rs.200/-
0615 1300 1934 2150 4129 4310 4504
4540 4751 9952
5th Prize Rs.100/-
0710 1601 2718 3149 3599 4130 4471
7731 7895 8267
6th Prize Rs.50/-
0100 1399 2921 4639 5910 7041 9061
0138 1469 2953 4687 6011 7066 9160
0148 1520 2958 4722 6130 7124 9366
0287 1525 2967 4808 6190 7128 9376
0302 1566 2986 4859 6325 7180 9468
0328 1637 3007 5044 6351 7277 9508
0447 1646 3656 5055 6446 7348 9555
0554 1753 3729 5378 6477 7363 9676
0557 1760 3758 5404 6486 7424 9715
0720 1883 3926 5507 6491 7541 9936
0800 1899 4037 5521 6559 8061
1140 2236 4340 5728 6652 8166
1264 2476 4377 5729 6938 8232
1285 2564 4524 5745 6953 8444
1341 2692 4591 5792 7012 8477

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 843237
2nd Prize Rs.7000/- 91770
3rd Prize Rs.3500/-
04009 16264 17685 32690 42540
60973 67607 79391 92692 98916
4th Prize Rs.200/-
0233 0284 0789 0917 1561 3820 7882
8395 9607 9958
5th Prize Rs.100/-
1193 2122 2820 4096 5577 5881 6390
7898 8079 9106
6th Prize Rs.50/-
0119 1376 3322 4780 6387 7714 9011
0146 1389 3428 4852 6397 7796 9240
0241 1418 3475 4944 6488 8014 9320
0352 1661 3510 5202 6527 8083 9452
0487 1727 3641 5217 6595 8116 9461
0494 1762 3744 5227 6599 8118 9470
0558 1802 3796 5501 6666 8137 9538
0586 1893 3984 5672 6939 8192 9609
0660 2341 4092 5722 6967 8351 9832
0812 2466 4135 5733 7054 8435 9949
0987 2589 4265 5832 7061 8801
1104 2774 4362 5906 7170 8821
1141 2842 4581 6043 7269 8842
1216 3203 4595 6103 7491 8873
1257 3294 4735 6175 7624 8895

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:03/02/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 518389
2nd Prize Rs.7000/- 14295
3rd Prize Rs.3500/-
15016 17065 20446 36996 57349
63873 71583 79943 86715 87827
4th Prize Rs.200/-
0192 0275 3052 4648 4992 6138 6846
8582 9285 9332
5th Prize Rs.100/-
0055 2537 3230 4508 4805 5731 6117
7661 8449 8540
6th Prize Rs.50/-
0205 2175 3645 5030 6169 7452 9146
0282 2242 3680 5040 6180 7834 9227
0402 2382 3885 5064 6330 7878 9273
0451 2433 3894 5121 6370 7916 9425
0853 2504 3952 5185 6417 7965 9514
0868 2727 4019 5240 6472 8029 9549
1101 2769 4071 5269 6768 8238 9651
1251 2848 4084 5307 6865 8404 9670
1507 2934 4147 5421 7027 8486 9901
1728 2936 4211 5666 7159 8569 9907
1812 3239 4372 5714 7184 8630
1847 3303 4457 5733 7197 8751
1856 3401 4660 5782 7362 8912
1969 3562 4856 5813 7365 8940
2128 3569 4859 5860 7420 9104

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 173218
2nd Prize Rs.7000/- 90495
3rd Prize Rs.3500/-
16951 28523 30822 36178 39921
39960 40557 63732 65823 84396
4th Prize Rs.200/-
0858 2233 2529 3705 4071 4879 5728
7824 8586 9706
5th Prize Rs.100/-
0274 1948 3261 3680 4632 7356 7927
8016 8225 9973
6th Prize Rs.50/-
0277 1793 2993 4304 5658 8009 8975
0316 1810 2998 4327 5698 8014 9139
0636 1841 3090 4343 5852 8141 9233
0705 2075 3195 4436 5868 8177 9276
0819 2110 3228 4452 5954 8386 9552
1031 2154 3481 4456 6019 8468 9580
1324 2155 3530 4698 6409 8495 9717
1483 2173 3547 4734 6454 8587 9718
1504 2230 3603 4765 6466 8644 9771
1583 2549 3694 4881 6862 8659 9919
1613 2685 4038 4903 6968 8670
1671 2690 4042 5297 7101 8787
1694 2909 4087 5327 7481 8813
1727 2923 4152 5452 7516 8845
1779 2943 4302 5649 7860 8885

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:03/02/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 968520
2nd Prize Rs.7000/- 39017
3rd Prize Rs.3500/-
09698 14492 31649 37763 41651
47663 48990 57356 66970 83834
4th Prize Rs.200/-
0308 0380 1485 2379 3148 3707 7038
8845 9446 9892
5th Prize Rs.100/-
0125 1147 1636 1830 2386 2648 3668
4715 7125 7336
6th Prize Rs.50/-
0047 2118 3919 5499 6717 8264 9087
0145 2220 3999 5510 6847 8290 9107
0164 2299 4115 5607 7101 8296 9159
0487 2462 4247 5616 7206 8342 9201
0524 2473 4355 5628 7335 8396 9319
0547 2707 4491 5656 7389 8412 9395
0777 2881 4696 5930 7417 8502 9463
0996 2910 4714 5962 7462 8566 9761
0999 3094 4861 5985 7569 8613 9819
1287 3363 5176 6103 7790 8702 9962
1580 3414 5316 6345 7935 8714
1664 3586 5397 6378 7939 8794
1776 3627 5454 6443 7961 8855
1991 3748 5467 6447 7971 8870
2081 3852 5493 6686 8002 8898

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 489341
2nd Prize Rs.7000/- 13881
3rd Prize Rs.3500/-
07522 13201 23564 35835 44794
58449 64103 70270 83010 99038
4th Prize Rs.200/-
0352 1355 3090 3119 5027 6326 8897
9537 9556 9935
5th Prize Rs.100/-
2819 5463 5485 6524 6839 7980 8680
8695 8919 9235
6th Prize Rs.50/-
0456 1338 2836 4562 5977 7486 9141
0491 1358 2946 4660 6037 7667 9423
0511 1403 3002 4816 6059 7708 9447
0539 1507 3215 5199 6102 7820 9540
0599 1544 3304 5282 6140 7876 9581
0738 1548 3719 5318 6207 7962 9766
0739 1585 3799 5319 6287 8562 9770
0816 2180 3816 5353 6342 8599 9787
0897 2183 3896 5486 6389 8703 9958
0992 2297 4210 5532 6508 8772 9977
1119 2402 4241 5556 6659 8774
1196 2499 4386 5667 6701 8807
1198 2702 4492 5672 7274 8862
1219 2736 4529 5684 7394 8956
1313 2789 4530 5688 7455 9105

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:03/02/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 629947
2nd Prize Rs.7000/- 38737
3rd Prize Rs.3500/-
00386 37572 44492 49377 61031
67929 94285 97140 97413 98014
4th Prize Rs.200/-
0189 2584 4180 4286 6660 7220 7760
8375 8399 9880
5th Prize Rs.100/-
1274 1657 1863 4172 4593 5114 7486
9311 9457 9876
6th Prize Rs.50/-
0056 1429 2978 4107 6091 7451 9504
0261 1615 3170 4139 6454 7772 9512
0285 1686 3229 4435 6487 7780 9545
0370 1710 3245 4538 6519 8144 9617
0407 2097 3423 4796 6553 8387 9646
0639 2228 3536 4854 6609 8890 9686
0730 2261 3759 5017 6661 8961 9755
0816 2268 3802 5442 6792 8974 9861
0898 2372 3911 5449 6818 9016 9927
0952 2381 3927 5451 6821 9140 9996
0969 2651 3937 5700 7167 9167
1156 2706 3956 5823 7183 9246
1191 2785 4021 5838 7214 9345
1380 2796 4065 5961 7248 9452
1385 2848 4099 6078 7259 9475

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 432189
2nd Prize Rs.7000/- 76419
3rd Prize Rs.3500/-
00272 04953 19310 19644 20147
22257 73928 86482 90815 90982
4th Prize Rs.200/-
0003 1306 3289 3898 4664 7229 7492
8803 9509 9563
5th Prize Rs.100/-
0579 0604 1359 1381 4008 4051 4151
5032 7135 7683
6th Prize Rs.50/-
0091 1616 2853 4935 6370 7628 8869
0107 1686 3010 5080 6384 7836 9037
0233 1699 3053 5330 6391 7993 9049
0320 1756 3122 5356 6407 8021 9237
0410 1852 3192 5422 6490 8035 9255
0518 1891 3241 5497 6510 8037 9274
0731 1938 3347 5501 6721 8074 9397
0767 2054 3360 5514 6838 8172 9564
0871 2090 3591 5858 6867 8199 9743
0923 2318 3606 5889 6893 8274 9841
0961 2462 3802 5965 7223 8302
1024 2557 3945 6060 7417 8345
1046 2615 4086 6109 7465 8474
1392 2818 4580 6195 7474 8772
1601 2850 4616 6316 7584 8831

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:03/02/23

SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 351652
2nd Prize Rs.7000/- 73845
3rd Prize Rs.3500/-
16611 27118 38235 38747 49442
51141 62519 73714 84976 95592
4th Prize Rs.200/-
0600 0737 1832 2026 4282 6076 7237
8852 9411 9670
5th Prize Rs.100/-
0523 2722 2935 4491 6403 6556 6573
7050 8609 9414
6th Prize Rs.50/-
0095 1925 3293 5033 6499 7655 9227
0201 1926 3427 5307 6557 7746 9432
0337 1955 3449 5385 6643 7829 9470
0713 2149 3588 5666 6665 7894 9506
0748 2355 3784 5694 6776 7895 9556
0765 2356 3873 5881 7147 7968 9641
0837 2371 3965 5905 7177 8262 9676
1021 2467 4130 5962 7246 8293 9718
1143 2567 4155 6089 7282 8336 9851
1201 2615 4324 6201 7487 8507 9922
1383 2823 4469 6233 7506 8586
1436 2837 4688 6328 7509 8611
1577 2878 4846 6401 7559 8832
1681 2880 4852 6411 7570 9053
1762 3103 4956 6467 7624 9168


DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 315940
2nd Prize Rs.7000/- 48973
3rd Prize Rs.3500/-
15147 26728 37768 48184 59303
59956 61862 72980 83832 94623
4th Prize Rs.200/-
2233 2369 4491 4638 5194 5942 6920
8406 8798 9431
5th Prize Rs.100/-
2070 3049 3627 4399 5791 6020 6435
6680 9455 9467
6th Prize Rs.50/-
0020 1597 2900 4287 5722 7144 9092
0031 1627 2902 4324 5754 7225 9233
0195 1806 2912 4340 6138 7279 9256
0224 2179 2968 4366 6203 7781 9331
0250 2202 3028 4397 6213 7787 9475
0258 2305 3179 4486 6335 8031 9619
0327 2354 3184 4541 6485 8068 9716
0354 2489 3266 4655 6505 8095 9748
0502 2550 3320 4688 6747 8313 9786
0719 2605 3424 4948 6864 8438 9950
0738 2701 3565 5029 6902 8788
0819 2744 3783 5056 6990 8856
0899 2798 3894 5121 7015 8971
1094 2853 3952 5145 7082 9015
1472 2881 4202 5376 7126 9089

# ఆలయంలో తోపులాటను నియంత్రించండి

## తిరుమలలో క్షురకులు, అర్చకులు డబ్బులు అడుగుతున్నారు
## ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్ల బుకింగ్ ఇబ్బందిగా ఉంది
## 'డయల్ యువర్ ఇఒ'కు ఫిర్యాదులు



**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** వేవేడ్పుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఆలయంలోనికి చేరుకున్న భక్తులకు ఆలయంలో తోపులాట ఎక్కువగా ఉందని భక్తులు ఫిర్యాదు చేశారు. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్ భక్తులు,కళ్యాణోత్సవం సేవ భక్తులు,సర్వదర్శనం టైమ్‌స్లాట్ భక్తులను అందరినీ వైకుంఠం నుంచి క్యూలైన్లలో కలిపేస్తుండటంతో బంగారు వాకిలి చివరకు జయవిజయుల వరకు తోపులాట తప్ప డంలేదని తెలిపారు. క్షణకాలంపాటు వెంకన్నను దర్శిం చుకుని తిరిగి వెలుపలకు వచ్చే భక్తులకు తోపులాట ఇబ్బం దికరంగా ఉందని హైదరాబాద్‌నుంచి సరిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నలకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానమిస్తూఆలయంలోపల వెండివాకిలి వద్ద ఇరు కుగా ఉండటంతో లోపలకు,వెలుపలకు వచ్చే భక్తులతో కొంత సమస్య ఎదురవుతోందని,తోపులాట లేకుండాతగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాకినాడనుంచి రత్నం మాట్లాడుతూ గోవిందుని దర్శనార్థం గతనెలలో వచ్చా మని, తిరుపతి శ్రీనివాసంలో దిగాము.స్నానపు గదుల వద్ద డబ్బులు అడుగుతున్నారు. ఇక్కడ తమిళ సాంప్రదా యంలో సాంబార్ అన్నం కాకుండా తెలుగు సాంప్రదా యంలో భోజనాలు వడ్డించాలని కోరారు. ఇందుకు ఇఒ స్పందిస్తూ టిటిడిలో ఎక్కడా ఎవరికీ డబ్బులు ఇవ్వరాదని, అందరికీ ప్రతినెలా వేతనాలు అందజేస్తున్నామన్నారు. తిరుమలలో ప్రతిరోజూ లక్షమందికి వడ్డిస్తున్న అన్నప్ర సాదాలు ప్రపంచంలోనే ఎక్కడాలేని విధంగా అందిస్తున్నా మన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో 'డయల్ యువర్ ఇఒ'కార్యక్రమం జరిగింది. దేశ నలుమూలల నుంచి 29మంది భక్తులు ఫోన్‌ద్వారా తమ సూచనలు, సలహాలతో పాటు ఎదురైన సమస్యలపై ఫిర్యాదులు కూడా చేశారు. వీటన్నిటికీ ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానమిచ్చారు.హైదరాబాద్ నుంచి రామకృష్ణవర మహంన మాట్లాడుతూ తిరుమలకు కాలినడకన వచ్చా మని, భద్రతా చర్యలు కూడా లేరని అన్నారు. దీనిపై స్పం దించిన ఇఒ నడకమార్గంలో ఉన్న సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. గుంటూరు నుంచి భావనారాయణ మాట్లాడుతూ 300రూపాయల దర్శన స్లాట్ ఉదయం లేకపోవడంతో ఇబ్బందిగా ఉందని, నందకంలో తలనీలాల కేంద్రం వద్ద మహిళా భక్తులు ఇబ్బంది పడుతున్నా రన్నారు. ఇందుకు సమాధానంగా సామాన్యభక్తులు వైకుం ఠం క్యూకాంప్లెక్స్‌లో వేచివుంటారని ,రాత్రివేళ వేచి ఉండే భక్తులకు త్వరగా స్వామివారి దర్శనం కల్పించేందుకు బ్రేక్ దర్శనం సమయం మార్పు చేశాము. ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నా. బ్రేక్ దర్శనం తరువాత ప్రత్యేక ప్రవేశ దర్శనాలు మొదలవుతున్నాయన్నారు.హైదరాబాద్ నుంచి నాగేష్ మాట్లాడుతూ తిరుమలలో పాంచజన్యం విశ్రాంతి గృహం వద్దకు వెళ్లడానికి,అక్కడ నుంచి ఇతర ప్రాంతా లకు వెళ్ళాలన్నా చాలా ఇబ్బంది ఉందని తెలిపారు. ఈ ప్రశ్నకు ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా పాంచజన్యం విశ్రాంతిగృహం పిఎసి ప్రాంతంలో కొంత లోపల ఉందని, ఇక్కడి నుంచి ఉచిత బస్సులు, బ్యాటరీ వాహనాలు ద్వారా రవాణా సదుపాయం కల్పిస్తున్నాం.. విశాఖపట్నం నుంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ శ్రీవాణి టిక్కెట్ బుక్‌చేసుకుని దర్శనానికి వచ్చామని, దాతలకు గదులు కూడా బుక్‌చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. సమాధానంగా దాతలకు అవకాశం కల్పిస్తున్నాం. మంచిర్యాల నుంచి శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామంలో పురాతన ఆలయం ఉందని, ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. 2021లో విగ్రహాల కోసం డిడి కట్టామని, సమాచారం లేదన్నారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా శ్రీవాణి ట్రస్ట్ క్రింద 2,068 ఆలయాలు నిర్మాణం జరుగుతుంది. ట్రస్ట్‌ద్వారా దరఖా స్తుచేసుకుంటే సహకారం అందిస్తాం.త్వరలో విగ్రహాలు అందిస్తామన్నారు. హైదరాబాద్ చెందిన శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నదానానికి లక్షరూపాయలు విరాళమిచ్చా మని, ప్రయోజనాలు తెలియజేయాలని కోరారు. దాతలకు కల్పించేదుపాయాలపై తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో టిటిడిజెఇఒ సదాభార్గవి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, డిప్యూటీ ఈఓలు భాస్కర్, సెల్వం, హెచ్‌డిపిపి ప్రత్యేకకార్యదర్శి విభీషణశర్మ, పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్‌ఓ నీలిమ, విజిఒ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌సిసి విద్యార్ధులతో గవర్నర్ బిశ్వభూషణ్‌హరిచందన్, పలువురు అధికారులు

# సామాజిక సేవను విద్యార్థులు తమ బాధ్యతగా గుర్తించాలి

## గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యాభ్యాసంతో పాటు సామాజిక సేవను తమ బాధ్యతగా విద్యార్థులు గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ ఉద్బోధించారు. చదువు పట్ల శ్రద్దను కనపరుస్తునే విద్యార్దులు పర్యావరణ పరిరక్షణ,పరులకు సహాయం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జాతీయ సేవా పథకంలో విద్యార్థులు ఆసక్తిగా చేరడం అభినందనీయమన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన భారత గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్దులతో రాజ్‌భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ సమావేశమయ్యారు.వారి నుంచి ఆయన పలు అంశాలు తెలుసుకున్నారు.సేవ కార్య క్రమాల ప్రాధాన్యతను వారికి వివరించారు.రాష్ట్రానికి చెందిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విద్యార్దుల చురుగ్గా వ్యవహరించడం సంతోషమన్నారు.ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్దులకు మేలుచేసే అనేక కార్యక్రమాలు చేస్తుందన్నారు. గవర్నర్‌ను కలిసిన వారిలో జాతీయ అవార్డుగ్రహీతలు రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి అశోక్‌రెడ్డి,జితేంద్రగౌడ్, పార్థసా రథి,సిరిదేవనపల్లి. డి.సాయి కవాతులో పాల్గొన్న వందన, భువనేశ్వరి,రమ్య, మహా లక్ష్మి,దేదీప్య వివిఎస్ఎన్ లక్ష్మణ్, జీజీ దీపక్‌రెడ్డి, బి.గోపి, ఎస్‌రెడ్డి జీష్ణు, జె,వాసు, ఎన్ఎస్ఎస్ ఇటీఐ సమన్వయకర్త డాక్టర్ రామచంద్రరావు ఉన్నారు. గవర్నర్ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఆర్పీసిసోడియా,సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాశ్‌లు పాల్గొన్నారు.

# రూ.96 కోట్ల 73 లక్షల ఆదాయమే లక్ష్యం

## జిసిసి డిఎం జి.పార్వతీశ్వరరావు



రాజవొమ్మంగిలో మాట్లాడుతున్న డిఎం పార్వతీశ్వరరావు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ కార్యాలయం పరిధిలో ఈఏడాది రూ.96కోట్ల 73 లక్షలు జిసిసి ఆదాయ వనరుల లక్ష్యం కాగా, గత డిసెంబరు నాటికి రూ.37 కోట్ల 47 లక్షలు లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందని రంపచోడవరం జిసిసి డివిజనల్ బ్రాంచ్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ కార్యాల యంలో బ్రాంచ్ మేనేజర్ ఎం.విజయలక్ష్మి అధ్యక్షతన సేల్స్‌మెన్లు, కాంట్రాక్ట్ సేల్స్ మెన్లు, డీలర్లుతో అటవీ ఫలసాయ కొనుగోలుపై సమావేశాన్ని నిర్వహించారు. ముం దుగా డీలర్లు, సేల్స్‌మెన్లు కలిపి డియంను శాలువా కప్పి సత్కరించగా, మేనేజర్ పుష్పగుచ్చాన్ని ఇచ్చారు. అటవీ ఫలసాయ కొనుగోలు జిసిసికి ప్రధాన ఆదాయ వనరని సమావేశంలో అందరికీ వివరించారు. అనంతరం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ రంపచోడవరం జిసిసి డివిజన్ కార్యాలయ పరిధిలో 5సొసైటీలుల్లో 141 డిపోలు కొనసాగుతున్నాయని అన్నారు. అటవీ పలసాయ కొనుగోలుకు 41 కేంద్రాలు నిర్వహణ జరుగుతుందన్నారు. అడ్డతీగల, రంపచోడవరం మండల కేంద్రాలుల్లో పెట్రోల్ బంకు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోనే రంప చోడవరం పెట్రోల్ బంకు గుర్తింపు పొందిందని తెలిపారు. వాహనదారుల అత్యవ సర కాలకృత్యాలకు సౌకర్యం కూడా ఈబంకు వద్ద ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఈఏడాది మార్చి నెలాఖరు నాటికి అటవీ ఫలసాయ కొనుగోలు రూ.5 కోట్ల 8 లక్షల 52 వేలు లక్ష్యానికి రూ.90.18 లక్షలు డిసెంబరు నాటికి పూర్తి చేయడం జరిగిందన్నారు. హాస్టల్స్‌కు బియ్యం సరఫరా రూ.28 లక్షల 40 వేలుకు రూ.2కోట్ల 98లక్షల 38 వేలు లక్ష్యాన్ని దాటిందన్నారు. జి.సిసి డిపోల్లో ఇతర నిత్యావసర వస్తువులు (డిఆర్స్) రూ.4కోట్ల 15 లక్షలకు రూ.3కోట్ల 23 లక్షల 82వేలు పూర్తి అయ్యిందన్నారు. సూపర్‌బజారు అమ్మకాల్లో రూ.4కోట్ల 80 లక్షలకు రూ. 1కోటి 85 లక్షలు, పెట్రోల్ బంకుల ద్వారా రూ.62కోట్లు లక్ష్యానికి రూ.2కోట్ల 42లక్షలు లక్ష్యం డిసెంబరు నాటికి అయ్యిందన్నారు. గ్యాస్ అమ్మకం ద్వారా రూ.13 కోట్ల 6లక్షలకు లక్ష్యానికి రూ.12 కోట్ల 51 లక్షలు, హాస్టల్స్‌కు ఇతర వస్తువులను కొనుగోలు చేసి చేర్చడం ద్వారా రూ.7 కోట్ల 10 లక్షల లక్ష్యంకు రూ. 10కోట్ల 80 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. జెడ్డంగి గ్రామంలో 516 ఈ జాతీయ రహదారి ప్రక్కనే జిసిసి ద్వారా ఐఓసి వారు పెట్రోల్ బంకు నిర్మాణానికి స్థలం అప్పగింపు, డిజైన్, స్థలాన్ని అధికారులు పరిశీలన పూర్తి అయ్యిందన్నారు. పెట్రోల్ బంకు నిర్మాణం వేగవంతం చేయనున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో డియం జి.పార్వతీశ్వరరావు, రాజవొమ్మంగి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి, అక్కౌంటెంట్ జి.గౌరమ్మ, జూనియర్ అసిస్టెంట్ కలింకోట బుచ్చిరాజు, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, టైపిస్ట్ వీరభద్రరావు, సేల్స్‌మెన్లు దళే మాత య్యమ్మ, ఎల్.ప్రమీలారాణి, కాంట్రాక్ట్ సేల్స్‌మెన్లు లోసుల లక్ష్మి, పి.అబ్బాయిరెడ్డి, యస్.సుభాషిణి, ఎల్.చిన్నయ్య, డీలర్లు పాల్గొన్నారు.

# కన్నప్ప ధ్వజస్తంభానికి పంచలోహ తొడుగులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన భక్తకన్నప్ప ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన 40అడుగుల ధ్వజస్థంభానికి శ్రీసిటి ఎండి రవీంద్ర సన్నారెడ్డి పంచలోహ తోడుగులను బహూకరించారు. వాటిని శుక్రవారం రవీంద్ర సన్నారెడ్డి కుటుంబసభ్యులతో హాజరై వాటిని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందించారు. శ్రీకాళహస్తీశ్వరాల యంలో మూడు సంవత్సరాల ముందు వరకు చెక్క వాహనాలపై స్వామి అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వహించే వారు. ఈ సమస్యను గుర్తించిన నెల్లూరుకు చెందిన వేమిరెడ్డి కుటుంబీకులు అన్ని వాహానాలకు రూ.కోట్లు వెచ్చించి బంగారువాహానాలను తయారు చేయించారు. దాంతో ఉత్సవాల్లో బంగారుతాపటం వాహనాలు ప్రత్యేకాకర్షణగా ఉంది. ప్రస్తుతం నెల్లూరు జిలా ్లకు చెందిన మరో ప్రముఖులు శ్రీసిటి ఎండి రవీంద్ర సన్నారెడ్డి పంచ లోహ తోడుగును అందించారు.

**రవీంద్ర సన్నారెడ్డి ధాతృత్వం**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి తూర్పున కొండపై వెలసిన శివభక్తుడు భక్త కన్నప్ప పూజల్లో అగ్రతాంబూలం అందుకుం టున్నారు. ప్రతి శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటి పూజలు భక్త కన్నప్పకు అందించటం ఆనవాయితి. ఇటీవల శ్రీసిటి ఎండి దర్శనాలకు వచ్చినపుడు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయంలో చేప్టుతున్న పథకాలు, దాతల భాగస్వామ్యం గురించి వివరించారు. దాంతో ఆయన ధ్వజస్థంభంకు పంచలోహ తొడుగులను తయారు చేసారు.ఎన్నో సంవత్సరాలుగా ధ్వజస్థంభానికి తొడుగు లేకపోవటంతో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఉండేది. ఈ సమస్యను గుర్తించిన ధార్మిక భావం కల్గిన యువ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పలు అంశాలను గుర్తించారు. శ్రీ సిటి ఎండికి వివరించగా ఆయన వెంటనే తొడుగులు తయారు చేయించి అందించారని తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన పలువురు అతి ధులు బంగారు,ఆభరణాలు ఇవ్వటానికి ముందుకు వస్తున్నారని వివరించారు. కొత్తగా శ్రీసిటి ఎండి రవీంద్ర సన్నారెడ్డి తయారు చేయించిన పంచలోహ తొడుగులను మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అలంకరింపజేస్తా మని వివరించారు.ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ టెంపుల్ ఇన్సె పెక్టర్ వెంకటముని, పాలకమండలి సభ్యులు కొండూరు సునీత,లక్ష్మి,పాలమంగళం నీల, శ్రీదేవి, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

బహూకరించిన శ్రీసిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి



భక్తకన్నప్పకు పంచలోహ తొడుగులను తయారు చేయించిన రవీంద్ర సన్నారెడ్డి

# జెసిఐ జాతీయడైరెక్టర్‌గా హార్షవర్ధన్‌రెడ్డి



**తిరుపతి,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతికి చెందిన యువకుడు,సేవా కార్యక్రమాల్లో తనవంతుగా భాగస్వా మ్య మై నిస్వార్థసేవలందిస్తున్న ఎన్‌బి హార్షవర్ధన్‌రెడ్డి జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ)జాతీయ డైరెక్టర్(శిక్షణ)గా నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షుడు జెఎఫ్ఎస్ ఎంకె కార్తికేయన్ నియామక ఉత్తర్వులుపంపారు. ఈ పదవిలో ఏడాది కాలం ఉంటూ శిక్షణా కార్యక్ర మాలు నిర్వహణలో మార్గదర్శనం చేస్తారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, వ్యాపారవేత్తలు, మహిళలకు అవసరమైన వివిధ శిక్షణా అంశాలపై పర్యవేక్షణ చేస్తారు. ఐఐఎం అహ్మదాబాద్ పూర్వ విద్యార్థిఅయిన హార్షవర్ధన్‌రెడ్డికి శిక్షణా రంగంలో ఉన్న అనుభవం, నైపు ణ్యాల వల్ల ఈ పదవి వరించింది. గతంలో ఆయన జెసిఐ తిరుపతి శాఖ, రాష్ట్రక మిటీ అధ్యక్షుడు,జెసిఐ ఫౌండేషన్ డైరెక్టర్, ఆసియాఫసిపిక్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అభివృద్ధి అధికారి తదితర బాధ్యతలు నిర్వహించారు. ఆయన రాయలసీమ నుంచి ఈ పదవిచేపట్టిన మొదటి వ్యక్తి కావడం విశేషం. హార్షవర్ధన్ నియామకం పట్ల పలువురు జెసిఐ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



# ఎస్వీబిసి ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** అఖిల భారత ఆర్యవైశ్య వాసవి నిత్యఅన్న దాన ట్రస్ట్ నిర్వాహకులు ఉమామహేశ్వర దంపతులు టిటిడి నిర్వహిస్తున్న ఎస్వీబిసి ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు విరాళాల డిడిని అందజేశారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని కలసిన ఉమామ హేశ్వర దంపతులు ఈ డిడిలను అందించారు. సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న ఆర్యవైశ్య నిత్యఅన్నదాన ట్రస్ట్ దాతలు విరాళాలివ్వడంతో ఇఒ ధర్మారెడ్డిని అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్ పాల్గొన్నారు.

### రాష్ట్ర చలనచిత్ర,నాటక రంగం, టీవీ అభివృద్ధి సంస్థల చైర్మన్‌గా

# పోసాని బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న పోసాని

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర చలనచిత్ర,నాటక రంగం. టీవీ అభివృద్ధి సంస్థల చైర్మన్‌గా పోసాని కృష్ణ మురళీ బాధ్యతలు స్వీక రించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో చలనచిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై తనకు అవగాహన ఉం దన్నారు.వీటన్నింటిని సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరిస్తామని తెలిపారు.ప్రజల సాదక బాధకాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ జనా ల్లోంచి పుట్టిన నాయకుడు శ్రీ వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఆయనంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. నాటక,టీవీ రంగాల అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేసారు.మాజీ మంత్రి పేర్నినాని,తెలుగు,సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి,ఏపీ సైబర్‌నెట్‌చైర్మన్ గౌతమ్‌రెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ అంబికా కృష్ణ, నిర్మాత సి.కల్యాణ్, ఎంఎల్‌సీ డొక్కా మాణిక్యవర ప్రసాద్‌తడితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరించడానికి ముందు పోసాని కళాతపస్వి కె.విశ్వనాథ్, దర్శకుడు సాగర్‌ల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఐఅండ్‌పీఆర్ కమిషనర్ టి.విజయకుమార్‌రెడ్డి ఈ కార్యమ్రానికి అధ్యక్షత వహించారు. గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ షేక్ షజీల,శాసనసభ్యులు మల్లాది విష్ణు, సమాచారశాఖ అధికారులు స్వర్ణలత, కిరణ్‌కుమార్, కస్తూరి బాయ్ తేళ్ళ, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఓ మధుసూధన్,రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇం జినీర్ కృష్ణారెడ్డి ,ఎఫ్‌డిసి జీఎం శేషసాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ జాతీయ ఆరోగ్యమిషన్, ఢిల్లీకి చెందిన ఎకో ఇండియా సంస్థతో అవగాహనా ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

# ఆరోగ్యమిషన్,ఎకో ఇండియా సంస్థతో అవగాహన

విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు,ఆరోగ్య కార్యకర్తల సామర్థ్యం పెంపుదల కార్యక్రమాల అమలుకు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ జాతీయ ఆరోగ్యమిషన్ ఢిల్లీకి చెందిన ఎకో ఇండియా సంస్థతో అవగాహనా పత్రం(ఎంవోయూ) సంతకాలు చేసింది. శుక్రవారం ఎపిఐఐసిలో రాష్ట్ర ఆరోగ్య కుటుంబం సంక్షేమ శాఖ కమీషనర్,ఎన్‌హెచ్‌ఎం మిషన్ డైరెక్టర్ జె,నివాస్, ప్రోగాం అధికారి డాక్టర్ ఎల్‌బిఎస్‌హెచ్ దేవి.ఎకో ఇ ండియా అసోషియేషన వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సందీప్ భల్లా, డిప్యూటీ జనరల్ మేనేజర్ దీపీ ఝా ఈ అవగాహన పత్రంపై సంతకాలు చేసారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్దను బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సందీప్ బల్లా తెలి పారు.ఈ ఒప్పందం జరగడానికి ముందుపై ఈకో బృందం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబును కలిసారు, రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వంతో కలిసి పనిచే య డానికి వచ్చిన ఎకో బృందానికి కృష్ణబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# శివరాత్రికి ముస్తాబైన శ్రీకాళహస్తి



ఉత్సవ వాహనాలకు రంగులు దిద్దుతున్న కళాకారులు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్తం** దక్షిణకైలా సంగా పేరుపొందిన శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టు కుంటున్నాయి. ముఖ్యంగా ఆలయంలో అడు గుపెట్టిన వెంటనే సంప్రదాయాలకు పెద్దపీట వేసినట్లు రూపుదిద్దుతున్నారు.ఇప్పటికే నెల రోజుల నుంచి ఆలయం లోపల విద్యుత్ దీపా లంకరణ లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆలయం అంతా రంగు రంగుల ముగ్గుల మయం చేస్తున్నారు. ఇక విద్యుత్ దీపాలం కరణలో చూడటానికి వేయి కళ్ళు చాలవన్నట్లు మారింది. ఆలయంలో ఎటు చూసినా ముస్తాబులే ముస్తా బులు అన్నట్లు మారింది. ఇక బిక్షాల గాలిగోపురానికి అమర్చిన 'ఓం నమ: శివాయ'అనే నూయాన్ లైటింగ్ ఇటు తేరువీధి, అటు బజారువీధులను పాల వెలుగుల్లా మార్చే సింది. కృష్ణారెడ్డి మండపం వద్ద బస్సులు దిగే భక్తులకు ఆలయం ఎక్కడో మార్గదర్శక సూ చకంగా ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి విద్యుత్ అలంకరణలకు ప్రాధాన్యత ఇచ్చా రు. ఊరంతా పండగ అన్నట్లు మారింది.ఆలయం నుంచి ఇటు కుమారస్వామి కొండ వరకు స్వర్ణముఖి నదిపై ఉన్న వంతెనలపై నాలుగుమాడావీదుల్లో విద్యుత్ తోరణాలు పట్టణా నికి ప్రత్యేకంగా ఉన్నాయి. ఈ ఏర్పాట్లను ఎప్ప టికప్పుడు ఇఒ వికె సాగర్‌బాబు సూచనల మేరకు ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించుకుంటూ శివరాత్రిని బ్రహ్మాండంగా నిర్వహిం చుటకు చర్యలు తీసుకుంటున్నారు. **ఉత్సవాల తేదీలు ఇవే..** ఈనెల 13వ తేదీ భక్తకన్నప్ప ధ్వజారోహణంతో అంకు రార్పణ కానుంది. 14వతేదీ స్వామివారి ధ్వజారో హణం, 15వతేదీ సూర్యప్రభ, చప్పరవాహనసేవ, రాత్రి భూత శుక వాహనసేవ, 16వ తేదీన ఉద యం హంస, యాళివాహనసేవ, రాత్రి రావణ మయూర వాహనసేవ, 17వ తేదీన ఉదయం హంస శుకవా హనసేవ, రాత్రి శేషవాహనం, యాళివాహనసేవ, 18వతేదీన మహాశివరాత్రి ఉదయం ఇంద్రవి మానం-చప్పరవాహనసేవ, రాత్రి నంది, సింహవా హనసేవ, 19న ఉదయం రథోత్సవం, రాత్రి నారదపుష్కరిణిలో స్వామి అమ్మవార్ల తెప్పోత్సవం, 20వతేదీన ఉదయం అధికారనంది, కామధేనువు వాహనసేవ, రాత్రి గజ, సింహవాహనసేవ, 21వ తేదీన ఉదయం రుద్రాక్ష అంబారి వాహనసేవ, రాత్రి సభాపతి కళ్యాణం, 22న ఉదయం బనాత అంబారి వాహనసేవ కైలాసగిరి ప్రదక్షిణ, రాత్రి అశ్వ సింహవాహనసేవ, 23వతేదీన ఉదయం తీర్థవారి ధ్వజావరోహణం, 24వ తేదీన రాత్రి స్వామి అమ్మవార్ల పల్లకీసేవ, 25న రాత్రి ఏకాంతసేవ, 26న స్వామిఅమ్మవార్ల శాంతి అభిషేకాలతో పూర్తవుతాయి.

### గృహ సారధులపై గురుతర బాధ్యత

# పార్టీని ఇంటింటికీ తీసుకువెళ్లాలి : డిప్యూటీ సీఎం కొట్టు

**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** గృహ సారధులపై గురుతర బాధ్యత ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవ దాయ,ధర్మాదాయశాఖ) కొట్టు సత్యానా రాయణ అన్నారు. తాడేపల్లిగూడెం మండలానికి సంబంధించిన గృహ సారధులకు అవగాహన సదస్సును శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలోని వైకాపా కార్యాలయంలో నిర్వహించారు. దీనికి మండల కన్వీనర్ ముప్పిడి సంపత్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్



శుక్రవారం గృహ సారధుల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ

రెడ్డి సంక్షేమ పథకాలతో ఇవాళ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. ప్రతీ కుటుంబం, ప్రతీ ఒక్కరూ జగనన్న సంక్షేమ పథకా లతో లబ్ది పొందారన్నారు. వైకాపాను ఇంటింటికీ తీసుకువెళ్లే విధంగా గృహ సారధులు నియామకం జరిగిందన్నారు. రానున్న 15 నెలలు చాలా కీలకమని, ఈ కాలంలో కన్వీనర్లు, గృహ సారధులు అత్యంత కీలకంగా పని చేయాలని సూచించారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తీసుకురా వాలని ఆయన సూచించారు. వైకాపా ప్రభుత్వం చేస్తున్న మేలుతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నప్పటికీ ప్రతిపక్షాలు మాత్రం క్షుద్ర రాజకీయాలు చేస్తూ కుట్రలు పన్నుతున్నాయన్నారు. వాటిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని మంత్రి కొట్టు సత్యనారాయణ గృహసారధులకు పిలుపునిచ్చారు. పద్నాలుగేళ్ల ముఖ్యమంత్రిగా, పదేళ్ల ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న చంద్రబాబుకు వయసు మీరి మతి భ్రమించి మాట్లాడుతున్నారని, కుట్రలు చేసి రాజకీయాలు చేయా లని చూస్తున్నారని విమర్శించారు. కనీసం మాట్లాడడం కూడా చేతకాని లోకేష్ పాదయాత్రతో సిఎం అవ్వాలని ఆశ పడుతున్నాడన్నారు. వచ్చే ఎన్నికలు వం చనకు, వాస్తవానికీ మధ్య పోటీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీల కుడు మంచెం మైబాబు, జడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎంపిపిలు తాడేపల్లి సూర్యకళ, పొనుకుమాటి శేషులత, సొసైటీ చైర్మన్లు వెలిశెట్టి నరేం ద్రకుమార్, చిక్కాల సత్యనారాయణ, పరిమి తులసీదాస్, జడ్డు హరిబాబు, సీనియర్ సర్పంచ్‌లు చింతా వెంకట్రావు, పిచ్చుకల రాజారావు, ఎ.ఎం.సి. డైరెక్టర్ తమ్మిశెట్టి చుక్కయ్య, ముప్పిడి పెద్దబ్బు, గ్రామాల సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, కన్వీనర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.


# మండల్ కమిషన్-2 ఉద్యమం రావాలి

## బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో,రాష్ట్రంలో బీసీల తీరని అన్యా యం జరుగుతుందని ఏపీ బిసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు ఆరో పించారు. ఓబీసీల జీవితాల్లో వెలుగులు చూడాలంటే మండల కమీషన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు.కుల గణన చేయకుండా,పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు అమలు చేయకుండా బీసీలకు ఏమీన్యాయం చేస్తారని ప్రశ్నించారు.స్దానిక మీడియాతో ఓబీసీ ల కులగణాంకాలు 2021 జనభా లెక్కల ప్రకారం కొత్తగా గుర్తించాల్సి ఉందన్నారు. బీసీలకు న్యాయం జరగాలంటే మండల కమిషను సిఫార్సులు చేయాలంటూ గ్రామ స్దాయి నుంచి జాతీయ స్దాయిలో ఉద్యమం జరగాలన్నారు. మన రాష్ట్రంలో బీసీలంతా మండల కమీషన్-2ఉద్యమం పేరిట గ్రామ,పట్టణ, జిల్లా,రాష్ట్ర స్దాయిలో ఇకపై ఉద్యమించాలన్నారు.సాధ్యమైనంత వరకు ప్రతి రోజు ఈ ఉద్యమం సాగాలన్నారు. బీసీలంతా పాలకవర్గాల బూటకపు వాగ్దానాలను విశ్వసించక సరైన న్యాయం కోసం ఉద్యమించాలన్నారు.

# వాసవి మాత ఆలయానికి శ్రీశైలం మల్లన్న తలపాగా

**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** మహా శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా శ్రీశైలం మల్లికార్జునస్వా మికి సమర్పించే తలపాగాను పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు మండలం రామచంద్రపురం గ్రామానికి చెం దిన అందే సత్యం, కోటమ్మ దంపతులు తయారుచేయ డం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా శ్రీశైలం మల్లన్నకు తలపాగాను తయారు చేసారు. దీనిని తాడే పల్లిగూడెంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి పంచా యతన క్షేత్రానికి తీసుకువచ్చారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి ఆలయానికి తీసుకువచ్చిన సందర్భంగా మల్లన్న తల పాగాను పలువురు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాశీ విశ్వనాథ శివ పీఠం స్వాములుపాల్గొన్నారు. తలపాగా తయారు చేసిన దంపతులుకు శాలువాలు, కండువాలతో సత్క రించారు. వారికి అమ్మవారి చీరసమర్పించారు. ఈ కార్యక్ర మంలో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, ఆర్యవైశ్య మహిళా సం ఘం, ఆర్యవైశ్య సంఘం అధ్య క్షులు మండవల్లి చెన్న నాగేంద్రరావు, కోశాధికారి నున్న బాలత్రిపుర సుంద రరావు, ఆలయ కార్యదర్శి కె.శ్యామ్, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ అచ్యుతలక్ష్మి, కార్యదర్శి పొన్నగంటి స్వర్ణ కాంతి, కోశాధికారి రాణి, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ శీమకుర్తి రాజా, కార్యదర్శి పసుమర్తి అనిల్, ఆర్య వైశ్య సంఘం సభ్యులు పుల వర్తి రాంపండు, మల్లికార్జున్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



వాసవి మాత ఆలయంలో శ్రీశైలం మల్లన్న తలపాగా తయారీదారులను సత్కరిస్తున్న దృశ్యం


**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**

**e-PROCUREMENT-Tender Notice**

| | | |
|---|---|---|
| 1 | Tender Notice No. | 658/22-23/Spl.Grant/SE to 676/22-23/Spl/Grant/SE |
| 2 | Scope of Work | Laying of CC Roads, Drains, Construction of Culverts |
| | | Bridge & Laying of BT Roads under Special Grants, NCAP and works under General Funds. |
| 3 | Estimate Cost Ranging | Rs. 4.20 Lakhs to 192.00 Lakhs |

**Note:** The details of tender may be seen on e-procurement market place. available @ ***https://tender.apeprocurement.gov.in***

Commissioner
Anantapuramu Municipal Corporation

వార్త

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు,
ఆశ్చర్యపరిచేవాడు.
-లా ఎస్ట్రేంజ్

-డేవిడ్ మెకాల్నే

# అమలుకు నోచుకోని చట్టాలెందుకు?

నిజం గెలిచే మాట వాస్తవమే కావచ్చు. కానీ గెలిచేదంతా నిజం అనుకోవడం పొరపాటు. అలాగే కళ్లముందు కన్పించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజమని నమ్మినా, నమ్మించినా కాలం గడిచేకొద్దీ వాస్తవాలు బయటకు రాక తప్పదు. అందుకే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గతంలో ప్రజానేతలు ఎంతో క్రమశిక్షణతో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండేందుకు ప్రయత్నించేవారు. అవినీతి, ఆరోపణలు కానీ, బంధుప్రీతికి పాల్పడేందుకు ఏమాత్రం ప్రయత్నించేవారు కాదు. అవకాశం ఇచ్చేవారు కాదు. ఒకవేళ కొన్ని సందర్భాల్లో వారి అంతరంగాల్లో స్నేహితులకు, అనుచరులకు, బంధువులకు సహాయపడాలని కొందరు నేతలకు ఉన్నా బయటకు కన్పించకుండా చట్టనిబంధనలను అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. ఎప్పుడూ తమను వెయ్యికళ్లు నిశితంగా పరిశీలిస్తున్నాయనే భయం, జంకు ఆనాటి పాలకులకు ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. రాజకీయాలకు ఒకేఒక అర్హతడబ్బు అని తేలిపోయిన తర్వాత ఈ వ్యాపారం, ఆ వ్యాపారం అనికాదు. ఎక్కడ లాభాలు ఉంటే అక్కడ తలదూరుస్తున్నారు. ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. అందుకే ప్రభువులు వ్యాపారులు అయితే ప్రజలు బికారులు అవుతారు. మన అర్థశాస్త్రం ద్వారా చంద్రగుప్తుడికి చాణక్యుడు ఉపదేశించారు. వ్యాపారాలు, వ్యాపారస్తులు గీతదాటి ధరలను పెంచో, కల్తీకి పాల్పడో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు వారిని నియంత్రించి గాడిలో పెట్టే సర్వాధికారం ఉన్న ప్రభువులే వారి వ్యాపారాల్లో భాగస్వాములు అయితే ప్రజల సంగతి ఏమిటనే ప్రశ్న ఆనాడే ఉదయించింది. ఆ ఆలోచనలతో ఆనాటి ప్రభువులు ఎవరూ వ్యాపారాలు చేసేవారుకాదు. తమ పక్కనున్న వారిని కూడా వ్యాపారం చేయనిచ్చేవారు కాదు. మన ఇతిహాసం, పురాణాల్లో చూసినా రాజులు వ్యాపారాలు చేసిన దాఖలాలు కన్పించవు. వారే కాదు వారి ఆస్థానంలో కీలకపదవుల్లో ఉన్న మంత్రులుకానీ, సైన్యాధ్యక్షులుకానీ, మరే ఇతర ఉద్యోగులు కూడా వ్యాపారాలు చేసేందుకు సాహసించేవారుకాదు. రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులు అయిపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో రాజకీయాల్లో కొన్ని విలువలు పాటించేవారు. పదవి వస్తే అదొక బాధ్యతగా భావించేవారు. ప్రజలకు ప్రజాసొమ్ముకు తాము కాపలాదారులమనే విషయాన్ని విస్మరించేవారు కాదు. అందుకే ఎంతోమంది ప్రజాప్రతినిధులు రెండు, మూడుసార్లు మంత్రి పదవి నిర్వహించినా చివరకు తమ కంటూ ఏమీ మిగిల్చుకోకుండా కీర్తినే మిగిలించుకొని వెళ్లిపోయారు. ఇలాంటి నేతలు ఎందరో ఉండేవారు. జాతీయ స్థాయిలో సర్దార్‌వల్లభాయిపటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్‌నంద లాంటి మహానుభావులు ఎందరో మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి అంతటి స్థాయికాకపోయినా దామోదరం సంజీవయ్య, జువ్వాడి చొక్కారావు, వావిలాల గోపాలకృష్ణయ్య, తదితరులు ఎందరో ఉన్నారు. కానీ రానురాను అలాంటి వారి సంఖ్య తగ్గిపోతున్నది. వ్యాపారులను నియంత్రించి అక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రజలుదోపిడీకి గురికాకుండా నిత్యం కాపాడాల్సిన అధికారాలున్న ప్రజాప్రతినిధులే వ్యాపారాల్లో కాలుమోపితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారుతుందని రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజాప్రతినిధులకు కొన్ని నియమనిబంధనలతో చట్టం రూపొందించారు. 1951 ప్రజాప్రాతినిధ్యం చట్టంప్రకారం ఆదాయం సమకూర్చే ఏ పోస్టులో కానీ, ఏ కాంట్రాక్టులో కానీ ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులు కారాదని, ఎన్నిక కాకముందే ఈ అర్హతలు ఉన్నవారికి పోటీలో అవకాశం ఇవ్వాలని నిబంధనలు విధించారు. ఈ నిబంధనలు నేటికీ అలాగే ఉన్నాయి. ప్రభుత్వ అధికారులు కూడా ఎలాంటి వ్యాపారాలు చేయకూడదనే నిబంధనలు ఉన్నాయి. కానీ ఇప్పుడు జరుగుతున్నది ఏమిటి? నిబంధనల్లోని లొసుగులను ఆధారంగా తీసుకొని తమ ఇష్టానుసారంగా వ్యాపారాలు చేస్తున్నారు. లాభసాటి వ్యాపారం ఏదైనా ఉంటే ముందుగా అక్కడ వాలిపోయేది కొందరు రాజకీయ నాయకులే. వారి జోలికి ఎవ్వరూ పోలేరు. తనిఖీలు ఉండవు. ఇష్టారాజ్యంగా మార్చుకుంటున్నారు. దీనికితోడు కీలకపదవుల్లో ఉన్న ఉద్యోగులు కూడా ఈ వ్యాపారాల్లో భాగస్వాములు అవుతున్నారు. ప్రత్యక్షంగా కాకపోయినా మిత్రులపేరుతోనో, సన్నిహిత బంధువుల పేరుతోనో వ్యాపారాలు నిరాటంకంగా సాగిస్తున్నారు. ఇది, అది అనే వ్యాపారమేకాదు. ఎక్కడ లాభాలు అధికంగా ఉన్నాయని భావిస్తే అవి దక్కించుకుంటున్నారు. గతంలో జరిగిన పెట్రోలు పంపుల కేటాయింపులు పరిశీలించండి. గ్యాస్ డీలర్‌షిప్‌ను తీసుకోండి, కాంట్రాక్టులను చూడండి, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లోకి కూడాచొచ్చుకుపోతున్నారు. చివరకు విద్య, మద్యం వ్యాపారాల్లో కూడాభాగస్వాములై పోతున్నారు. కన్‌స్ట్రక్షన్ కంపెనీల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఏ నాయకుడిదో బాహాటంగా ప్రజలకు తెలుసు. రికార్డులపరంగా రుజువు చేయలేకపోయినా ఏ కంపెనీదో ఎవరిదో జగమెరిగిన సత్యమే. రాజకీయ అధికార అండతో జరుగుతున్న ఈ వ్యాపారంలో సామాన్యులు ఎవరూ పోటీకి కాదుకదా ఆ ఛాయలకు కూడా వెళ్లలేకపోతున్నారు. వాటిలో ఎలాంటి అక్రమాలు జరుగుతున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేకపోతున్నారు. ఈ ధోరణి ఇలాగే పెరిగితే అసలు వ్యాపారస్తులు ఉంటారా? పోటీలో నిలబడగలు గుతారా? ప్రజల పరిస్థితి ఏమవుతుంది? ప్రజాస్వామ్య వాదులు మనసుపెట్టి ఆలోచించాలి. చట్టాలు చేయడం కాదు ఆ చట్టాలు ఏమేరకు అమలు చేయగలుగుతామో ఆలోచించాలి. అవసరమైతే చట్టాన్ని మరింత పదును పెట్టేవిధంగా సవరించాలి.

తెలివి తక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కానీ దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు.



ఏంగెల్స్

మనిషి విలువ అతని మాటలను బట్టి, చేతలను బట్టి కాక, అతను జీవితంలో ఎలా మారుతున్నాడనే దాని మీదనే ఆధారపడి ఉంటుంది.



అరవింద ఘోష్

# ప్రాణాలు తీస్తున్న మితిమీరిన వేగం

**కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ అభాగ్యులకు ఏమిచ్చినా మాటలతో ఎంత ఊరట కల్పించినా వారి బాధ తీర్చలేం. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. చట్టానికి మరింత పదును పెట్టాలి. తప్ప తాగి వాహనం నడిపి మరణాలకు కారకులైన వాహనచోదకులపై హత్యానేరం లాంటి సెక్షన్లు నమోదు చేయడమే గాక వారు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా ఉండే విధంగా చట్టాలను సవరించాలి. అంతేకాని ఆదాయం వస్తుంది కదా అనుకొంటూ జరిమానాలతో సరిపెట్టుకొంటూ, ఇలానే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యువు దేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయక మానవు. వేలాది మంది జీవితాలు అర్థాంతరంగా ముగియక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

మానవుని సుఖానికి, సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖంకోసం అభివృద్ధిమార్గాలనుఅన్వేషిస్తాం. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. కానీ ఆ సోపానాలే మృత్యువుకు మార్గాలు అయితే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారి, క్షతగాత్రులు అయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతున్నది. యేటా దాదాపు లక్షాయాభైవేల మందికిపైగా మృతులతో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తున్నది. రెండు,మూడు స్థానాల్లో నిలిచిన చైనా, బ్రెజిల్ దేశాల రోడ్డు ప్రమాదాల మృతులను కలిపి లెక్కించినా వారి సంఖ్యలక్షలోపే ఉందంటే మన దేశంలో ప్రమాదాలు ఏస్థాయిలో ఉన్నాయో అర్థమౌతుంది. భారత్‌లో నడిచే వాహనాల సంఖ్య మొత్తం ప్రపంచ వాహనాల్లో కేవలం ఒకశాతం మాత్రమే. కానీ దేశంలో జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో మొత్తం ప్రపంచ రోడ్డుప్రమాదాల్లో పదకొండు శాతాన్ని ఆక్రమిస్తున్నాయి. భారత్‌లో అతిపెద్ద రహదారి వ్యవస్థ ఉన్నట్లు పేరు ప్రతిష్టలున్నా రోడ్ల నిర్మాణాలు, డిజైన్‌లు, లోపభూయిష్టంగా ఉన్నాయనే విమర్శలు ఏనాటి నుంచో ఉన్నాయి. ఇక ప్రపంచ వ్యాప్తంగా రోజూ రహదారి ప్రమాదాల్లో మూడువేల ఏడువందల మంది మరణిస్తుండగా, యేటా ఐదుకోట్ల మంది క్షతగాత్రులవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. దేశంలో 2021లో మొత్తం నాలుగులక్షల పన్నెండువేల నాలుగువందల ముప్పైరెండు రహదారి ప్రమాదాలు చోటుచేసుకోగా వీటిలో లక్షాయాభైమూడు వేల తొమ్మిదివందల డెబ్బైరెండు మంది మరణించారు. మరో మూడులక్షల ఎనభైనాలుగువేల మందికిపైగా గాయపడినట్లు జాతీయ నేరగణాంక సంస్థ తాజాగా వెల్లడించింది. మృతుల్లో దాదాపు డెబ్బైవేల మంది ద్విచక్ర వాహనదారులేకాగా, కారు ప్రమాదాల్లో ఇరవైఐదువేల ఐదువందల మందికిపైగా మరణించారు. లారీ వంటి భారీ వాహనాల ప్రమాదాల్లో పద్నాలుగువేల ఆరువందల ఇరవైరెండు మందికిపైగా మృతిచెందారు. అయితే ప్రమాదాల సంఖ్య కొన్నిసంవత్సరాల్లో కొంతమేరకు తగ్గుతున్నట్టు కన్పించినా మరణాలు, క్షతగాత్రుల సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నా, అధికారులను నియమిస్తున్నా, జరిమానాలు విపరీతంగా పెంచినా ఈ మారణహోమం ఆగడం లేదు. ముఖ్యంగా మితిమీరిన వేగమే ఈ ప్రమాదాలకు కారణమవుతుందనే విషయం ఎన్నోసార్లు బయటపడింది. 2021 సంవత్సరంలో డెబ్భైనాలుగుశాతం ప్రమాదాలకు, అలాగే డెబ్భైరెండు శాతం మరణాలకు అతివేగమే కారణమని కేంద్రప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీటిని నివారించేందుకు మోటారు వాహన చట్టంలోని 136-ఎను పటిష్టంగా అమలు పరచాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా ఆదేశించింది. అందుకోసం రవాణా కార్యదర్శితో కలిసి విధివిధానాలు రూపొందించాలని సుప్రీం మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎఎం సప్రే నేతృత్వంలో ఏర్పాటు అయిన కమిటీ సూచించింది. ఇప్పుడే కాదు గతంలో కూడా ఈ ప్రమాదాల నివారణ విషయంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం ఎన్నోసార్లు హెచ్చరికలతోపాటు మరెన్నో సూచనలు చేసింది. కేంద్రప్రభుత్వం కూడా చట్టాలు తీసుకువస్తున్నది. వాటికి సవరణలు చేస్తున్నది. అయినా ఇవి ఆగడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో 2021లో జరిగిన 21వేల556 రోడ్డుప్రమాదాల్లో ఎనిమిదివేల మందికిపైగా మరణించారు. తెలంగాణలో జరిగిన 21వేల315ప్రమాదాల్లో ఏడున్నర వేలమంది ప్రాణాలుపోయాయి. మృతులపరంగా ఎపి, తెలంగాణలో వరుసగా ఏడు,తొమ్మిది స్థానాల్లో నిలుస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్రాలు తొలిమూడుస్థానాల్లో ఉన్నాయి. వేగం పెరిగేకొద్దీ అంతకురెట్టింపు స్థాయిలోప్రమాదాల సంఖ్యపెరిగిపోతున్నది. ప్రముఖులు ప్రమాదాల్లో చనిపోయినప్పుడో, లేక పెద్దఎత్తున నిరుపేదలు ప్రమాదాల్లో మరణించినప్పుడో అన్నిస్థాయిల్లో చర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు పాలకులు ప్రకటించడం, ఆ తరువాత మరిచిపోవడం ఆనవాయితీగా మారిపోయింది. గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కార్యదర్శి సీనియర్ ఐఎఎస్ అధికారి రాఘవేంద్రరావు విజయవాడలో స్కూటర్‌పై వెళ్తుండగా సిటీబస్సు ఢీ కొనడంతో

ఒక్క మాట


అక్కడికక్కడే మరణించారు. ఎన్టీఆర్ చలించిపోయారు. మొత్తం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే విజయవాడకు తరలివెళ్లింది. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలగురించి చర్చోపచర్చలు జరిగాయి. ఆ తర్వాత ఎన్నోకమిటీలు వేశారు. అధ్యయనాలు చేయించారు. అందులో భాగంగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ సేఫ్టీ ఆథారిటీని ఏర్పాటు చేశారు. డిజిపి స్థాయి అధికారులను నియమించారు. కానీ సిబ్బందిని నియమించలేదు. పనిలేకుండా ప్రతియేటా లక్షలాది రూపాయలు జీతభత్యాల కింద చెల్లిస్తున్నారు. తమ మాట వినని అధికారులను, తమకు ఇష్టంలేని అధికారులను పనిష్మెంట్ కింద అక్కడ పోస్టుచేసి ఏళ్లతరబడి పనిలేకుండా కూర్చోబెడుతున్నారు. రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో ఇలాగే కొనసాగుతుండడం దురదృష్టకరం. రహదారి భద్రతలో వేగంకన్నా ప్రాణమిన్న అన్న ప్రధాన సూత్రాన్ని ప్రచారం చేస్తున్నారు. రోడ్డు భద్రతకు సంబంధించి అటుకేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నాయి. మరోకపక్క గంటకు రెండువందల కిలోమీటర్లకుపైగా వేగంతో దూసుకువెళ్లే వాహనాలు తయారు చేస్తున్నారు. వాటిలో భద్రతకు సంబంధించి అనేక జాగ్రత్తలు తీసుకొని రూపొందిస్తున్నారు. మరొకపక్క ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఎప్పటికప్పుడు ప్రకటనలు ఇస్తున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. అయినా ప్రమాదాలు జరగనిరోజంటూ ఉండదు. ఎందరో మరణిస్తున్నారు. అటువంటి సందర్భాల్లో కానిస్టేబుల్స్ వస్తారు. పంచనామాలు చేసి మృతదేహాలను సమీప బంధువులకు అప్పగిస్తారు. కనీసం కడసారి చూపులకు అయినా ఇంటికి తీసుకు వెళ్లాలని మనసులో ఉన్నా ఆర్థిక పరిమితుల దృష్ట్యా ఎందరో ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లోనే ఖననం చేసి వెళ్లిపోతున్నారు. ఒంటరిగా ప్రయాణం చేస్తూ ఏ ఆధారం లేక, గుర్తింపునకు నోచుకోని వారివి అనాథ శవాలుగా మిగిలిపోతున్నాయి. కొన్ని ప్రమాదాలు వెలుగు చూడ కుండా పోలీసు రికార్డులకు ఎక్కకుండానే కనుమరుగు అవుతు న్నాయి. కొన్నిసందర్భాల్లో ప్రమాదాలు జరిగిన వెంటనే కొందరు దళారులు రంగప్రవేశం చేసి రాజీ పథకాన్ని ప్రవేశపెడుతున్నారు. మరణించినవారు ఎలాగో తిరిగి రారు, డ్రైవర్‌ను కానీ, వాహన యజమానిని కానీ ఇబ్బందిపెడితే వచ్చేది ఏమీలేదని డబ్బు ఎర చూపి కేసులు వెలుగుచూడకుండా చేయగలుగుతున్నారు. పోలీసు స్టేషన్ వరకు వెళ్తున్న కేసుల్లో కూడా దళారుల ప్రమేయం పెరిగి పోతుండడంతో నిండుప్రాణాలు బలికొన్న వాహనాలు మరుసటి రోజు నుంచే అదే దారిలో, అదే నిర్లక్ష్యంతో తిరుగుతున్నాయి. ప్రమాదాలకు ఎన్నోకారణాలున్నా మద్యం కీలకపాత్ర వహిస్తు న్నది. ఇది నిపుణుల అధ్యయనంలో కూడా బయటపడింది. ఆత్మాహు తికి సిద్ధపడే ఉగ్రవాది ఎంతటి విధ్వంసకారుడో తప్పతాగి వాహ నం నడిపేవారు అంతటి ప్రమాదకారులని గతంలో ఢిల్లీ న్యాయ స్థానం వ్యాఖ్యానించింది. మద్యం మత్తులో కన్నుమిన్నుకానని వాహనచోదకులు రహదారులపై రక్తపుటేరులు పారిస్తున్నారు. రహదారుల పక్కన మద్యం షాపులు పెట్టించి అమ్మేందుకు ప్రభుత్వాలు కూడా ప్రోత్సహించడం అత్యంత దురదృష్టకరం. దీనివల్ల ప్రభుత్వ ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం బాధాకరం. 2021లో మద్యం తాగి వాహనాన్ని నడుపుతున్న అభియోగంపై ఒక్క హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో అరవైఐదు వేల కేసులకుపైగా నమోదు అయ్యాయి. దేశంలో ఇదేపరిస్థితి కొనసాగితే ఈ సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. భర్తను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒకరేమిటి గత పదేళ్లలో దాదాపు పదిహేను లక్షలకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతం. కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ అభాగ్యులకు ఏమిచ్చినా మాటలతో ఎంత ఊరట కల్పించినా వారిబాధ తీర్చలేం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. చట్టానికి మరింత పదును పెట్టాలి. తప్పతాగి వాహనం నడిపి మరణాలకు కారకులైన వాహనచోదకులపై హత్యానేరం లాంటి సెక్షన్లు నమోదు చేయడమే గాక వారు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా ఉండేవిధంగా చట్టాలను సవరించాలి. అంతేకాని ఆదాయం వస్తుంది కదా అనుకొంటూ జరిమానాలతో సరిపెట్టు కొంటూ, ఇలానే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యువు దేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయక మానవు. వేలాది మంది జీవితాలు అర్థాంతరంగా ముగియక తప్పదు. ●

# ఉపాధికి హామీలేని బడ్జెట్!

డాక్టర్ తిరునహరి శేషు

ఏడు ప్రాధాన్యతా అంశాలతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ కొవిడ్ అనంతరం దేశం ఎదుర్కొంటున్న అత్యంతప్రధానమైన సమస్యలైన ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకి స్వయంఉపాధికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఆశ్చర్యమేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న ఆర్థిక మందగమన పరిస్థితులలో వేలాదిమంది ఉద్యోగులు ఉపాధి కోల్పోతున్న తరుణంలో బడ్జెట్‌లో ఉపాధి ఉద్యోగాల కల్పనకి చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. 2006 నుండి దేశవ్యాప్తంగా విస్తృతంగా అమలవుతున్న మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రామ్‌కి గత మూడు బడ్జెట్లో వరుసగా నిధులు కోతపెట్టడం వలన పథకంలక్ష్యం నీరుగారిపోయే ప్రమాదం ఏర్పడింది. 113.7 మిలియన్ కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఈ పథకానికి 2021-22బడ్జెట్‌లో 98వేల కోట్ల రూపాయలు 2022-23బడ్జెట్‌లో 75వేల కోట్లరూపాయలు 2023-24బడ్జెట్‌లో కేవలం 60వేలకోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. అంటే ఈ బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి21.6 శాతం నిధులను తగ్గించారు. ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలుచేసి గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యంలేని వారికి వంద రోజుల పనిదినాలు కల్పించడానికి 2.72 లక్షల కోట్ల రూపాయలు అవసరమవుతుంది. కానీ ఈ బడ్జెట్‌లో ఉపాధి హామీపథకానికి కేవలం60వేల కోట్లరూపాయలు కేటాయించడంతో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికిహామీ దొరకదేమో అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిధులలేమితో పథకంఅమలుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయనేది వాస్తవం. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీప్రకారంగా భారతదేశంలో నిరుద్యోగం 8.3గా ఉన్నది. దీనిలో గ్రామీణప్రాంతాలలో నిరుద్యోగం 9 శాతం కంటే ఎక్కువగా ఉన్నదని సర్వేసంస్థ తననివేదికలో వెల్లడిచేసిన తరుణంలోఉపాధిహామీ పథకానికి నిధులు తగ్గించడంతో నిరుద్యోగం మరింత పెరిగేప్రమాదం లేకపోదు. 2021- 22బడ్జెట్ పెడుతున్న సమయంలో ఎన్నికలున్న కేరళ,తమిళనాడు,పశ్చిమ బెంగాల్, అసొంరాష్ట్రాలకు పెద్దఎత్తున నిధులు కేటాయించినట్లుగానే తొమ్మిది రాష్ట్రాలకి జరుగుతున్న శాసనసభ ఎన్నికలను 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలోపెట్టుకొని రైతులు మహిళలు వేతనజీవులు గిరిజనులపైన ఈ బడ్జెట్‌లోవరాలజల్లు కురిపించినట్లుగా కనిపిస్తుంది. నాగాలాండ్ మేఘాలయ, త్రిపుర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గిరిజనుల ప్రాబల్యం ఎక్కువ కాబట్టి ఆ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలుపుకోసం గిరిజన సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్దపీట వేసారనే చెప్పాలి. వ్యవసాయరంగంలో సంస్కరణలు కేటాయింపులు రుణపరిమితి లక్ష్యం పెంపు (20లక్షల కోట్లు) వేతన జీవులకు వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితి పెంపు ప్రధానమంత్రి గరీబ్‌కళ్యాణ్ అన్న యోజనపథకంద్వారా 80కోట్ల పేదలకు ఉచిత బియ్యంపంపిణీ ప్రధానమంత్రి ఆవాస్‌యోజన ఇళ్ల నిర్మాణ పథకానికి 70వేల కోట్లరూపాయల కేటాయింపులు ఆహ్వానించదగినవే రైల్వేలకి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణానికి నిధులు కేటాయించిన విధంగానే విద్య,ఆరోగ్యరంగాలకు మరిన్నినిధులుకేటాయిస్తే బాగుండేది. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో కూడా తెలంగాణ రాష్ట్రానికి నిరాశఎదురైందనే చెప్పాలి. విభజన చట్టంలో పొందుపరిచిన హామీల ప్రస్తావన లేకుండా రైల్వే ప్రాజెక్టులు నీటిపారుదల ప్రాజెక్టుల నిధులప్రస్తావన లేకుండాజాతీయహోదా ప్రస్తావన లేకుండా జాతీయ విద్యాసంస్థల కేటాయింపులేకుండా మరొకసారి కేంద్రబడ్జెట్ నిరాశ పరిచిందనే చెప్పాలి. 45 లక్షల కోట్లరూపాయల బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగానే ఉన్నాయి. కానీ కేటాయింపులు పూర్తిస్థాయిలో ఖర్చుచేసి లక్ష్యాలను సాధించినప్పుడే విజన్ ఫర్ అమృత్‌కాల్‌కి సార్థకత చేకూరుతుంది. ●

# ప్రజావాక్కు



## బస్ షెల్టర్లు నిర్మించాలి

హైదరాబాద్ నగరం దినదినాభివృద్ధి చెందుతూ విశ్వనగరంగా ప్రపంచపటంలో పేరుగాంచుతుంది. అలాగే ప్రజలకు జనాభా తగ్గట్టుగా రవాణా సౌకర్యాలు మెరుగుపర్చేందుకు బస్, సబర్బన్ రైళ్లు, మెట్రో సౌకర్యాలు మెరుగుపడుతున్నవి. ముఖ్యంగా హైదరాబాద్ చుట్టూ జాతీయరహదారులు ఉన్నందువల్ల వాహనాల రాకపోకలు అధికం. ఈమధ్యకాలంలో రవాణా సౌకర్యాల కొరకు నగరంలో ఎక్కడ చూసినా ఫ్లైఓవర్లు, స్కై వాక్ వంతెనలు నిర్మించడం అభినందనీయం. అలాగే రహదారులను కూడావిస్తరించడంలో భాగంగా బస్‌ప్రయాణీకుల బస్ షెల్టర్లు తొలగించి తరువాత రహదారులు వెడల్పు చేసిన తరువాత మరల షెల్టర్లు నిర్మించడంలో అధికారులు విస్మరిస్తున్నారు. దీనివలన పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే ఉద్యోగులు, స్త్రీలు, రోడ్డుపై నిలబడి బస్సుల కొరకు ఎదురుచూడవలసిన పరిస్థితి నెలకొని ఉంది. కావున రోడ్డు విస్తరించిన తరువాత వెంటనే తొలగించిన అత్యాధునిక బస్ షెల్టర్లు నిర్మించాలి.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

## ఆశా వర్కర్స్ అవసరం

భారతదేశంలో 10 లక్షలకుపైగా ఆశావర్కర్స్ పనిచేస్తున్నారు. ఆశా అనగా అక్రెడిటేడ్ షోషల్ హెల్త్ యాక్టివిస్ట్ అని అర్థం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యసిబ్బందిని నియమించడం జరుగుతుంది. అదేవిధంగా ఆశావర్కర్లను కూడా నియమించాలి. కరోనా వైరస్‌కాలంలో దాదాపుగా గత మూడు సంవత్సరాల కాలంనుండి ఆశా వర్కర్లు ఫ్రంట్‌లైన్ వారియర్లుగా వైద్య సేవలుఅందిస్తున్నారు. గ్రామగ్రామాన నూతనంగా ఆశావర్కర్లను నియమించాలి. వీరికి ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యుహెచ్ఓ సేవలందించిన వారికి గ్లోబల్ హెల్త్‌లీడర్ అవార్డులను ప్రకటించడ జరుగుతుంది. వీరి సేవలను మెరుగుపరచాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## ఉచితాలు ఎందుకు?

ఇటీవల కాలంలో మనదేశంలో కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రజలకు అన్ని ఉచితంగా ఇస్తామంటున్నారు. ఇస్తున్నారు. ఇందువలన కొన్నిరోజులకు దేశ ఆర్థిక వ్యవస్థ ఛితికిపోతుంది. తాగునీరు, సాగునీరు ఇస్తే సరిపోతుంది. ప్రజలకుఅన్నవస్త్రాలకు లోటులేకుండా చేస్తే సరిపోతుంది. కాని అన్ని రకాల ఉచితాలు వద్దు. ఇందువలన శ్రీలంక పరిస్థితి మనకు వచ్చే అవకాశం ఉంది. జనాభాకు తగ్గట్టు వనరులు పెంపొందింపచేయాలి. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

## టిఎస్‌పిఎస్‌సి నిర్ణయం సరికాదు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 మెయిన్స్ ప్రధాన పరీక్షలను ఒక్క హైదరాబాద్‌లోనే నిర్వహించాలని అనుకోవడం సరికాదు. ఈ నిర్ణయంవల్ల రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు రాసే వేల అభ్యర్థులు ఇబ్బందులు పడాల్సివస్తుంది. వారంరోజులు వివిధ హాస్టళ్లలో, హోటళ్లలో ఉంటూ పరీక్షలు రాయడం అనేదిఆర్థికంగానేకాక, మానసిక, శారీరక, సర్దుబాటు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీనివల్ల అందరి అభ్యర్థుల సమాన అవకాశాలు దెబ్బతింటాయి. యుపిఎస్‌సి మెయిన్స్, జెఇఇ మెయిన్స్ పరీక్షలు దేశవ్యాప్తంగా అనేక రోజులు జరుగుతుండగా టిఎస్‌పిఎస్‌సి కేవలం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు నిర్వహించలేదా? ఇంతకుముందు ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లో ఎపిపిఎస్‌సి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు అనేక నగరాల్లో ప్రశాంతంగా నిర్వహించింది. మొన్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంతంగా జరుగగా హైదరాబాద్‌లోనే సమస్యలు తలెత్తాయి.

-శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

## ఛార్జీలు తగ్గించాలి

వందే భారత్ రైలు 130 కిలోమీటర్ల వేగంతో అత్యంత వేగంగా గమ్యానికి చేరుస్తుండడం మన ప్రయాణీకులకు ఒక గొప్ప వరం. వచ్చే రెండేళ్లలో దేశమంతటా ఈ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ ఇప్పటికే ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. అయితే ముఖ్యవిషయం ఏమిటంటే సికింద్రాబాద్‌నుంచి విజయవాడకు 905రూపాయల ఛార్జీకాగా నాలుగు గంటల సమయంపడుతోంది. అయితే సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఛార్జి 172 రూపాయలే కాగా అవి గమ్యస్థానానికి ఆరు గంటల్లో చేరుస్తాయి. అంటే ఇతర రైళ్లకు, వందే భారత్‌కు తేడా కేవలం రెండు గంటలు మాత్రమే. ఆ రెండు గంటల సమయం కోసం అదనంగా 725 రూపాయలు చెల్లించుకోవాల్సి వస్తుండ డంతోఅవి ధనికులరైళ్లుగా మారేప్రమాదం ఉంది. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని వందే భారత్ రైళ్ల ఛార్జీలు తగ్గించి వాటిని మధ్యతరగతి ప్రయాణీకులకు అందుబాటులో తేవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మత్తులో యువత

గంజాయి మత్తు యువత జీవితాలను నాశనం చేస్తుంది. మొదట ఫ్యాషన్‌గా ప్రారంభించి చివరికి బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం గంజాయి లభ్యత విపరీతంగా పెరిగింది. రాష్ట్రంలో గజాయి నిరోధక ప్రత్యేక పోలీసు ఫోర్స్‌ని ఏర్పాటు చేసి గంజాయి ముఠాపై ఉక్కుపాదం మోపాలి.


-ఎస్.రామారావు, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కేన్సర్ గురించి అవగాహన అవసరం


రామ కిష్టయ్య సంగనభట్ల

కేన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ఫిబ్రవరి 4న ప్రపంచ కేన్సర్ రోజుగా గుర్తిస్తారు. 'ఇంటర్నేషనల్ యూనియన్ ఎగెనెస్ట్ కేన్సర్ సంస్థ ప్రతియేటా ఫిబ్రవరి 4న కేన్సర్ దినోత్సవంగా జరిపి ప్రజలలోకి కేన్సర్ అవగాహనను తీసుకెళ్లేందుకు కృషి ప్రారంభించింది. ఆ సంస్థలో మొత్తం 100 దేశాలు కేన్సర్‌వ్యాధి మీద యుద్ధంచేస్తున్న 350సంస్థలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. వీరందరూ మీడియా ద్వారా కేన్సర్ వ్యాధి ప్రమాదాన్ని ప్రచారం చేయాలని పాలనా విధానాలలో కేన్సర్ వ్యతిరేక చర్యలు చేపట్టేలా ప్రభుత్వాలమీద ఒత్తిడి తేవడం కూడా వారు చేస్తున్నపని. 2006 నుండి ఫిబ్రవరి 4 కేన్సర్ డేగా జరుపుతూ తగిన చర్యలు చేపట్టారు. అసలు కేన్సర్ అంటే ఏమిటి? సాధారణంగా మన శరీరంలో కణవిభజనలు ఒక క్రమపద్ధతిలో నియంత్రించబడతాయి. కొన్ని సందర్భాల్లో కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువల్ల కణాలు చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది కణసమూహాలను ఏర్పరుస్తాయి. ఈ కణ సమూహాలను 'కంతి' (ట్యూమర్) అంటారు. అటువంటి కొన్ని ప్రమాదకరమైన వాటిని కేన్సర్ అని వ్యవహరిస్తారు. ఈ రకమైన పెరుగుదలకు ఒక స్పష్టమైన విధి ఉండదు. కేన్సర్ గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'ఆంకాలజీ' అంటారు. కేన్సర్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వ్యాధి. కేన్సర్ మహమ్మారి యేటా రూ. 41,17,000 కోట్లు హరిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మూడింట రెండొంతుల కేన్సర్ మరణాలు పేద, మధ్యతరగతి దేశాల్లోనే సంభవిస్తున్నాయి. అందులో ఎక్కువ భాగం ముందుగా గుర్తించి చికిత్సఅందించడం ద్వారా నయం చేయవచ్చని డబ్ల్యుహెచ్ఓ వెల్లడించింది. కేన్సర్ అనేది ఏ వయస్సు వారికైనా రావచ్చు. ఆడవారికి, మగవారికి కూడా రావచ్చు. శరీరంలో నోరు, గొంతు, ఎముకలు, రొమ్ము, చర్మం మున్నగు ఏ భాగానికి అయినా రావచ్చు. శరీరంలో ఏదైనా అవయవానికి కేన్సర్ సోకితే తొలిదశలో లక్షణాలు అంతగా కనిపించవు. వ్యాధి సోకిన అవయవాన్ని బట్టి దీని నిర్ధరణ పరీక్షలు కూడా వేర్వేరుగా ఉంటాయి. కొన్ని రకాల కేన్సర్లనూ ఒకే విధమైన పరీక్షతో తెలుసుకోవడం సాధ్యంకాదు. కేన్సర్ అంటువ్యాధి కాదు. అలాగే వంశపారంపర్యంగా వచ్చే అవకాశం కూడా తక్కువే. అయితే రొమ్ము, థైరాయిడ్, పెద్దపేగు, పాంక్రియాస్ కేన్సర్లు జన్యుపరంగా సంక్రమిస్తాయి. కుటుంబంలో ఎవరికైనా ఈ కేన్సర్లు వస్తే వచ్చే ప్రమాదం ఉంది. కేన్సర్లను తొలిదశలో గుర్తించకపోతే ఇతర భాగాలకూ వ్యాపించి, చికిత్సకు సైతం ఏమాత్రం తగ్గుముఖం పట్టవు. కాబట్టి దీనిపై అవగాహనతో ఎదుర్కోవాలి. కేన్సర్‌కు కారణాల్లో ఆధునిక జీవన శైలి ప్రధానమైంది. మద్యం, పొగతాగడం, ఆహార పదార్థాల్లో రంగులు వినియోగం, రసాయనాలు వాడటం, హార్మోన్లు అధికంగా వాడటం, అధిక బరువు,




నేడు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

కాలుష్యం, క్రిమిసంహారకాలు, చికిత్సలో భాగంగా లేదా ప్రమాదవశాత్తు రేడియేషన్‌కు గురికావడం, తరచూ వేధించే ఇన్ఫెక్షన్లు, ఇవన్నీ కేన్సర్‌కు కారకాలు. కొన్ని రకాల కేన్సర్లను రాకుండా వ్యాక్సిన్ వేసుకోవచ్చు. వాటిలో గర్భాశయ ముఖద్వారా కేన్సర్‌కు ప్రధాన కారణం హెచ్‌పివి వైరస్. కాబట్టి దీనికి వ్యాక్సిన్ వేసుకుని నివారించవచ్చు. 9ఏళ్లు పైబడిన బాలిక నుంచి 40ఏళ్ల మహిళల వరకు ఈ వ్యాక్సిన్ వేయించుకోవచ్చు. అలాగే అండాశయం,గొంతు కేన్సర్ రాకుండా కూడా ఇది అడ్డుకుంటుంది. కేన్సర్ కణం ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉంటుంది. కేన్సర్‌ను తొలిదశలోనే గుర్తించడం, దానికి ఇతర అవయవాలకు విస్తరించే గుణం ఉందా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. సర్జరీ, మందులు, థెరపీలు కూడా దీనిపైనే ఆధారపడి ఉంటాయి. కేన్సర్‌ను జయించడం, త్వరగా గుర్తించడంతోపాటు ఆ కణితుల పరిమాణం, దశ, గ్రేడింగ్ కూడా చాలా ముఖ్యం. కేన్సర్‌కు వయసుతో సంబంధం లేదు. అన్ని వయసుల వారూ దీనిబారిన పడే అవకాశాలు మెండుగా ఉంటాయి. కానీ చిన్నపిల్లల్లో వచ్చే కేన్సర్లను చాలా వరకు పూర్తిగా నయం చేయగలిగినవే. అయితే వయస్సు పెరిగే కొద్దీ కేన్సర్ వచ్చే ముప్పు ఎక్కువ. ఈ సమయంలో వచ్చే కేన్సర్ల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే కేన్సర్ చికిత్సను కూడా వయస్సును బట్టి నిర్ధారిస్తారు. కేన్సర్ కణాలను నిర్వీర్యం చేయడానికి కీమోథెరపీ, రేడియో థెరపీలతోపాటు ల్యాప్రోస్కోపిక్ పద్ధతిలో చేసే కీహోల్ సర్జరీలు కూడా నేడు అందుబాటులో ఉన్నాయి. సర్జరీ తర్వాత రేడియో, కీమో, హార్మోన్ థెరపీ లాంటివి చేసినా,లేక థెరపీల తర్వాత సర్జరీచేసినా చికిత్స అంతటితో అయిపోయిందని భావించరాదు. క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలి. కేన్సర్‌కణం శరీరంలో ఎక్కడుందనే విషయం తెలుసుకోవడం కష్టం. ఏ అవయవానికి సోకిందనే అనుమానం ఉంటేదానికి సంబంధించిన పరీక్షలు వేర్వేరుగా ఉంటాయి. ప్రభుత్వాలు చర్యలలో భాగంగా పొగాకు వాడకంపై యుద్ధం ప్రకటించడం, సిగరెట్ తయారీ కంపెనీలు వ్యాపార ప్రకటనలు ఇవ్వడాన్ని నిషేధించాయి. అదేవిధంగా బీడీకట్టల మీద పుర్రె గుర్తు ముద్రణతో కేన్సర్ భయాన్ని ప్రజలలోకి తీసుకెళ్లగలిగారు. మత్తుపానీయ ప్రకటనల మీద నిషేధం తీసుకువచ్చారు. మనదేశంలో నోటికేన్సర్ కేసులు అధికంగా నమోదవడానికి కారణం గుట్కా వాడకమే. భారతదేశంలో 80 శాతం మందికి కేన్సర్ ముందుగా గుర్తుపట్టలేకపోతున్నారు. కేన్సర్‌పై అవగాహన పెరగాలి. లేటు వయస్సు వారికి ఎక్కువగా కేన్సర్ వస్తున్నది. కేన్సర్ కష్టనష్టాల గురించి ప్రజలకు తెలియచేసి అవగాహన కల్పించాలి. కేన్సర్ వ్యాధిని నయం చేయడానికి శస్త్రచికిత్స, రేడియేషన్, కీమోథెరపీ అవసరం. ఆరోగ్యపు అలవాట్లను, ఆహారపు అలవాట్లను 30 నుంచి 40 ఏళ్ల వయస్సు నుంచే ప్రారంభించాలి. తొలిదశలోనే కేన్సరును గుర్తించి చికిత్స పొందాలి. ధూమపానం, సురాపానం, గుట్కా, జర్దాకిల్లీలు మానాలి. పండ్లు,కూరగాయలు పీచు పదార్థం ఎక్కువగానూ, కొవ్వు తక్కువగానూ ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. కేన్సరు బారి నుండి శరీరాన్ని రక్షించుకోవాలి. స్క్రీనింగ్ పరీక్షలు జరపాలి. ●




తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం, ఫిబ్రవరి 03, 2023



# నేత్ర పర్వం-శ్రీవారి చక్రస్నానం



**ఏవీ నగరంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు.**

**యనమల ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు**

**అన్నవరం ఫిబ్రవరి2(ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా తొండంగి మండలం ఏవినగరం శ్రీ శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం లో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపు రోజు సందర్భంగా గురువారం ఉదయం వైభవంగా చక్ర స్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు కుటుంబ సమేతంగా పాల్గొని అత్యంత ఘనంగా నిర్వహించారు. వేదపండితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య పంచామృతాలతో స్వామి వారి కి అభిషేకాలు చేసారు. అంతకుముందు యనమలదంపతులుమరియు,కుమార్తె దివ్య గోపీనాథ్ లు స్వామి అమ్మవార్ల కు తిరుమంజన సేవా ,పత్యేక పూజలు చేసారు. శ్రీ మహా విష్ణు కోనేరు భక్తులు తో కిటకిటలాడింది. భక్తుల గోవింద నామ స్మరణ తో శ్రీ చక్రస్నానం కన్నుల పండువగా జరిగింది. చక్రస్నానం తో బ్రహ్మోత్సవాలు ముగిసాయి. ఈ వెడుక చూడటానికి భారీగా భక్తులు తరలి వచ్చారు.

# కాలువల్లో కాసారం!



- పంట కాలవుల్లో పందుల కళేబరాలు..
- వైరస్ తో చనిపోతున్న పందులను పడేస్తున్న వైనం..
- కలుషితమవుతున్న రక్షిత మంచినీటి పథకాలు?
- పట్టించుకోని యంత్రాంగం.

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త.**
పంట కాలువలు కాలుష్య కాసారాలు గా కనిపిస్తున్నాయి... అమలాపురం - చల్లపల్లి కాలువలో పందుల మృత కళేబరాలు కుళ్ళిన స్థితిలో కనిపిస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురిఅవుతున్నారు. నల్ల వంతెన అక్విడెట్టు నుండి ఎర్ర వంతెన మధ్యలో సుమారు నాలుగు రోజులుగా పదుల సంఖ్యలో కొట్టుకొస్తు కలువ నీటిని కాలుష్యం చేస్తున్నాయి. ఈ ప్రధాన పంట కాలువ నుంచి వచ్చే నీటి పైనే అనేక రక్షిత మంచినీటి పథకాలు ఆధారపడి ఉండగా గత కొన్ని రోజులుగా మృత్యువాత పడిన పందుల కళేబరాలతో నిండిపోయిన నీటిని రక్షిత పథకాలకు వినియోగిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. పట్టణ ప్రజలతో పాటు అమలాపురం రూరల్ మండలం ఇదే పంటకాలువ ప్రవహించే ఉప్పలగుప్తం, అల్లవరం మండల ప్రజలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. అమలాపురం పట్టణం ప్రజలు తాగునీటి కి అధికశాతం పురపాలక సంస్థ ద్వారా వచ్చే రక్షిత నీటి పైనే ఆధారపడి ఉంటుండగా పందుల కళేబరాలతో కాలుష్యంతో నిండిపోయిన నీటిని ఈ పథకాలకు వినియోగించడం ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే పరిస్థితి ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది.
ఇటీవల అంతుచిక్కని వైరస్ కారణంగా పందులు మృత్యువాత బడి వందల సంఖ్యలో మరణించగా , వాటి కళేబరాలు కాలువలో పడేయడంతో ఈ సమస్య తలెత్తగా ఇది చాలా ప్రమాదకర నిర్లక్ష్య ధోరణి అని పలువురు మండిపడుతున్నారు. నేపథ్యంలో కాలువ నీరు ఎంత వరకు సురక్షితం అనే ప్రశ్న ప్రజల్లో నెలకొన్న భయానికి కారణం అయ్యింది. పందుల మృత కళేబరాలను వాటి యజమానులు ఇష్టానుసారం కాలువలో వదిలేస్తుంటే, ఒక ప్రక్క ఇరిగేషన్ యంత్రాంగం అధికారుల మరో ప్రక్క పురపాలక యంత్రాంగం అధికారులు, అలాగే పట్టణ ప్రజా ప్రతినిధులు ఈ విషయం తెలిసినా నిర్లక్ష్య వైఖరి ప్రస్ఫుటంగా కనపడుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. అసలే అంతుచిక్కని రోగంతో మృత్యువాత పడుతున్న పందుల వల్ల పట్టణ ప్రజలు బింబెలెత్తిపోతుంటే పంట కాలువల్లో ఎక్కడబడితే అక్కడ కనిపిస్తున్న పందుల మృత కళేబరాలను చూస్తుంటే ప్రజలు వెన్నులో వణుకు



వస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. వైరస్ తో మృత్యువాత పడిన పందులు బాహ్యంగానే కనిపిస్తేనే ప్రమాదం కాగా వాటిని పూడ్చి పెట్టడమే సురక్షితమని అంటున్నారు. ఆ పరిస్థితి పట్టణంలో ఎక్కడ లేకపోగా కాలువల్లో పడవేయడంతో సాగు తాగునీటికి ఉపయోగించే పంట కాలువల్లో నీరు పూర్తిగా కాలుష్యపు కోరల్లో నిండిపోతుంది అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పందుల కళేబరాలను గుర్తించి వాటిని ఖననం చేయడం లేదా దహనం చేయడం వంటి కార్యక్రమాలు చేయకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న పురపాలక శాఖ తీరుపై మండిపడుతున్నారు. ఇదే నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తే దానికి పర్యవసానం ప్రజల ఆరోగ్యానికి ప్రమాదమని పలువురు హెచ్చరిస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ పందుల మృత కళేబరాల విషయం లో వాటిని కాలువలో నుండి తొలగించే చర్యలు చేపట్టాలని, అలాగే ఇక ముందు పందుల కళేబరాలు కాలువల్లో వేయకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

**కలెక్టర్ హిమాన్షు శుక్లా.**

**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త.**
వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం కింద రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి వివిధ జిల్లాల కలెక్టర్లతో పాటు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా కలెక్టర్ శుక్లా పాలుగున్నారు. అనంతరం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లా మొత్తం 315 గ్రామాలు గాను 280 గ్రామాలలో సర్వే ప్రాథమిక దశలో పూర్తి అయిందని, మిగిలిన 35 గ్రామాల్లో వివిధ దశల్లో కొనసాగుతుందని తెలిపారు. మొదటి దశలో ఏడు గ్రామాలు రెండో దశలో 59 గ్రామాలు మూడో దశలో 49 గ్రామాలు ఉన్నాయని క్యాటగిరి త్రీ ఏ కింద ఈ 49 గ్రామాలకు ఓ ఆర్ ఐ మ్యాప్ లు వచ్చాయన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా ఈ- క్రాప్, ఈ కేవైసీ బుకింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. వైయస్సార్ యంత్ర సేవ పథకం కింద రైతు గ్రూపులను ఏర్పాటు చేసి బ్యాంకర్ల సమన్వయంతో సబ్సిడీపై రుణాలు అందించి యంత్ర సేవా పరికరాల సరఫరా చేయాలని కలెక్టర్ శుక్లా ఆదేశించారు. రహదాల అభివృద్ధికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను త్వరితంగా పూర్తి చేయాలని, అదేవిధంగా నివేశన స్థలం కోరుకున్న వారికి 90 రోజుల్లో భూసేకరణ చేసి పట్టా అందించాలన్నారు. ఉద్యాన సాగుకు సంబంధించి మైక్రో ఇరిగేషన్ పరకాలపై ప్రత్యేక దృష్టించాలని అదేవిధంగా పామాయిల్ సాగును హైబ్రిడ్ మొక్కల ద్వారా అవకాశం ఉన్నచోట్ల ప్రోత్సహించాలని సూచించారు. గ్రామసభల నిర్వహణ ద్వారా ఆక్వారం సాగుకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. అనంతరం ఉద్యాన శాఖ రూపొందించిన డైరీని జిల్లా కలెక్టర్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, సిపిఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ ఎం బాబురావు, జిల్లా వ్యవసాయ అధికారి కే నాగేశ్వరరావు, ఉద్యాన అధికారి ఎన్ మల్లికార్జునరావు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# పి.గన్నవరం టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా హరీష్



**అమలాపురం, జనవరి2,ప్రభాతవార్త**
పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గా అమలాపురం పార్లమెంటరీ ఇంచార్జ్ గంటిహరీష్ మాధుర్ ని నియమించారు. ఈమేరకు బుధవారం జరిగిన నియోజకవర్గ పార్టీ సమీక్షా సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇప్పటి వరకు టిడిపి ఈ నియోజకవర్గం లో ఇంచార్జి ని నియమించ లేదు. పార్టీ పార్లమెంట్ బాధ్యతలతో పాటు హరీష్ పి గన్నవరం ఇంచార్జి గా కూడా వుంటారు. ఇప్పటికే ఈ నియోజకవర్గం పై పలువురు కన్నేసారు. వీరందరినీ కాదని హరీష్ ని ప్రకటించడం వెనుక పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో హరీష్ ని అసెంబ్లీ బరిలోకి దింపాలని పట్టుబడుతోన్న ఓవర్గానికిది బలం చేకూరుతోంది. అయితే హరీష్ మాత్రం పార్లమెంట్ కే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో రానున్న రోజుల్లో ఈ పరిణామం ఏమలుపు తిరుగుతోందో వేచిచూడాల్సి వుంది

# వైద్య కళాశాల బోధనా ఆసుపత్రి పనులపై పర్యవేక్షణ అవసరం

**ఇందుకోసం ప్రత్యేకంగా అధికారులను నియమించాలి**

**జిల్లా ఆసుపత్రికి వచ్చే గర్భవతులకు ముందస్తు వైద్య సేవలు అందించాల్సి ఉంది: కలెక్టర్ మాధవీలత**

**రాజమహేంద్రవరం ఫిబ్రవరి 2, ప్రభాత వార్త బ్యూరో**
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమన్వయ కమిటీ సమావేశం ప్రతి నెలా తప్పకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత స్పష్టం చేశారు. గురువారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమన్వయ కమిటీ సమావేశం కు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ , జిల్లా ఆసుపత్రి ద్వారా గర్భిణి స్త్రీలకు అందించే సేవలు సామర్థ్యం పెంచే క్రమంలో జిల్లాలోని వివిధ పి హెచ్ సి, కమ్యూనిటీ ఆసుపత్రులు, సబ్ సెంటర్ వారీగా ముందస్తు సమాచారం అందుకుని, వారి ఆరోగ్య పరిస్థితి పై డేటా ఆధారంగా వైద్య సేవలు అందించవలసి ఉందన్నారు. తద్వారా మాతృ మరణాలను నివారించడం సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రతి నెలా జిల్లా ఆసుపత్రి సమన్వయ కమిటీ సమావేశం తప్పని సరిగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ విషయం పై ప్రజా ప్రతినిధులు నుంచి ఫిర్యాదులు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా సమావేశాల సందర్భంగా గుర్తించిన సమస్యలు, సూచనలు కనుగుణంగా చర్యలు తీసుకోవడం సాధ్యం అవుతుందని మాధవీ లత అన్నారు. జిల్లాలో ప్రసూతి వైద్య అధికారుల అవసరం ఉందని అధికారులు వివరించారు. క్షేత్ర స్థాయి లో ఉన్న ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందుతున్న గర్భవతులు చివరి నిమిషం లో రావడం తో కొన్ని కేసుల్లో ఘటనకు కారణం అని అన్నారు. అందుకోసమే ప్రతి ఒక్క గర్భవతి యొక్క ఆరోగ్య పరిస్థితిని, వారి డేటా ఆధారంగా అధ్యయనం చేసి, ముందస్తుగా ఆసుపత్రికి తరలించి వైద్య పరంగా సేవలు అందించే విధానంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. భోధన ఆసుపత్రి పై సమీక్ష జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న వైద్య కళాశాల, బోధనా ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకుని రావాల్సి ఉందని కలెక్టర్ డా కె. మాధవీలత స్పష్టం చేశారు. ఆయా పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులకు భాధ్యత అప్పగించాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతుల నిర్వహణ ప్రారంభించనున్న దృష్ట్యా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా లెక్చరర్స్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తీసుకోవలసిన చర్యలు ముందస్తుగా పూర్తి చెయ్యాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో జిజీహెచ్ పర్యవేక్షకులు డా రమేష్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా ఏ. వెంకటేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే వి భాస్కర్ రెడ్డి, ఎస్ఈ - ఎస్.సుబ్రమణ్యం , డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం

**గండేపల్లి ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**
మల్లేపల్లి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి పురస్కరించుకుని స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భజన భక్తులు ఏకాహం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దొమ్మా శ్రీను, గొర్రెల శివ, కలిమి శివ, సత్యవతి,బలిరెడ్డి శ్రీను, చిక్కాల బ్రదర్స్ భజన బృందం పాల్గొన్నారు.



# శ్మశానం అభివృద్ధికి సహకరిస్తాం..

**పత్రికా కథనాలకు స్పందన**

**బిక్కవోలు ప్రభాత వార్త ఫిబ్రవరి2**
బిక్కవోలు మండలం బలభద్రపురం లోని స్మశానం వాటిక అభివృద్ధి విషయమై పత్రిక లలో వచ్చిన వార్తలకు పలువురు స్పందించారు. మండలం లో అతి పెద్ద గ్రామం బలభద్రపురం. సుమారు 14 వేల జనాభా ,3300 గృహాలు,23 కులాలు,ఇందులో కాపులకు,విశ్వ బ్రాహ్మణులకు,ముస్లింలకు వేరు వేరు స్మశాన వాటికలు వున్నా మిగిలిన వారు అందరూ ఈ స్మశాన వాటిక నే ఉపయోగిస్తారు. రామ రాజు చెరువు గట్టు ను ఆనుకొని ఉన్న ఈ స్మశానం పక్క నే రాజానగరం వెళ్లే రహదారి దానిపక్కనే పిల్లల స్మశానం ఉంది. గ్రామంలోని చెత్త చెదారం,మురికి నీరు వెళ్లే డ్రైనేజీ కాలువ లతో స్మశానం అంతా గోతుల తో ఎవరూ పట్టించుకోకుండా అసౌకర్యం గా ఉన్న విషయం నిన్నటి పత్రికలలో కథనాలు గా రావడం తో గ్రామంలో చర్చ కు దారి తీసింది. శవం కూడా స్మశానం కు దహన పరచడానికి వెళ్లిన వారు సంతృప్తి గా కార్యక్రమం చేసుకొనే పరిస్థితి అక్కడ లేదు. పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన బలభద్రపురం ఈ ఒక్క స్మశాన విషయం లో ఎప్పటినుండో ఇబ్బందులు ఎదుర్కొంటుంది. అనేక విషయాలలో పారిశ్రామిక వేత్తల సహకారం తో అభివృద్ధి సాధిస్తున్నా ఈ విషయం ఎవరూ పట్టించుకోక పోవడం బాధాకరం. సదరు విషయం పత్రికలలో రావడం తో గ్రామ పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చి తమ సహకారం ఇస్తామని చెప్పడం తో గ్రామంలో కార్యాచరణ మొదలు అయ్యింది. యువకులు ఒక కమిటీ గా ఏర్పడి కార్యాచరణ మొదలు పెట్టడం కోసం రంగం సిద్ధం చేస్తున్నారు. అన్ని సామాజిక వర్గం ప్రతినిధులను కలుపుకొని ఆధునిక స్మశానం ఏర్పాటు దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టడం జరిగింది. ఊరు అందరికి అవసరం ఐన ఈ కార్యక్రమం కు తన పూర్తి సహకారం అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే శ్రీ సత్తి సూర్యనారాయణ రెడ్డి హామీ ఇచ్చారు.



# ప్రజల ప్రాణాలను రక్షించే మహోన్నత కార్యముగా భావించి, డ్యూటీ చేయాలి

**- జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు**

**-రహదారి భద్రత - రోడ్డు ప్రమాదాల నివారణపై వీడియో కాన్ఫరెన్స్**

**కాకినాడ సిటీ, ఫిబ్రవరి 2,(ప్రభాతవార్త)**
విధి నిర్వహణలో భాగంగా హైవే లో డ్యూటీలు నిర్వర్తించే పోలీసు సిబ్బంది ప్రజల ప్రాణాలను రక్షించే మహోన్నత కార్యము గా భావించి, డ్యూటీ చేయాలని, అదే సమయంలో వారి వ్యక్తిగత భద్రత కూడా చూసుకొనవలనీ జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు హితవు పలికారు. జిల్లా పోలీసు అధికారులు, హైవే మొబైల్ వాహనాల సిబ్బంది తో రహదారి భద్రత - రోడ్డు ప్రమాదాల నివారణ పై గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎం. రవీంద్రనాథ్ బాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి నిర్దిష్టమైన సూచనలు చేసి వాటి అమలుకై ఆదేశాలు ఇచ్చారు. సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో రహదారులపై ప్రయాణించే వాహనదారుల భద్రతకై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హైవే మొబైల్ సిబ్బంది, సంబంధిత జోన్లలో పనిచేసే పోలీస్ అధికారులు, స్టేషన్ల సిబ్బంది పాదచారులు,వాహనదారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా చేయాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తూ చిత్తశుద్ధితో ఏ ఒక్క నిండు ప్రాణం పోకుండా విధులు నిర్వర్తించేలా ఎల్లవేళలా సంసిద్ధంగా ఉండాలని కోరారు ప్రమాద స్థలాలకు అతి తక్కువ సమయంలో చేరుకుని క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవల నిమిత్తం వైద్య జాతీయ రహదారుల నిర్వహణ సిబ్బందితో అనుక్షణం సమన్వయంతో పనిచేయాలన్నారు. అజాగ్రత్తగా, వేగంగా వాహనాలను నడపటం, నిర్లక్ష్యం, సెల్ ఫోన్ వినియోగం , హెల్మెట్ ధరించక పోవడం, ఆటోలలో ఓవర్ లోడింగ్ వంటి మానవ తప్పిదాల వల్ల ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకునే చర్యల్లో భాగంగా మోటారు వాహన చట్ట ప్రకారం ఎన్ఫోర్స్మెంట్ ముమ్మరం చేయాలన్నారు. ప్రతిరోజు 'నో యాక్సిడెంట్ డే' గా పాటించి, రహదారి ప్రమాదాలు నివారించే ప్రణాళికలో భాగంగా గుర్తించబడిన బ్లాక్ స్పాట్స్ ,తరచూ ప్రమాదాలు జరిగే కూడళ్ల వద్ద తగిన స్థాయిలో వెలుతురు ఉండే విధంగా వీధి దీపాల ఏర్పాటు, తగిన స్పీడు బ్రేకర్లు, క్యాటైస్, బ్లింకర్స్ ను ఏర్పాటు చేసుకోవడంలో సంబంధిత పంచాయతీల యొక్క సహాయ సహకారాలను తీసుకుని ముందుకు వెళ్లాలని తద్వారా రోడ్డు ప్రమాదాలు నివారణలో ఈ సంవత్సరం గణనీయమైన ప్రగతి సాధించాలని సూచించారు. ఏర్పాటు చేయబడిన 8 జోన్ ల పరిధిలో కాకుండా ఇతర రోడ్డు మార్గాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాలపై విశ్లేషణ చేసి సంబంధిత జోన్ ఇన్స్పెక్టర్లకు మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు జోన్ ల యొక్క పరిధిని పెంచి రహదారి గస్తీని మరింత విస్తృతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి.శ్రీనివాస్, ఏ ఆర్ అడ్మిన్ పి.సత్యనారాయణ, ట్రాఫిక్ డి.ఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు, డిఎస్పీ పి. మురళీక్రిష్ణా రెడ్డి, ఇన్స్పెక్టర్ డి టి ఆర్ బి పి.రామచంద్రరావు, జిల్లా లోని జోనల్ సర్కిల్ ఇన్స్పెక్టర్స్, జోనల్ సబ్ ఇన్స్పెక్టర్స్, 8 హైవే మొబైల్స్ యొక్క సిబ్బంది ఇతర పోలీసు అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు పాల్గొన్నారు.



## ఆ ముగ్గురు చుట్టే గ్రామ పాలన...



**అమలాపురం రూరల్ , ఫిబ్రవరి 1, (ప్రభాత వార్త):** అమలాపురం రూరల్ మండలం సమనస గ్రామంలో ఆ ముగ్గురు నాయకుల చుట్టే గ్రామ పరిపాలన తిరుగుతున్నట్లుగా అక్కడ పరిస్థితులు కనిపిస్తున్నాయి. జగనన్న కాలనీ లేఅవుట్ లో త్రాగు నీరు కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న వాటర్ పైప్ లైన్ పనుల ప్రారంభోత్సవంలో ఆ ముగ్గురు నాయకులు పాల్గొని కీలక భూమిక పోషించారు. ఆ గ్రామంలో ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకుడు గ్రామ సర్పంచ్ గా గెలుపొందినప్పటికీ అధికార పార్టీకి చెందిన నాయకులు కీలక పాత్ర పోషిస్తున్నారు. దాంతో సర్పంచ్ వర్సెస్ అధికార పార్టీ నాయకులు అన్నట్లుగా గ్రామ పాలన సాగుతోంది.

## అన్నప్రసాద ట్రస్ట్ కు రూ.1,02,222లు విరాళం



**అయినవిల్లి, ఫిబ్రవరి 1 ( ప్రభాత వార్త ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురంకు చెందిన కునాదరాజు సూర్యకాంతం కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని విఘ్నేశ్వర అన్న ప్రసాద ట్రస్ట్ కు రూ. 1,02,222లను విరాళంగా యిచ్చినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. విరాళాలు ఇచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేయగా ఆలయ చైర్మన్ నంబూరి వెంకటరమణ రాజు శేష వస్త్రముతో సత్కరించి, స్వామి వారి చిత్రపటంను అందజేసారు.

## పంచముఖ ఆంజనేయ స్వామి ఆంజనేయ విగ్రహం ఏర్పాటుకు విరాళం



**కాట్రేనికోన ఫిబ్రవరి2ప్రభాతవార్త:** ఎదుర్లంక వారధి వద్ద ఏర్పాటు చేయనున్న పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటు నిమిత్తం తమవంతు విరాళం గా భక్తులు ఉప్పూడి కిచెందిన రంబాల దొరబాబు గురువారం ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడసతీష్ ను కలిసి రూ.75000 లును అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రంబాల రామారావు కూడా ఉన్నారు.



## సిద్ధార్థలో కుష్ఠ వ్యాధి పై అవగాహన

**కాట్రేనికోన ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కాట్రేనికోన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి నీలిమ డాక్టర్ లికిత ఆధ్వర్యంలో కుష్టి వ్యాధి పై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాల నందు గురువారం నిర్వహించారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కుష్టు వ్యాధి పై అవగాహన కల్పించారు కుష్టు వ్యాధిని ముందుగా కనుగొని చికిత్స అందించడం ద్వారా నివారించవచ్చునని తెలిపారు కార్యక్రమంలో గాంధీజీ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి నీలిమ, ఎం లికిత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం శ్రీహరి హెల్త్ సూపర్వైజర్ యు రాధాకృష్ణ ఏఎన్ఎం ఆర్ శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్త దుర్గమ్మ అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## పింఛన్ సౌకర్యం కల్పించాలి

**ముమ్మిడివరం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

50 సంవత్సరాలు దాటిన దింపు ఓలుపు కార్మికులకు పింఛన్ బీమా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర కొబ్బరి దింపు ఒలుపు కార్మిక మహానాడు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొడ్డుపల్లి నాగేశ్వరావు ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ కు గురువారం వినతిపత్రం అందజేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కొబ్బరి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు దాటిన దింపు ఓలుపు కార్మికులకు పింఛను బీమా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వారికే ఆ పథకం అమలు జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే , ఆ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పొన్నాడ సతీష్ కుమార్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు దింపు ఓలుపు కార్మికుల పాల్గొన్నారు




## నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు చెక్...

**అమలాపురం రూరల్ , ఫిబ్రవరి 2, (ప్రభాత వార్త):** వాహన చోధకులంతా రోడ్డు నిబంధనలను పాటిస్తే ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చునని అమలాపురం ఆర్టీవో డి అశోక్ ప్రతాప్ రావు స్పష్టం చేశారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని ఏపీఎస్ ఆర్టీసీ అమలాపురం డిపో గ్యారేజీలో గురువారం జరిగిన అవగాహన సదస్సుకు జిల్లా ప్రజా రవాణా అధికారి ఆర్ వి ఎస్ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్టీవో అశోక్ ప్రతాప్ రావు మాట్లాడుతూ డ్రైవర్లంతా ట్రాఫిక్ పై మరింత అవగాహన పెంచుకుని వాహనాలు నడిపితే ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. ప్రతీ ఒక్కరు రోడ్డు నిబంధనలకు అనుగుణంగానే వాహనాలు నడపాలని సూచించారు. అనంతరం ఉత్తమ డ్రైవర్లను ఘనంగా సన్మానించారు. రోడ్డు భద్రతపై విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ భద్రరాజు, కిమ్స్ మెడికల్ ఆఫీసర్ పిఎస్ శర్మ, పర్సనల్ ఆఫీసర్ ప్రసాద్, డిపో మేనేజర్లు సిహెచ్ ఎస్ ఎన్ మూర్తి, భాస్కరరావు, కేడిఎంఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో గడప గడపకు ప్రభుత్వ సంక్షేమం : మంత్రి విశ్వరూప్



**అల్లవరం, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రతీ గడపకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అల్లవరం మండలం గోడిలంక గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంత్రి విశ్వరూప్, ఆయన తనయుడు డాక్టర్ శ్రీకాంత్ గురువారం ఇంటింటా తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలుపై అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో ఇబ్బందులు మంత్రి దృష్టికి తీసుకురాగా సత్వర పరిష్కారానికి అధికారులకు ఆదేశించారు. ఈసందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ గతంలో ఏద్కెనా సంక్షేమ పథకం అందాలంటే ఎన్నో ఆంక్షలు, అభ్యంతరాలు దాటుకుని లబ్ధిచేకూరేదని, జగనన్న పరిపాలనలో అవేమీ లేకుండా సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా ప్రభుత్వ లబ్ధి చేకూరుతోందన్నారు. ముఖ్యమంత్రి జగన్ చెప్పినట్లే కులం, మతం, చివరకు పార్టీలు కూడా చూడకుండా అందరికి ప్రభుత్వం అందిస్తోన్న లబ్ధినికి చేకూర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో జగన్‌ను ప్రజలు ఆశీర్వదించి వైసీపీ ప్రభుత్వం మరళా అధికారంలోకి వచ్చేలా ప్రతీ ఒక్కరు పాటుపడాలన్నారు. మంత్రి వెంట అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, మండల వైసీపీ కన్వీనర్ కొనుకు బాపూజీ, ఉపసర్పంచ్ రుద్రరాజు లక్ష్మీపతిరాజు, వైస్ ఎంపీపీ వడ్డి గంగ. ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాతి శ్రీనివాస్, సాధనాల వెంకటరావు, కర్రి వెంకటరామరాజు, బమ్మి ఇజ్రాయేల్, దత్తుడు రాజు, వడ్డి వెంకటేష్, ఎంపీడీవో జి.సరోవర్ రావు, తహసీల్దార్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్, వివిధశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 2024 సార్వత్రిక ఎన్నికలకు గృహ సారధులే బాధ్యులు : ఎమ్మెల్యే పర్వత

**రౌతులపూడి, ఫిబ్రవరి 2 ( ప్రభాతవార్త ):** 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు గృహ సారథులే బాధ్యులని ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం రౌతులపూడి శివారున వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులకు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం పై అవగాహన సమావేశాన్ని ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ రెండు విడతలకు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల కంటే భిన్నమైన పాలనను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారన్నారు. ప్రతి పేద వాడిని ఆర్థికంగా ఆదుకోవడానికి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకాల్లోఅవినీతి, దళారీ వ్యవస్థ ఉండకూడదనే ఉద్దేశంతో వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ సేవలను గ్రామస్థాయిలో అందించడానికి గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. నేడు ప్రభుత్వ సంక్షేమ పథకాల పర్యవేక్షణకు, అర్హులకు అందించిన పథకాలను వివరించుటకు గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లను నియమించారన్నారు. గడిచిన మూడేళ్లలో ప్రతి కుటుంబానికి ఏడాదికి లక్ష నుండి ఏడు లక్షల వరకు లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో 92,700 కుటుంబాలు ఉంటే 79 వేల కుటుంబాలకు సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా తమ ఖాతాలోకి జమ అవుతున్నాయి అన్నారు. రాబోయే రోజుల్లో ప్రస్తుత పథకాలు కొనసాగాలంటే మరలా జగన్ మోహన్ రెడ్డి ని సీఎం చేసుకోవాలని, లేకపోతే పేద ప్రజలు నష్టపోతారని ఆయన అన్నారు. ప్రజలు నష్టపోకుండా ఉండటం కోసం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని కలిసికట్టుగా ప్రజల్లోకి



తీసుకువెళ్లాలన్నారు. సచివాలయ కన్వీనర్లు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి వాల్ స్టిక్కర్, సెల్ ఫోన్ స్టిక్కర్ అంటించి, ప్రభుత్వంపై ఉద్దేశాన్ని తీసుకోవాలన్నారు. ఈనెల 11న ఈ కార్యక్రమాన్ని సీఎం లాంచనం చేస్తారన్నారు. అప్పటి నుండి 20 తేదీలోగా పూర్తి చేయాల్సి ఉంటుంది అన్నారు. గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి గొల్లుచిన దివాణం, వైస్ ఎంపీపీ సూ రెడ్డి సాయి, మండల వ్యవసాయ సలహా మండల చైర్మన్ వాసిరెడ్డి భాస్కర బాబు, కో ఆప్షన్ సభ్యులు సత్యనారాయణ, డి సి సి బి డైరెక్టర్ మధు, మండలపార్టీ కన్వీనర్ శ్రీను, సర్పంచులురామకృష్ణ,సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్లు అల్లు సత్యనారాయణ, యామన సురేష్ బాబు మాట్లాడారు.

## నన్నయలో ఘనంగా ప్రారంభమైన మూడు రోజుల జాతీయ సదస్సు

**రాజానగరం జనవరి 2 ( ప్రభాత వార్త )** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో "ప్రాచీన తెలుగు సాహిత్యం : చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథాలు" అనే అంశంపై నిర్వహించిన మూడు రోజుల జాతీయ సదస్సును నిర్వహించారు. యూనివర్సిటీ సెమినార్ హాల్ లో జాతీయ సదస్సు సాహిత్య ప్రముఖులు, అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు, భారతీయ భాషా సంస్థ మైసూరు మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు, భారతీయ భాషా సంస్థ మైసూరు డైరెక్టర్ ఆచార్య శైలేంద్ర మోహన్, డిప్యూటీ డైరెక్టర్ ఆచార్య సి.వి.శివరామకృష్ణ, ఆచార్య ఆర్.వి.ఎస్.సుందరం, ఆచార్య శలాక రఘునాథశర్మ, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు అమెరికా తోటకూర ప్రసాద్ లు హాజరైయ్యారు. సభాధ్యక్షులుగా ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, సంచాకులుగా ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, కన్వీనర్ గా డా.తరపట్ల సత్యనారాయణ వ్యవహరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ తెలుగు భాష అంటే తనకెంతో ఇష్టమని ఎక్కువగా తెలుగులో మాట్లాడటానికే ఇష్టపడతానని అన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని చెప్పుకొనే మనము మన పిల్లలకు తెలుగు భాష, సాహిత్య మాదుర్యాలను తెలియజేయాలన్నారు. పురణాలలోని సంస్కృతిని, మంచితనాన్ని



పిలలకు చెప్పాలన్నారు. ప్రతీ అధ్యాపకులు తమ పాఠ్యాంశాలతో పాటు భాష, సంస్కృతి, సమాజహితంగా జీవించడం వంటి విషయాలను విద్యార్థులకు తెలియజెప్పాలన్నారు. విద్యార్థులల్లో మానసిక దృక్పదాన్ని పెంపొందించాలన్నారు. మన ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేసిన మల్లాడి సత్యనాయకర్ వంటి వారిని ఆదర్శంగా తీసుకొని సేవా దృక్పదాలను అలవర్చుకోవాలన్నారు. భాషపై పట్టు ఉంటేనే భావ బాగా అర్థమవుతుందన్నారు. మూడు రోజుల సదస్సును నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, సంచాకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, కన్వీనర్ డా.తరపట్ల సత్యనారాయణ, డా.పి.వి.బి.సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా నర్సన్న గ్రామోత్సవం

**సఖినేటిపల్లి,ఫిబ్రవరి2,ప్రభాత వార్త :** అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి తిరు కళ్యాణోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం నుండి స్వామివారికి సుప్రభాత సేవ, ఆర్జిత అభిషేకములు, సుదర్శన హోమం జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం నాలుగు గంటలకు గజవాహనంపై స్వామి వారు శ్రీదేవి, భూదేవి సమేతంగా మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం సాయంత్రం6.30 గంటలకు స్వామి వారికి దూప సేవ,అన్నపర్వతమహానివేదన కార్యక్రమం జరిగాయి. రాత్రి 7 గంటలకు పొన్నవాహనంపై స్వామి వారు ఉభయ దేవేరులతో పుర వీధుల్లో ఊరేగుతూ జగత్పాలకుడిగా భక్తులకు కనువిందు చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఏసీ వి సత్యనారాయణ, ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కలిదిండి గోపాల రాజా బహదూర్,ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి శ్రీనివాస్ కిరణ్, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



**అంతర్వేదిలో నేడు**

చ ఉదయం సుప్రభాత సేవ.
చఆర్జిత అభిషేకములు.
చతిరువారాధన.
చబాల భోగం.
చసుదర్శన హోమం.
చసాయంత్రం హనుమద్వాహనంపై గ్రామోత్సవం.
చ సదస్యం.
చసింహ వాహనంపై గ్రామోత్సవం.
చరాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు.



## విశ్వేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు..

**అంబాజీపేట, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త..** మండలంలోని మాచవరం పంచాయతీ పరిధిలో కోటివారి అగ్రహారంలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత విశ్వేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను గురువారం నిర్వహించారు. కొత్తూరి సుబ్రహ్మణ్యశర్మ, కామేశ్వరి దంపతుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.గురువారం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన చేపట్టారు. విశ్వేశ్వరుడిని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, దొమ్మేటి సత్యమోహన్, మట్టా వెంకటేశ్వరరావు,తోలేటి బంగారునాయుడు, కుడుపూడి సత్తిబాబు, ర్యాలి శ్రీనివాస్ వడయార్, ఉందుర్తి నాగబాబు తదతరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



## పలువురిని పరామర్శించిన జ్యోతుల

**జగ్గంపేట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామానికి చెందిన పలువురిని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పరామర్శించారు. గురువారం నెహ్రూ గోవిందపురం గ్రామానికి చెందిన కత్తి సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతున్నా వారిని పరామర్శించరు. అలాగే అదే గ్రామానికి చెందిన కొల్లు నాగేశ్వరరావు, ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని,రామిరెడ్డి రాజబ్బాయి ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని పాఠంశెట్టి వెంకట్రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం దాపత్తి సీతారామయ్య గోవిందపురం సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు. కమ్మిల దుర్గాప్రసాద్, హనుమంతు పద్మనాభం, కొల్లు రామకృష్ణ, మార్నీడి నాగేశ్వరరావు రామిరెడ్డి చిన్నబాబు, కొల్లు బాబురావు, రామిరెడ్డి బాబ్జి, కనక లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కొబ్బరి సంకరీకరణపై శిక్షణ ధృవపత్రాల అందజేత..

**అంబాజీపేట, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త..** కొబ్బరి సంకరీకరణపై గత నాలుగు రోజులుగా 20 మంది అభ్యర్థులకు ఇస్తున్న శిక్షణ కాలం గురువారంతో ముగిసింది. స్థానిక డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం,ఉద్యాన పరిశోధన కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కేంద్రం అధిపతి డాక్టర్ బి. శ్రీనివాసులు ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొబ్బరి సంకరీకరణలో భాగంగా కొబ్బరి చెట్లపై ఉండే ఆడ పుష్పాలపై పుప్పొడిని గాలి పీడనం ద్వారా వెజల్లాలన్నారు. కొబ్బరి సంకరీకరణలో పొత్తుల నుండి మొగ పుష్పాలను వేరు చేయడం, బ్యాగింగ్, పరాగ సంపర్కం. పుప్పొడి జీవము, మొలక నిర్ధారణ అంశాలపై వివరించారు.హార్టికల్చర్ శాస్త్రవేత్త ఎ.కిరీటి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పై అంశాలను వివరించారు. రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ జి. కోటేశ్వరరావు పుప్పొడి సేకరణ, ప్రోసిసింగ్, లేబిలింగ్ యూనిట్ తో పాటు, హెచ్ మార్కును నమోదు చేయడం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కొబ్బరి చెట్టు ఎక్కడం, భూమి పై నుండి ఆడ పుష్పాలపై పుప్పొడిని గాలి పీడనం ద్వారా పాలినేషన్ చేయు విధానాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావు, శాస్త్రవేత్తలు డాక్టర్ వి.గోవర్ధనరావు, డాక్టర్ వి.అనూష, బి. నీరజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సిమెంట్ తో ప్రైవేట్ రోడ్డు



**ముమ్మిడివరం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** ప్రభుత్వ కట్టడాలకు ఉపయోగించవలసిన రాయితీ సిమెంట్ తో ఒక కాంట్రాక్టర్ తన సొంత భూమిలో రోడ్డు వేసుకుంటున్నాడు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి ప్రభుత్వ భవన నిర్మాణాలకు సిమెంట్ బస్తా 262 రూపాయలకు ప్రభుత్వం కాంట్రాక్టర్లకు సప్లై చేస్తుంది ఆ సిమెంట్ బస్తా మార్కెట్లో 360 వరకు ఉంది సాధారణంగా ఈ సిమెంట్ను ప్రభుత్వ కట్టడాలకు మాత్రమే వినియోగించవలసి ఉండగా వాటిని అమ్మకాలు సాగించటం గాని ఇతర అవసరాలకు వినియోగించడం గాని చేయరాదు అయితే మండలంలోని కొత్తలంక గ్రామానికి చెందిన ఒక కాంట్రాక్టర్ ప్రభుత్వం సరఫరా చేసిన సిమెంట్ బస్తాలను తమ పొలంలోకి వెళ్లే మార్గానికి వినియోగించుకుంటున్నాడు సుమారు 400 బస్తాలు వరకు అక్కడ వినియోగిస్తున్నట్లు సమాచారం ప్రభుత్వం సరఫరా చేసిన సిమెంటు దుర్వినియోగం అవుతున్న అధికారులు ఎవరు స్పందించకపోవడం పట్ల పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు ఆ కాంట్రాక్టర్ మండలంలో పలు రోడ్లు భవనాలు నిర్మాణం చేస్తున్నారు ఆ సిమెంట్ను ఈ విధంగా వినియోగించడం పట్ల పలువురు తీవ్ర అభ్యంతరాలు చేస్తున్నారు

## బడ్జెట్ పై సన్నాయి నొక్కులు..

### సిపిఐ జిల్లా కార్యదర్శి సత్తిబాబు

**అమలాపురం,జనవరి 2,ప్రభాతవార్త** కేంద్ర ప్రభత్వ బడ్జెట్ పై ప్రజలను గందరగోళంలో పడవేసి కేంద్ర ప్రభుత్వం ముందు సన్నాయి నొక్కులు నొక్కుతుందని రాష్ట్ర వైకాపా ప్రభుత్వం పై సిపిఐ జిల్లా కార్యదర్శి కె సత్తిబాబు ధ్వజమెత్తారు.వాస్తవానికి డాలర్ ముందు రూపాయి మారక విలువ పడిపోవడం తో సామాన్య మానవుడు కొనలేని తినలేని పరిస్థితి నెలకొందని , ప్రధానంగా మధ్య తరగతి వర్గాలకు కుటుంబ సాంప్రదాయాలతో ఆదాయం తక్కువ, వ్యయం ఎక్కువ అనే జాతకం మారలేదన్నారు. ఉద్యోగ వర్గాల పన్ను చెల్లింపు, మినహా యింపు ముందు నుయ్యి వెనుక గొయ్య మాదిరి ఉందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ విభజన హామీ లు ఊసే లేదని , విశాఖ రైల్వే జోన్, కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ నిర్మాణం తదితర అంశాలపై ఎదురు చూపులే మిగిలా యన్నారు.కరోనా కష్ట కాలంలో నిరుపేద వర్గాలకు ముఖ్యం గా గ్రామీణ పేదల ఆర్థిక శక్తి పైన సమ్మెట పోటు లాంటి దని సిపిఐ జిల్లా కార్యదర్శి సత్తిబాబు పేర్కొన్నారు.



## పి.గన్నవరం నియోజకవర్గంలో మండల ఇంచార్జ్ ల నియామకం

**మామిడికుదురు.ఫిబ్రవరి02 ప్రభాతవార్త.**
సంక్షేమ పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు నియోజకవర్గ పరిధిలో2.840 మంది గృహ సారధులను 226 మంది సచివాలయ కన్వీనర్లతో పాటు నలుగురు మండల ఇంచార్జ్ లను నియమించినట్టు పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు.గురువారం నగరం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మామిడికుదురు మండల ఇంచార్జ్ గా జక్కంపూడి శ్రీనివాసు, పి.గన్నవరం మండల ఇంచార్జ్ గా దొమ్మేటి దుర్గారావు, అంబాజీపేట మండల ఇంచార్జ్ గా దొమ్మేటి సత్యమోహన్, అయినవిల్లి మండల ఇంచార్జ్ గా పులిదిండి ప్రభాకరరావు ను నియమించినట్టు ఎమ్మెల్యే తెలిపారు.ఈనెల 4వ.తేదీన గృహసారధులతో పాటు సచివాలయ కన్వీనర్లు, మండల ఇంచార్జ్ లతో కలిపి సమావేశం నిర్వహించి సంక్షేమ పథకాలపై ఏవిధంగా ముందుకు సాగాలనే విషయాలను చర్చిస్తామన్నారు.సంక్షేమ పథకాల బ్రోచర్ లను ఈసందర్భంగా ఎమ్మెల్యే పార్టీ నాయకులకు,కార్యకర్తలకు అందించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముల రాము,దేవస్థానం ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ,ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి దుర్గాప్రసాద్, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు,సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షుడు తోలేటి బంగారు నాయుడు, కుసుమ శ్రీధర్,కాంద్రేగుల బాబి,యు.వి.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల తయారీతో శాస్త్రీయదృక్పథం విద్యార్థి శ్రీ లక్ష్మని అభినందించిన ఎస్సై కనకారావు



**యానం ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం విద్యార్థుల్లో సృజనాత్మకతను శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో విజ్ఞానదాయక ప్రాజెక్టులు దోహదపడతాయని ఎస్సై బడుగు కనకారావు పేర్కొన్నారు. గురువారం శ్రీచైతన్య స్కూల్లో 8వ తరగతి చదువుతున్న నామూరి శ్రీలక్ష్మి రూపొందించిన 'పీస్ టైమ్ గాలంట్రీ అవార్డ్స్ ఫర్ బ్రేవరీ సోల్జర్స్ ' ప్రాజెక్ట్ వర్క్ ను ఆయన పరిశీలించి శ్రీ లక్ష్మను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు వర్క్ లో భాగంగా సైనికులకు ఇచ్చే ఆవార్డులు గూర్చిన అంశాన్ని ఎన్నుకోవడం అభినందనీయమన్నారు.

## ఓడలరేవు తీరంలో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**అల్లవరం, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** అల్లవరం మండలం ఓడలరేవు సముద్రతీరంలో సరుగుడు చెట్టుకు ఉరివేసుకుని ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునిది కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన కడలి దుర్గాప్రసాద్(36)గా గుర్తించారు. ఉదయం ఓడలరేవులోని సముద్రతీరంకు వెళ్లిన స్థానికులకు సరుగుడు చెట్టుకు మృతదేహం వేలాడుతూ కనిపించింది. మృతుని జేబులో సెల్‌ఫోన్ ఉండగా మృత దేహం పక్కనే సైకిల్ కూడా ఉంది. దీంతో అల్లవరం పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని అల్లవరం ఎస్సై శ్రీనునాయక్ పరిశీలించారు. మృతునిది కొమరగిరిపట్నం గ్రామం కడలివారి పాలెంకు చెందిన కడలి దుర్గాప్రసాద్‌గా గుర్తించారు. దుర్గాప్రసాద్ జేసీబీ ఆపరేటర్ కాగా గత కొంతకాలంగా అండమాన్‌లో ఉంటూ ఇటీవల సంక్రాంతి సందర్భంగా స్వగ్రామం వచ్చినట్లు స్థానికులు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆత్మహత్య సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అల్లవరం ఎస్సై శ్రీనునాయక్ తెలిపారు.

## అనుమానిత యువకుడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)** మండలంలోని కొమరగిరి శివారు ఆనంద నగర్ సమీపంలో అనుమానస్పదంగా ఉన్న ఒక యువకుడిని బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి వివరాల ప్రకారం గ్రామానికి సమీపంలో అనుమానంగా సంచరిస్తున్న ఒక యువకుడిని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో ఎస్ఐ రామలింగేశ్వర రావు తన సిబ్బందిని పంపించి అనుమానాస్పద యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం అతని వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.



## మహిళా సమైఖ్య ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త.**
అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పంచాయితీ సూరంపాలెం గ్రామంలో గురువారం గర్భిణీలకు మహిళా సమైఖ్య అధ్యక్షురాలు జర్తా లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో గ్రామ మహిళలు ఐక్యంగా సీమంతాలను చేశారు. పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలను ఇచ్చి ఆశీర్వదించారు. పోషకాలతో కూడిన పలురకాల తినుబండాలను గర్భిణీలకు అందించారు. ప్రసవసమయం వరకు పాటించాల్సిన జాగ్రత్తలను అంగన్వాడి వర్కర్ సత్యవతి అవగాహన కల్పించారు. ప్రసవానికి ముందు రాజవొమ్మంగి పి.హెచ్. సి లో బర్త్ వెయిటింగ్ హాల్ లో ఉండి ప్రభుత్వ వైద్య సేవలను పొందాలని ఆశ వర్కర్ చెల్లయ్యమ్మ వివరించారు. కార్యక్రమంలో జర్తా లక్ష్మీకాంతం, సింగంపల్లి లొవమంగలక్ష్మి, విఓఎ పల్లి గౌరీ పార్వతి, అంగన్వాడి కార్యకర్త సత్యవతి, ఆశ వర్కర్ చెల్లయ్యమ్మ, వలంటీర్లు, పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతి పేదవారిని ఆర్థికంగా అభివృద్ధి పరచడమే జగనన్న లక్ష్యం



**జగ్గంపేట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రతి అర్హత ఉన్న పేద వానికి సంక్షేమ పథకాలు అందించి వారిని ఆర్థికంగా అభివృద్ధి పరచడమే జగనన్న లక్ష్యం అని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఇంటింటికి జడ్పీటీసీ కార్యక్రమంలో భాగంగా గురువారం జగ్గంపేట సచివాలయం 1 పరిధిలో ఆయన శ్రీమతి జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి తరఫున ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అర్హులందరికీ నవరత్నాలు ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా అందిస్తున్నారు అని అన్నారు. అవినీతి రహిత పాలన ఈరోజు రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. జనాభా దామాషా పద్ధతిలో ప్రజలకు అందుబాటులో అన్ని ప్రభుత్వ శాఖల సేవలు అందుబాటులో ఉంచేందుకు గ్రామ సచివాలయాలు,రైతులకు అన్ని సేవలు అందించేందుకు రైతు భరోసా కేంద్రాలు, పేదలకు 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకు వెల్నెస్ సెంటర్లు జగనన్న ప్రభుత్వం నూతనంగా నిర్మించింది అన్నారు. జగ్గంపేట లోనే 88 సచివాలయ భవనాలు,88 రైతు భరోసా కేంద్రాలు, 88 వెల్ నెస్ సెంటర్స్ నిర్మాణాలు జరుగుతున్నాయి అన్నారు, జగ్గంపేట నియోజకవర్గంలో 80% కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు.ఇంకా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి సంక్షేమ పథకాలు అందేలా చేస్తామన్నారు. ఇంటింటికి జడ్పీటీసీ కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరించడానికి శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు గారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజు, గొల్లపల్లి శ్రీను, పార్టీ నాయకులు నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు, , ఈసరపు సురేష్,గృహ సారథులు కొన వరలక్ష్మి , కొల్లు ఏసు , వైభోగుల శ్రీను, ఈగల జయలక్ష్మి, బొట్ట భవానీ, భీమన శ్రీను, యామన మల్లేశ్వరి, పిచ్చుక అనుదీఫ్, తదితరులు పాల్గొన్నారు

## బ్లేడ్ బ్యాచ్‌కు అడ్డాగా మారిన నియోజకవర్గ మండలాలు





**కోరుకొండ ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)**
రాజానగరం నియోజకవర్గం బ్లేడ్ బ్యాచ్ కి,అసాంఘికకార్యక్రమాలకు అడ్డాగా మారిందని తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్లబాబురావు పేర్కొన్నారు. భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని పాండవుల కొండపైకి సందర్శనార్థం వెళ్లిన ఆయనకు అక్కడి పరిస్థితులను గమనించి, విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి అనుబంధంగా పాండవులమెట్ట ఉందని అది రెండవ శతాబ్దంలో బౌద్ధులు నివసించే బౌద్ధ క్షేత్రంగా నిర్మాణాలు చేపట్టారని,దానికి ముందు పాండవులు ఇక్కడ కొంతకాలం నివాసం ఉన్నారని పురాణాల చరిత్రలో ఉందన్నారు. పురాతన సంపదను కాపాడవలసిన అధికారులు గాలికి వదిలినట్టుగా కనిపిస్తూ ఉందని, కొండచుట్టూ ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడమే కాకుండా పర్యావరణాన్ని విగాతం కలిగిస్తున్నారన్నారు. అలాంటి ఇటుక బట్టీలపై పురావస్తు శాఖ ఎలాంటి చట్టపరమైన చర్యలు చేపట్టకపోవడం అనేక అనుమానాలకు దారితీస్తుందని,అంతేకాకుండాస్థానికశాసన సభ్యులు ఎన్నికైన వెంటనే పాండవుల మెట్టుకు పర్యాటకంగాతీర్చిదిద్దుతామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. కోరుకొండ మండలాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయకపోవడం వల్ల ఇక్కడ ఉపాధి లేక యువత పక్క గ్రామాలకు వెళ్లి పనులు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని,అంతేకాకుండా ఈ మధ్యకాలంలో సీతానగరం, కోరుకొండ మండలాల్లో బ్లేడ్ బ్యాచ్లు చెలరేగిపోయి,దారిదోపిడీలు చేస్తున్నారని అన్నారు. స్థానికంగా ఉపాధి లేక కొంతమంది చెడు మార్గం పట్టారా లేక రాజమండ్రిలో పెట్రేగిపోతున్న బ్లేడ్ బ్యాచ్లు కోరుకొండ మండలం సీతానగరం మండలాల్లో కూడా వారి కార్యక్రమాలు విస్తరించారా అన్నది అనుమానం కలుగుతుందన్నారు. వాటిని తక్షణం అరికట్టి కోరుకొండ మండలాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని లేదంటేఇదిప్రజాఉద్యమంగా మారుతుందని బర్ల బాబురావు హెచ్చరించారు.

## జగనన్న విద్యా భారతి పుస్తకాలను సద్వినియోగం చేసుకోండి జడ్‌పిటిసి : వడుగులు జ్యోతి



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.** జగనన్న విద్యాభారతి పుస్తకాలను పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రాజవొమ్మంగి జడ్ పిటిసి వడుగులు జ్యోతి అన్నారు. గురువారం జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్డంగి ఆశ్రమ, జడ్.పి విద్యార్థులకు పుస్తకాలను సర్పంచ్ సమైఖ్య అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ సొసైటీ ఛైర్మన్ సింగిరెడ్డి రామకృష్ణ యంపిడిఒ బాపన్న దొర, ఎంఇఓ తాతబ్బాయిదొర, ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు జగనన్న విద్యా భారతి పుస్తకాలను జడ్పిటిసి వడుగుల జ్యోతి, వైస్. యం.పి పి ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. పరీక్షలకు దోహదపడే పుస్తకాల్లోని అంశాలను ప్రణాళికాబద్ధంగా చదివి అత్యున్నత మార్కులు పొంది మండలానికి మంచి పేరు తీసుకురావాలని సొసైటీ ఛైర్మన్ సింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా జిల్లా పరిషత్ వారు ఈ పుస్తకాలను సిద్ధం చేసారని జడ్.పిటిసి అన్నారు. పరీక్షల సమీపిస్తున్న తరుణంలో చదువు పైనే విద్యార్థులు దృష్టి సారించాలని యంపిడిఒ బాపన్న దొర అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పిటిసి వడుగుల జ్యోతి, సొసైటీ ఛైర్మన్ సింగిరెడ్డి రామకృష్ణ, వైస్ యంపిపి.చప్పా సత్య చంద్రరాణి, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, యంపిపి. కనిగిరి గంగదుర్గ, యంపిడిఓ బాపన్నదొర, యంఇఓ తాతబ్బాయిదొర, హెచ్ఎంలు ముంగారి త్రిమూర్తులు, వారాతి శైలజ, శ్రీనివాసరావు,సూరారెడ్డి, వైసిపి నాయకులు చీడిపల్లి శాంత కుమారి, గణజాల తాతారావు, కనిగిరి దుర్గాప్రసాద్, చప్పా ప్రసాద్, బొడ్డు విజయబాబు, గుండుబిల్లి చంద్రకుమార్, సి.ఆర్.పి.లు డి.శ్రీనివాస్, చవల సతీష్, ఉపాధ్యాయులు విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 7వ డివిజన్‌లో గడపగడపకు మనప్రభుత్వం

### -పాల్గొన్న ఎమ్మెల్యే,కౌడ చైర్పర్సన్,మాజీ మేయర్, , ఎడిసి

**కాకినాడ సిటీ, ఫిబ్రవరి 2,(ప్రభాతవార్త)**
నగరంలో 7వ డివిజన్‌లో సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి గురువారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. రేచర్లపేట లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.కౌడ చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి కుమార్, వైయస్సార్సీపీ నగర అధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, పలువురు అధికారులు, మాజీ కార్పొరేటర్లు వీరి వెంట ఉన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ మూడున్నరేళ్ళపాలనలో ప్రభుత్వం అమలుచేసిన పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు గడపగడపకు ప్రభుత్వం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నేరుగా ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని, తక్షణమే పరిష్కరించే అవకాశాన్ని ముఖ్యమంత్రి కల్పించారన్నారు. ప్రజలు చెప్పిన సమస్యలను ఎప్పటికప్పుడు తక్షణమే పరిష్కరించేందుకు వీలుగా ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయలు చొప్పున నిధులు కూడా ముఖ్యమంత్రి కేటాయించారన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్ల చిత్తశుద్ధి కలిగిన ఇటువంటి ముఖ్యమంత్రి అధికారంలో కొనసాగితేపేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిఈ మాధవి, ఎంహెచ్‌వో డాక్టర్ పృద్వీచరణ్, టి పి ఆర్ ఓ మానే కృష్ణమోహన్, మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి తొంపల తాతారావు, మాజీ కార్పొరేటర్లు నల్లబిల్లి సుజాత, కర్రిశైలజ, సిగల మధు, స్థానిక నాయకులు బత్తినరాజు, నందకుమార్, దొర్ల సుశీల తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన అదనపు కమిషనర్



**కాకినాడ సిటీ, ఫిబ్రవరి 2,(ప్రభాతవార్త)**
నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు గురువారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పర్యవేక్షించారు. 9వ డివిజన్లోని లక్ష్మీ నగర్, గుడారిగుంట, రాజా రామ్మోహన్ రాయ్ నగర్, గాంధీనగర్ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన చెత్త సేకరణను ఆరా తీశారు. పారిశుధ్య సిబ్బంది సక్రమంగా విధులకు వస్తున్నారో లేదో ప్రజలను అడిగి తెలుసుకున్నారు.తడి పొడి-చెత్త విభజించి ఇస్తున్నారో లేదో పరిశీలించారు. రెడ్ క్రాస్ ప్రాంతంలో డ్రైనేజీలు స్తంభించి ఉండడాన్ని గుర్తించారు. వెంటనే పూడిక తొలగించాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ నాగ నరసింహారావు మాట్లాడుతూ చెత్తను రోడ్ల పైన, డ్రైనేజీలలోను వేయవద్దని ప్రజలకు సూచించారు. అలా చేయడం వల్ల డ్రైనేజీలలో మురికి నీటిపారుదలకు ఆటంకంగా మారడం తో పాటు దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యాల పాలయ్యే పరిస్థితి నెలకొంటుందన్నారు. చెత్తను రోడ్లపై వేస్తే జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా శానిటరీ ఇన్స్పెక్టర్లు, మేస్త్రీలు, సచివాలయ కార్యదర్శులు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల సహకారం కూడా ఉన్నప్పుడే మెరుగైన పారిశుధ్య నిర్వహణ సాధ్యమని స్పష్టం చేశారు. ఆయన వెంట శానిటరీ సూపర్వైజర్ జిలాని, సానిటరీ ఇన్స్పెక్టర్ వర్మ, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## గ్యాస్ డెలివరీ చార్జీలు చెల్లించాలి

**ఏలేశ్వరం ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**
గ్యాస్ సిలిండర్ డోర్ డెలివరీ చార్జీలను వినియోగదారులు చెల్లించాలని ఏలేశ్వరం గ్యాస్ డీలర్లు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో గ్యాస్ డెలివరీ చార్జీ చెల్లించవద్దంటూ పుకార్లు షికారులు చేస్తున్న విషయాన్ని ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 లొ ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం గ్యాస్ గోడౌన్ నుండి డెలివరీ ప్రాంతం ఐదు కిలోమీటర్ల లోపు అయితే ఉచితంగా డెలివరీ చేయాలని, అదే 15 కిలోమీటర్ల పరిధిలో అయితే రూ 20 రూపాయలు చెల్లించాలని, 15 కిలోమీటర్ల పది దాటినట్లయితే 30 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వం ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. డెలివరీ బాయ్ స్లాబ్ అనుగుణంగా రవాణాచార్జీలను ఎక్కువ వసూలు చేసినట్లయితే తమ కంపెనీకి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వారి పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి వదంతులు నమ్మవద్దని వారు కోరుతున్నారు.



## ఏలేశ్వరంలో క్లాత్ ఫ్లెక్సీ తయారీ ప్రారంభం

**ఏలేశ్వరం ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధించడంతో వాటి స్థానంలో క్లాత్ ఫ్లెక్సీలను ఏలేశ్వరంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న శ్రీ లలిత ఫ్లాగ్ క్లాత్ ఫ్లెక్సీ తయారీ సంస్థ లో క్లాత్ ఫ్లెక్సీలను తయారు చేస్తున్నట్లు ఆ సంస్థ అధినేత పతివాడ పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇక్కడ ప్రాంతవాసులు క్లాత్ ఫ్లెక్సీలకై పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండా నాణ్యమైన తక్కువ ధరకు తమ సంస్థ నుండి క్లాత్ ఫ్లెక్సీలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు

## ఉప్పాడ మహిళా మార్ట్‌లో రూ.కోటి అమ్మకాలు

### డిఆర్ డిఎ పీడీ రమణికి సత్కారం



**యు.కొత్తపల్లి, జనవరి 2 (ప్రభాతవార్త)** : ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో మొట్టమొదటిగా ఉప్పాడలో స్థాపించబడిన చేయూత మహిళా మార్ట్ అత్యధికంగా రూ.కోటి రూపాయలు అమ్మకాలు జరపడంతో సముచిత గౌరవం దక్కిందని ఏపీఎం విష్ణు తెలిపారు. రాష్ట్రస్థాయిలో అధిక స్థాయిలో అమ్మకాలు జరిపిన చేయూత మహిళా మార్ట్ గా నిలవడంతో బుధవారం విజయవాడలో కాకినాడ జిల్లా డిఆర్ డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కె.రమణిని రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖామాత్యులు బూడి ముత్యాల నాయుడు, గ్రామీణ అభివృద్ధి శాఖ అడిషనల్ చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్, సెర్ఫ్ సీఈఓ ఇంతియాజ్ శాలువాతో సత్కరించారు. డిఆర్ డిఎ ద్వారా సమర్థవంతంగా నిర్వహించబడుతున్న చేయూత మహిళా మార్ట్ రాష్ట్రస్థాయిలో పేరు సంపాదించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని విష్ణు తెలిపారు.

## కూనవరంలో త్వరలో అందుబాటులోకి రానున్న పీహెచ్సీ వైద్య సేవలు

### - ప్రారంభానికి ముస్తాబవుతున్న పాత ఆసుపత్రి భవనం



**కూనవరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**
కూనవరంలో నూతనంగా ఏర్పాటైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి త్వరలో ప్రజలకు వైద్య సేవలు అందనన్నాయి. ఇందుకు సంబంధించి స్థానికంగా ఉన్న పాత ప్రభుత్వ వైద్యశాల భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం ఇక్కడ ఉన్న పాత ప్రభుత్వ ఆసుపత్రిని అప్గ్రేడ్ చేస్తూ మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న కోతుల గుట్ట వద్ద నూతనంగా 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో స్థానికంగా ఉన్న ఆసుపత్రి భవనం నిరుపయోగకంగా శిధిలా వ్యవస్థకు చేరింది. మేజర్ గ్రామపంచాయతీ లో ప్రజలకు కొన్ని సమీప గ్రామాల ప్రజలకు దూరంగా ఉండటం వల్ల వైద్యానికి ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. దీంతో పిహెచ్సి ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులను కోరడంతో ప్రభుత్వం వెంటనే మంజూరు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి వైద్యులనునియమించడం కూడా జరిగింది.

# గ్రాసీం ఇండస్ట్రీ వారి సహకారంతో కల్చరల్ యాక్టివిటి భవనాల నిర్మాణం

## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్తి

**బిక్కవోలు ప్రభాత వార్త ఫిబ్రవరి2**

బిక్కవోలు మండలంలో గ్రాసిం ఇండస్ట్రీస్ వారి సౌజన్యంతో సుమారు 1 కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించబోవు 5 కల్చరల్ యాక్టివిటీస్ బిల్డింగ్స్ నిర్మాణానికి అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శంకుస్థాపన చేశారు. బిక్కవోలు మండలం ఇల్లపల్లి, ఊలపల్లి, పందలపాక, కొంకుదురు, ఆరికరేవుల గ్రామాలలో గ్రాసిం ఇండస్ట్రీస్ వారి సౌజన్యంతో నిర్మించే కల్చరల్ యాక్టివిటీస్ బిల్డింగ్స్ నిర్మాణానికి మరియు కొంకుదురు గ్రామంలో 1 కోటి 01 లక్ష రూపాయలతో వాటర్ ట్యాంక్, త్రాగునీటి కుళాయిలు పైప్ లైన్ నిర్మాణానికి అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శంకుస్థాపన చేయరు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ ఈరోజు గ్రాసిం ఇండస్ట్రీస్ వారి సౌజన్యంతో 5 గ్రామములలో సుమారు 1 కోటి 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేయబోవు కల్చరల్ యాక్టివిటీస్ బిల్డింగ్ లకు శంకుస్థాపన చేస్తున్నట్లు ఇవి ప్రజలకు వివిధ అవసరముల కోసం ఉపయోగపడతాయని ఆ ఉద్దేశంతో వీటి నిర్మాణం చేస్తున్నామని అభివృద్ధికి సహకరిస్తున్న గ్రాసిం ఇండస్ట్రీస్ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్ యూనిట్ హెడ్ కృష్ణన్, గ్రాసిమ్ హెచ్.ఆర్ మురళి కృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, అనపర్తి టౌన్ అధ్యక్షుడు రంగంపేట మండలం ఇంచార్జ్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, జడ్పిటిసి రొంగల పద్మావతి అప్పాజీ, ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి శేషు కుమారి సత్యనారాయణరెడ్డి, మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి), ఇల్లపల్లి గ్రామం నుండి లోల్ల భద్రం గ్రామ సర్పంచ్, పోలినాటి సువర్ణలత పోతురాజు గ్రామ ఎంపీటీసీ, అనుసూరి రాంబాబు గ్రామ ఉప సర్పంచ్, పార్టీ సీనియర్ నాయకులు సాధనాల రాంబాబు, దగ్గుమిల్లి నూకరాజు, అనుసూరి శ్రీను మండల బీసీ కన్వీనర్, పందలపాక గ్రామం నుండి సొసైటీ చైర్మన్ సత్తి హరి ప్రసాద్ రెడ్డి, జేసీఎస్ మండల ఇన్చార్జ్ బొడ్డు ముత్యాలరావు, ఎంపీటీసీలు మత్స పాప, గీతా సావిత్రి సతీష్, దేవస్థానం చైర్మన్ కర్రి ఇస్రారెడ్డి, గండి వాసు, యాసాలపు శ్రీనివాస్, పడాల దుర్గారెడ్డి, ఊలపల్లి గ్రామం నుండి మండల వైస్ ప్రెసిడెంట్ పెంకే మంగాయమ్మ గోవిందు, ఎంపీటీసీ బండారు శివ, %+%.విజయ శేఖర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు రాంబాబు, బండారు వీరబాబు, సిద్ధినాడి గోపి, కొంకుదురు గ్రామం నుండి సర్పంచ్ సత్తి వీరమణి రాజా, ఎంపీటీసీ పివి, నల్లమిల్లి అమ్మిరెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్ కొవ్వూరి నవీన్ కుమార్, మల్లిడి కోదండం, ఆరికరేవుల గ్రామం నుండి ఎంపీటీసీ కొర్ల చక్రధరరావు, గ్రామ కన్వీనర్ తొండాపు గాంధీ రెడ్డి, ఉప సర్పంచ్ శాఖ రాజు, సుబ్రహ్మణ్యం, మెళ్ళురు సర్పంచ్ సాయిరాం, ఉప సర్పంచ్ కొమ్మన ఆనంద్, వేంద్ర సర్పంచ్ కోసూరి శ్రీనివాస్, మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీరాజరాజేశ్వరుని కల్యాణం

### ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు పీతాంబరాలు ,సువర్ణ యజ్ఞోపవీతం సమర్పించిన మునిస్వామి



**యానం ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానాంలో కొలువైన శ్రీరాజరాజేశ్వరీ సమేత శ్రీరాజరాజేశ్వరస్వామివారి కల్యాణ మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాజా మన్యం కనకయ్య జమిందార్ కుమారుడు ఫణికుమార్ దంపతులచే నిర్వహించబడిన స్వామివారి కల్యాణంకు యానాం, పరిసర ప్రాంతాల భక్తులు హాజరయ్యారు. పుదుచ్చేరి ప్రభుత్వం తరపున ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి స్వామివారికి పట్టు పీతాంబరములు, సువర్ణ యజ్ఞోపవేతం సమర్పించారు. వేదమంత్రోచ్ఛరణల మధ్య జరిగిన స్వామివారి వివాహం కనులపండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్, ఉపాధ్యక్షుడు యాళ్ల మీరయ్య తదితరులు పాల్గోన్నారు.

## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన జడ్పీటీసీ శ్రీనివాస్



**అయినవిల్లి, ఫిబ్రవరి 2 ( ప్రభాత వార్త ) :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం శానపల్లిలంక గ్రామపంచాయతీ ఏరియాలో జడ్పీ నిధులు రూ. 4 లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణము చేపట్టనున్న గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి స్థానిక జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాస్ గురువారం భూమి పూజ చేసారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ మట్టపర్తి నాగ విజయలక్ష్మి వెంకటరమణ, సర్పంచ్ పంబల కుమారి గోపి, ఎంపీటీసీ పశ్చిమాల సుబ్బారావు, ఉపసర్పంచ్ మత్తుకుమిల్లి సత్తులు, కదలి భూపతి, పితాని వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి రాంబాబు, పినిపే బుజ్జి, స్థానిక వార్డు మెంబర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీరన్న బాబుని దర్శించుకున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్



**పి గన్నవరం ఫిబ్రవరి 2 (ప్రభాత వార్త )**

పి గన్నవరం మండలంలోని యర్రంశెట్టి వారి పాలెం గ్రామంలో వీరభద్ర స్వామి వారి ఆలయం వద్ద గురువారం యర్రంశెట్టి వారి వీరన్న బాబు సంబరం ఘనంగా జరిగింది. ఈ వేడుకలలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్, అమలాపురం పార్లమెంట్ ఇన్చార్జి డిఎంఆర్ శేఖర్ పాల్గొని వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని కోనసీమ కొబ్బరి చెట్ల మధ్య ఉన్న యర్రంశెట్టి వారి పాలెం గ్రామంలో ఉన్న వీరభద్ర స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారిరువురు స్థానిక నాయకులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు సాధనాల (జేడి)గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి త్రివేణి తాతకాపు,లింగోలుపండు, యడ్లఏసు,కొమ్ముల శ్రీనివాస్,యర్రప్రగడగోపి, కొమ్ములకొండలరావు, డాక్టర్ నాగమానస, తాటికాయల శ్రీను, వెంకటేష్,యర్రంశెట్టి రమణ,నాగేంద్ర,గనిశెట్టి శ్రీనివాస్,అడపా సత్తి బాబు,షేక్ దొరబాబు,మద్ద నాయుడుతదితరులు పాల్గొన్నారు.

## జెసిఎస్ ఇన్చార్జ్‌గా ప్రభాకర్



**అయినవిల్లి, ఫిబ్రవరి 2 ( ప్రభాత వార్త ) :** జగనన్న సచివాలయ కన్వీనర్లు , గృహ సారథులు ( జేసిఎస్ ) ఇన్చార్జి గా అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండల వైసిపి ప్రధాన కార్యదర్శి నేదునూరు గ్రామానికి చెందిన పులిదిండి ప్రభాకర్ ను నియమించినట్లు పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు గురువారం వెల్లడించారు.ఈ మేరకు జేసిఎస్ ఇన్చార్జ్ ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి మండల, నియోజకవర్గ , గ్రామ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తో మమేకమై తన శక్తి మేరకు కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి మండల ఇన్చార్జ్ పదవి అప్పగించిన ఎమ్మెల్యే చిట్టిబాబు ఈసందర్భంగా ప్రభాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాజానగరం పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డిఎంఅండ్‌హెచ్‌ఓ



**రాజానగరం జనవరి 2 ( ప్రభాత వార్త )** రాజానగరం పి హెచ్ సి ని మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు డి యం అండ్ హెచ్ ఓ కె. వెంకటేశ్వరరావు ప్రస్తుతం ఈ హాస్పిటల్ లో ఉన్న డాక్టర్ వెంకటలక్ష్మి, డాక్టర్ రామ్ భాస్కర్,రామచంద్రరావు లను వారి వారి పని విధానాలను అదిగి హాస్పిటల్లో ఉన్న ఆపరేషన్ థియేటర్, లాబరేటరీని, వ్యాక్సిన్ స్టోరేజ్ రూముని ప్రతి వాటిని పరిశీలించి హాస్పటల్ సిబ్బందికి వారికి సలహాలు సూచనలు ఇచ్చామన్నారు ఇక్కడ వైద్యమును ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆయన తెలియజేశారు అన్న సిబ్బంది అందరూ సక్రంగా వారి పనులు నిర్వర్తిస్తున్నారని వైద్య విధానంలో మన జిల్లా మొదటి స్థానంలో ఉందని ఆయన తెలిపారు

## నియోజకవర్గ సర్పంచుల ప్రతినిధిగా అరుణకుమారి...



**అమలాపురం రూరల్ ,ఫిబ్రవరి 2, (ప్రభాత వార్త):** అమలాపురం నియోజకవర్గ సర్పంచుల ప్రతినిధిగా కామనగరువు గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ నియోజకవర్గ సర్పంచుల ప్రతినిధుల ఐక్యవేదిక పేరుతో తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన 175 నియోజకవర్గాల తొలి సర్పంచుల సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గ సర్పంచుల ప్రతినిధిగా కామనగరువు గ్రామ సర్పంచ్, అమలాపురం మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ ను నియమిస్తూ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటన చేసినట్లు ఆమె తెలిపారు. గ్రామాల్లో ఎదుర్కొంటున్న పలు సమస్యలను, ప్రోటోకాల్ విషయాన్ని సజ్జల దృష్టికి తీసుకువెళ్ళిగా సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. పంచాయితీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులకు నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ గణేష్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు



**యానం ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానాం లోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు, పోలీసు అధికారులకు పుదుచ్చేరి సీనియర్ సూపరిండెంట్ దీపికా ఐపిఎస్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శారీరక దారుఢ్యపరీక్షలను నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గూటం శివగణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిట్నెస్ పరీక్షలకు సాధారణపోలీసు, ట్రాఫిక్, ఐఆర్బి, హోమ్ గార్డులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బడుగు కనకారావు, కట్టా సుబ్బరాజు తదితరులు పాల్గోన్నారు.

## వేమగిరిలో సాయిబాబా, గణపతి ఆలయనిర్మాణం

### శనివారం విగ్రహ ప్రతిష్ట



**కడియం, పిబ్రవరి2(ప్రభాతవార్త):** తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వేమగిరి హై స్కూల్ పక్కన నిర్మించిన శ్రీ సాక్షి గణపతి, సాయినాథ్, దత్తాత్రేయ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభ మయ్యాయి. భక్తుల విరాళాలతో లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ఆలయంలో విగ్రహాలను శనివారం ప్రతిష్టించనున్నారు.సాయిబాబా, దత్తాత్రేయ విగ్రహాలను జైపూర్ నుంచి తీసుకురాగా గణపతి విగ్రహన్ని తిరుపతి నుండి తీసుకొచ్చారు. శుక్రవారం ఈ విగ్రహాలకు హోమాది పూజా కార్యక్రమాలను నిర్వహించడానికి ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేసింది. అలాగే శనివారం ఈ విగ్రహాల ప్రతిష్ట చేయనున్నారు. గురువారం ఈ స్వామి వారి విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.సాయినామ స్మరణలతో సాగిన ఈ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కేన్సర్ పై అవగాహన పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కన్నబాబు

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 2(ప్రభాత వార్త):**రమణయ్య పేట ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు కార్యాలయంలో గురువారం ఐ డి ఎ ప్రచురించిన కేన్సర్ వ్యాధి పై అవగాహన పోస్టర్ ను ఎమ్మెల్యే కన్నబాబు చేతులమీదుగా అవిష్కరించారు. ఈ సంధర్భంగా గ్రామీణ శాసనసభ్యులు కన్నబాబు ఐ డి ఎ సభ్యులు చేస్తున్న సేవలను ప్రశంచించారు. ఆయన మాట్లాడుతూ"కేన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ,ఈ కేన్సర్ ని తొలిదశ లో గుర్తించినట్లయితే చికిత్స వల్ల జయించగలమని అన్నారు.ఇటువంటి ప్రమాదకరమైన కేన్సర్ పట్ల మంచి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న కాకినాడ ఐడిఎ సభ్యులు డా అడ్డాల సత్యనారాయణ ,డా వెదురుపాక సతీష్,డా సువర్ణ లను ప్రత్యేకంగా అభినందించారు. డా అడ్డాల మాట్లాడుతూ"పొగాకు ఉత్పత్తులైన సిగరెట్లు,చుట్ట,ఖైనీ,పాన్ మసాల లను సేవించటం వలన చాలా మంది కేన్సర్ బారిన పడుతున్నారని,ముఖ్యంగా యువత లో ఈ అలవాట్లు ఎక్కువ అవటం ఆందోళన గా ఉందని,వీటిమీద ప్రభుత్వం నిషేధం విధించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు, సర్పవరం సి ఐ, మురళీకృష్ణ, తిమ్మాపురం ఎస్ ఐ నాగార్జునతదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### -హాజరైన ఎమ్మెల్యే చంటిబాబు, నెహ్రూ



**గండేపల్లి ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):** కోరిన కోర్కెలు ప్రసన్నం చేసే ఏడువారాల వెంకటేశ్వర స్వామిగా ప్రసిద్ధి చెందిన మల్లేపల్లి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దివ్య కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది.గ్రామ పురోహితులు చింతా అరుణ్ కుమార్ శర్మ, ఆలయ పురోహితులు వైష్ణవదాసు నాగేశ్వరాచార్యులు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సన్నాయి వాయిద్యాలతో తీసుకుని వచ్చి అందజేశారు. వేద పండితులు ఆధ్యంతం మగ,ఆడ పెళ్లి వారలు మేము గొప్ప అంటే మేము గొప్ప అని జరిగిన సంభాషణ అందరినీ అలరించింది. వేలాది భక్తుల గోవింద నామస్మరణలు, వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం గురువారం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు. దొమ్మా వెంకట్రాజు జ్ఞాపకార్థం వారి కుమారులు దొమ్మా శ్రీను తాడిపెద్దకు వివాహం చేసి అచ్చు వేసి గ్రామంలో వదిలిపెట్టారు.ఈ కార్యక్రమంలో మల్లేపల్లి, గండేపల్లి, ఉప్పలపాడు, సుబ్బయ్యమ్మపేట,బొర్రంపాలెం,తాళ్ళూరు తదితరగ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.







# ఆంగ్ల భాషా ప్రయోగంపై శిక్షణ




**పిఠాపురం,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆంగ్ల విద్యా విధానంపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఈ మేరకు పట్టణంలో సి.బి.యం. మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో గురువారం రైజ్ ప్రోగ్రాం ప్రారంభ సమావేశం మండల విద్యా శాఖ అధికారి ఆర్.వి.ప్రసాద్ సమన్వయంతో అధికారులు నిర్వహించారు. 30, 1 వార్డుల కౌన్సిలర్లు వజ్రపు భువనేశ్వరి , వజ్రపు శైలజ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యమానికి కోర్స్ కో ఆర్డినేటర్ గంట వీరప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 రోజుల పాటు జరిగే ఆంగ్ల భాష ఉపయోగం శిక్షణ కార్యక్రమంలో బెండపూడి పాఠశాల ఇంగ్లీష్ ను తర్ఫీదివ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో గొల్లప్రోలు, కొత్తపల్లి,పిఠాపురం మండలాలలో ఎంపిక చేయబడిన పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే అమెరికన్ల భాషా ప్రయోగంపై శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు తర్ఫీదు ఇస్తారన్నారు. తాను చదివిన పాఠశాలలో ఈ అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని గంటా ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మాగాపు రామ్ మోహన్ , పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దిమ్మల రామలక్ష్మి,వైసిపి నాయకులు వజ్రపు వీరేష్, బత్తిన రాజశేఖర్, దిమ్మల సత్తిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.అశ్వని దేవి, పాల్ రాజు, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు నియంత్రణ చట్టం పటిష్టంగా అమలు చేయాలి : కలెక్టర్ శుక్లా

**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త.** పొగాకు ఉత్పత్తుల వినియోగం ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపి గుండె వ్యాధులు,గొంతు, ఊపిరితిత్తులు, కాలేయ తదితరుల క్యాన్సర్ వ్యాధికి దారితీస్తుందని కావున పొగాకు ఉత్పత్తుల నిరోధానికి జాతీయ పొగాకు నియంత్రణ చట్టం పటిష్టంగా అమలు పరచాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. గురువారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం అమలులో భాగంగా సిగరెట్ ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం 2003 ప్రకారం నియమింపబడిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికల నేపథ్యంలో పొగాకు, సిగరెట్ వినియోగానికి బానిసలు కాకుండా పూర్తిస్థాయి అవగాహన చేసేందుకు జిల్లా సమన్వయ కమిటీ, స్వచ్ఛంద సేవా సంస్థలు, సభ్య సమాజం తమ వంతు భాగస్వామ్య%శీ% వహించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత పొగాకు వాడటానికి బానిసలు కాకుండా ధూమపానం వల్ల కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన బాధ్యత సమాజంలో అందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. పొగాకు వాడకం వలన సాధారణ వ్యక్తుల కంటే పొగాకు వాడేవారు 12 సంవ త్సరాల ముందుగానే వృద్ధాప్యాన్ని అనుభవిస్తున్నారన్నారని, ప్రతి సిగరెట్టు జీవితంలోని 11 నిమిషాల ఆయుష్షును తగ్గిస్తుందన్నారు. ప్రతి ఆరు నిమిషాలకు పొగాకు సంబంధిత వ్యాధితో ఒకరు మరణించడం దురదృష్టకరమన్నారు. చట్ట ప్రకారం బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలలో ప్రొగ తాగుట నేరమని, 18 సంవత్సరాలు కంటే చిన్న పిల్లలకు వీటిని అమ్మడం చట్టరిత్యా నేరమన్నారు. పాఠశాల, కళాశాల ఆవరణలకు 100 గజాల దూరం లోపల వీటి నిక్రయించడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి మండలానికి అలాగే పురపాలక సంఘానికి నలుగురు అధికారులతో కూడిన ఎన్ఫోర్స్మెంట్ స్క్వాడ్ ను నియమించడం జరిగిందని, ఈ స్క్వాడ్ లో మండల విద్యాశాఖ అధికారి, మండల పోలీస్ ఎస్ఐ, ఎంపీడీవో, వైద్యాధికారి సభ్యులు గా ఉంటారని కలెక్టర్ శుక్లా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పొగాకు ఉత్పత్తులు తయారీదా రులను గుర్తించి బాల కార్మికులు లేకుండా, ఉత్పత్తుల ఉత్పత్తి కాకుండా చర్యలు చేపట్టాలని కార్మిక శాఖ సహాయ కమిషనర్ ను కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. ఈ కార్యక్రమం లో స్టేట్ లీగల్ అడ్వైజర్ పి శివశంకర్, కన్వీనర్, డిఎంహెచ్ఓ దుర్గారావు దొర, నోడల్ అధికారి అదనపు డి ఎ %శీ% హెచ్ ఓ సిహెచ్ భరత లక్ష్మి, డీఈవో విద్యాసాగర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ నాగలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కాకి నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మహిళా రైతులకు అండగా..



బ్యాంకువాళ్లు ఇచ్చిన లోన్ కాగితాలని ఎక్కడా తడబడకుండా చకచకా పూర్తిచేసింది బిబిజాన్. తనపక్కన చదువురాక ఆ కాగితాలు నింపడానికి ఇబ్బంది పడుతున్న తోటి ఆడవాళ్లకీ సాయం చేసింది. రెండేళ్లక్రితం వరకూ బ్యాంకు రుణాలపై ఏమాత్రం అవగాహన లేని ఈ గ్రామీణ మహిళ ఇప్పుడు వెయ్యిమంది రైతులకు అండగా నిలిచిన ఓ అగ్రిప్రెన్యూర్ అంటే ఆశ్చర్యంగానే ఉంటుంది.

దార్వాడ్ జిల్లాలోని.. కందగోళ్ తాలూకాలోని తీర్థగ్రామం 38 ఏళ్ల బిబి జాన్ స్వస్థలం. నాలుగేళ్ల క్రితం స్వయం సహాయక బృందంలో సభ్యురాలిగా చేరే అవకాశం ఉందని తెలిసి దరఖాస్తు చేసుకుందామనుకుంది. అత్తమామలు, భర్త ఒప్పుకోలేదు. 'ఇలాంటివి మన ఇంటావంటా లేవు. గడప దాటకూడద'న్నారు. ఎంతో శ్రమపడి వాళ్లని ఒప్పించింది. త్వరలోనే ఆ బృందానికి నాయకురాలిగా మారింది. పద్నాలుగు మంది సభ్యులున్న ఆ స్వయం సహాయక బృందాన్ని నడిపిస్తూ.. చిరుధాన్యాలని ప్రాసెస్ చేసే ఒక యూనిట్‌ని నడిపిస్తోంది. ఇందుకు కావాల్సిన చిరుధాన్యాలని వెయ్యిమంది రైతుల నుంచి సేకరిస్తూ వారికీ ఉపాధి కల్పిస్తోంది. 'నేను బిఎ చదివా. మా ఊర్లో చాలామంది ఆడవాళ్లు హైస్కూల్ కూడా దాటని వాళ్లే. వీళ్లలో చాలామంది వ్యవసాయ కూలీలుగా ఉండేవారు. సాగు లాభ సాటిగా లేకపోవడంతో.. వస్త్ర పరిశ్రమల్లో రోజు కూలీలుగా కుదిరారు. వ్యవసాయ పనులకు దూరమైన అలాంటి వాళ్లందర్నీ ఏకం చేసి.. సహజ సమృద్ధ అనే స్వచ్ఛంద సంస్థ. సహజ వనరుల్ని వాడుకుని ఉపాధి పొందేలా, సొంతంగా తమకాళ్లపై తాము నిలదేలా శిక్షణ ఇచ్చింది. ఆ సంస్థే పెట్టుబడి పెట్టి చిరు ధాన్యాలని ప్రాసెస్ చేసే యూనిట్ ఏర్పాటు చేసింది. ఇది పూర్తిగా సౌరశక్తితో నడుస్తుంది. విద్యుత్ వినియోగం తక్కువ. మొదట మూడొందల మంది రైతుల నుంచి చిరుధాన్యాలని కొని ప్రాసెస్ చేసి వివిధ రకాల ఉత్పత్తులు తయారు చేసేవాళ్లం. తర్వాత మాతో కలిసి పనిచేయాలనుకొనే రైతుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. విత్తనాల కోసం మరొకరిపై ఆధారపడకుండా సొంతంగా ఒక సీడ్ బ్యాంకుని ఏర్పాటు చేసి రైతులకు సాయంగా ఉంటున్నాం. మా నాన్న ఆడపిల్లలకు చదువు ముఖ్యమని భావించారు. అందుకే బిఎ వరకూ చదివించారు కానీ పెళ్లైన తర్వాత నా చదువు ఎక్కడా అక్కరకు రాలేదు. గ్రూపులో చేరిన తర్వాత మళ్లీ బుక్ కీపింగ్, లెక్కలు వంటి వన్నీ సొంతంగా నేర్చుకున్నా. మొదట్లో వద్దన్న మావారు ఇప్పుడు నా సామర్థ్యం చూసి మెచ్చుకుంటున్నారు. నాలానే ఎంఓ మంది అమ్మాయిలు ఇంటికే పరిమితం అయ్యారు. వాళ్లూ బయటకు రావాలి. సొంతగా ఉపాధి బాట పట్టించాలనేది నా లక్ష్యం' అంటోంది బిబి జాన్.



# ఈ కాలంలో ఇలా తాగండి..



చలికాలంలో సహజంగానే దప్పికుండదు. అలాగని వదిలేస్తే శరీరానికి కావాల్సిన నీరు అందదు. ఫలితమే దేనిమీదా ఆసక్తి లేకపోవడం, అలసట.. కొన్నిసార్లు చర్మ, అనారోగ్య సమస్యలకు దారితీయొచ్చు. వాటన్నింటి నుంచీ తప్పించుకోవాలి?

- టీ.. ఈ కాలం బోర్ కొట్టనిది ఏదైనా ఉందంటే టీనే! వెచ్చగా తాగుతోంటే ఉత్సాహమొచ్చినట్లు అనిపిస్తుందని ఎన్ని సార్లైనా తాగేస్తుంటాం. కెఫిన్ శరీరంలోకి అధికంగా చేరినా సమస్యే! బదులుగా చామంతి టీని తాగండి. ఒళ్లు నొప్పులు, నిద్రలేమి, ఆందోళన, కడుపుబ్బరం వంటివి దూరమై చక్కని నిద్రా దరి చేరుతుంది.
- ఇంట్లో వాళ్లకి జలుబు చేసినప్పుడు పాలల్లో పసుపు వేసిస్తుంటాం. ఈ బామ్మల చిట్కా నలతగా ఉన్నప్పుడే కాదు. రోజూ ప్రయత్నించొచ్చు. శరీరానికి వెచ్చదనాన్ని ఇవ్వడమే కాదు జలుబు లక్షణాలను దూరం చేయడం, చక్కని నిద్ర పట్టేలా చేయడంలోనూ సాయపడుతుంది. పాలు శరీరాన్ని హైడ్రేట్ చేస్తే.. పసుపు ఆరోగ్యాన్నిస్తుంది.
- శీతకాలం ఆహారం త్వరగా జీర్ణమవదు. కాబట్టి. నీటితోపాటు పోషకాలు, ఫైబర్ వంటివీ అందేలా చూసుకోవాలి. క్యారెట్, బీట్‌రూట్, టొమాటో.. వంటి వెజిటబుల్ జ్యూసులు, తాజా ప ండ్ల రసాలకు పుదీనా, కొత్తిమీర వంటివి చేర్చి తీసుకోండి శరీరానికే కాదు. ముఖానికీ' తేమ అందుతుంది.
- చలి గాలికి నోటికి తిండి సహించదు.. పిల్లలూ వద్దని మారం చేస్తుంటారు. అందుకే ఓ పూట సూప్‌ని తప్పని సరి చేయండి. జీర్ణప్రక్రియ మెరుగుపడుతుంది. ❑

# అందమైన పూల లాకెట్స్





నెక్లెసులూ హారాలు కంటెలూ గుండ్ల గొలుసులూ ఇలా నగల్లో చాలారకాలే ఉన్నా పెండెంట్ లేదా లాకెట్టు గొలుసులకో ప్రత్యేక స్థానం ఉంది. మిగిలినవన్నీ వేడుకల సమయంలోనే ధరిస్తే పెండెంట్‌తో కూడిన చెయిన్లను రోజువారీ వేసుకుంటుంటారు. పూలబొకేల్నీ బుట్టల్నీ కూడా లాకెట్లలా చేయించుకుని మెడలో వేసుకుంటున్నారు. అదేమంటే పూలను చూస్తే కలిగే ఆనందమే వేరు. అవి ఆశావాదానికీ సంకేతాలు. అందుకే ఎవరికైనా శుభాకాంక్షలు చెప్పేటప్పుడూ ఆరోగ్యం బాగా లేనప్పుడూ పూలనే కానుకలుగా అందిస్తుంటాం. అలాంటి పూలు మన మెడలోనే నిత్యం కళ్లముందు ఉండే మనకీ వాటిని చూసేవాళ్లకీ కూడా ఆనందంగా ఉంటుంది అంటూ భారీ విరవణే ఇస్తున్నారు. అనడమే కాదు, వజ్రాలూ పచ్చలూ నీలాలూ వంటి రత్నాలూ ముత్యాలూ పగడాలతో పొదిగిన అందమైన లాకెట్ల వేసుకుని కొత్త ఫ్యాషన్ కనిపెట్టినట్లు తెగ పోజు కొడుతున్నారు. అప్పట్లో వీటిని లిటిల్ గార్డెన్ డిజైన్ అనేవారట. ఎక్కువగా బ్రూచ్‌ల్లోనూ పెండెంట్ల లోనూ ఈ బొకేలూ బుట్టలూ కనిపించేది. మొదట్లో వీటిని బంగారపు పూత పూసిన వెండితోనే అందంగా చెక్కేవారట. ఆ తర్వాత గాజురాళ్లూ, రైన్ స్టోన్సూ పొదగడంతోబాటు పూరేకుల కోసం ఎనామిల్ పూత పూసే వారు. ఆపై రంగులరాళ్లూ ముఖ్యంగా కోరల్, జుడ్, ముత్యాలూ పచ్చలూ నీలాలూ వంటి రత్నాల్నీ వజ్రాల్నీ పొదిగి నిజంగానే పూలు విరిసాయా అన్నంత అందంగా తయారు చేస్తున్నారు. వీటిల్లో కూడా గులాబీలు చామంతలూ లిల్లీలూ ఇలా అన్ని రకాల పూలనూ చొప్పించడంతో అవి మన వాళ్లకీ తెగ నచ్చేయడంతో నయా ఫ్యాషన్‌గా మారిపోయాయి. బుట్టల అల్లికేకాదు, పూరేకుల సొగసు సైతం స్పష్టంగా అందంగా కనిపించేలా చెక్కు తుండటంతో వాటిమీద నుంచి చూపు తిప్పుకోవడం ఎవరికైనా కష్టమే. అందు కే ఈ పూలబొకేలూ బుట్టలూ అమ్మాయిలకు తెగ నచ్చేస్తున్నాయి. ❑





చెలి చిట్కా



దోమల బెడద ఎక్కువగా ఉందా.. ఓ గ్లాసు నీటిలో నాలుగు టీస్పూన్ల ఆవనూనె కలపండి దీనిని పడక గదిలో ఓ మూల ఉంచండి. ❑

# అతి మంచిది కాదు..



పిల్లలకు మంచి చెడులు నేర్పాలి. అంతమాత్రాన.. వారు చేసే ప్రతి పనినీ గమనించడం, చేయిపట్టి చేయించడం, వారి ప్రతి నిర్ణయానికీ షరతులు విధించడం వంటివి సరికాదంటారు మనస్తత్వ నిపుణులు. ఓవర్ పేరెంటింగ్‌గా పిలిచే ఈ విధానంతో భవిష్యత్తులో సొంతంగా ఆలోచించే శక్తికీ, నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలకూ దూరమవుతారని హెచ్చరిస్తున్నారు.

**అతి వద్దు**

పిల్లలను పట్టించుకోకుండా ఉండే పెంపకంవల్ల కలిగినట్టే, ఓవర్ పేరెంటింగ్‌తోనూ నష్టం ఉంటుందంటున్నారు నిపుణులు. చిన్నారులకు ప్రతి విషయంలో తల్లిదండ్రులు చేదోడువాదోడుగా ఉండాల్సిన అవసరమెంతో ఉంది. అయితే ఎదుగుతున్నప్పుడూ.. అదే అనుసరిస్తే అది వారి కెరియర్‌కు ప్రతిబంధకంగా మారుతుంది. తోడుగా ఉంటూనే, వారికి సంబంధించిన అంశాల్లో ఛాయిస్ తీసుకోవడానికి అవకాశమివ్వాలి. చిన్నచిన్న సమస్యలకు పరిష్కారాలను వారినే ప్రయత్నించమని చెప్పాలి. అలా కాకుండా వారికెదురయ్యే ప్రతి సమస్యకూ.. పెద్ద వాళ్లే ఆలోచిస్తే మున్ముందు సొంతంగా నిర్ణయం తీసుకోవడానికి ధైర్యం చేయలేరు. వేసే అడుగులో పొరపాట్లు దొర్లినప్పుడు దానిపై అవగాహన కలిగించి సరిదిద్దుకోవడమెలాగో నేర్పాలి. అలా కాక పెద్దవాళ్ల మాటలు వినకపోతే ఇలాగే జరుగుతుందంటూ విమర్శలు మొదలుపెడితే వైఫల్యాన్ని విజయాలుగా మార్చుకోవడమెలాగో ఎప్పటికీ తెలుసుకోలేరు. కొత్త ప్రయత్నాలు చేయడానికీ వెనుకాడతారు. ఆత్మ విశ్వాసాన్ని పెంచుకోలేని స్థాయికి చేరతారు.

**సహనంగా..** సరైన నిర్ణయం తీసుకోక తప్పటడుగు వేస్తారేమో అని ముందుగానే భయంతో అడ్డుపడకుండా, సహనంగా పిల్లలను ప్రోత్సహించాలి. పెద్దవాళ్లు చెప్పే పాఠాలుకన్నా, వైఫల్యాల నుంచి మరింత తేలికగా సరైన మార్గాన్ని ఎంచుకోవడానికి అవకాశం ఉందంటున్నారు నిపుణులు. సైకిల్ నేర్చుకొంటే కింద పడిపోతావని పూర్తిగా దానికి దూరంగా ఉంచితే ఏమవుతుంది? ఎప్పటికీ నేర్చుకోలేరు. అలా కాకుండా, పిల్లలు కింద పడకుండా తొక్కడం నేర్పే శిక్షకుడిలా పెద్దవాళ్లు మారాలి. వారికి సంబంధించిన ప్రతి చిన్న అంశాన్ని అనుసరించి నీడలా వెంటాడటం కన్నా.. స్వేచ్ఛనిచ్చి చూడాలి. అది సొంత నిర్ణయాలు తీసు కోవడం నేర్పుతుంది. ప్రతి విషయానికీ ముందుకు ముందే సలహాలివ్వకూడదు. అప్పుడే వారికి ఆలోచించడమెలాగో తెలుస్తుంది. అవసరమైనప్పుడు మాత్రం సూచనలిస్తూ.. పిల్లలకు తల్లిదండ్రులు స్ఫూర్తిగానూ నిలిస్తే చాలు భవిష్యత్తుకు కావాల్సిన నైపుణ్యాలను వారే అందుకొంటారు. ❑

# కేన్సర్‌పై విజయం

నేడు వరల్డ్ కేన్సర్ డే





కేన్సర్‌ను జయించిన వారు, కేన్సర్ మహమ్మారి చేతుల్లో అంతమై పోయిన వారూ.. ఇద్దరూ ఉంటున్నా రు, ఈ వ్యాధి పట్ల అందరిలో ఎంతో కొంత అయోమయం, భయం, సందేహాలు నెలకొని ఉంటున్నాయి. తొలి దశలో గుర్తిస్తే ఈ వ్యాధిని చికిత్సతో లొంగదీయవచ్చు. కేన్సర్ సోకిన అవయాన్ని బట్టి లక్షణాలు మారతాయి. అన్ని రకాల కేన్సర్‌లలో సాధారణ లక్షణాలన్నీ ఒకే తీరులో ఉంటాయి. అవి.. తీవ్రమైన అలసట, జ్వరం, అకారణంగా బరువు.. రోగనిరోధక శక్తి.. ఆకలి తగ్గడం, వాంతులు, విరోచనాలు, రక్తహీనత.

**కేన్సర్‌ను ముందుగానే కనిపెట్టవచ్చా?** లేదు. కేన్సర్ సోకిన అవయవాన్ని బట్టి బయప్సీ, ఎఫ్ఎన్ఎ టెస్ట్ బ్లడ్ మార్కర్స్, ఎక్స్ రే, సిటిస్కాన్.. ఇలా పరీక్షలు ఉంటాయి. సర్వికల్ కేన్సర్‌ను పాప్ స్మియర్‌పరీక్ష ద్వారా ముందుగానే గుర్తించే వీలుంది.

**కేన్సర్ టీకా ..** గర్భాశయ ముఖద్వార కేన్సర్ సోకకుండా మాత్రం టీకా అందుబాటులో ఉంది. 9 ఏళ్ల వయసు నుంచి పెళ్లీడు వచ్చేవరకూ ఉన్న (లైంగిక జీవితం ప్రారంభానికి ముందు) అమ్మాయిలు ఈ టీకా వేయించుకోవాలి.


**కేన్సర్ నివారణ మన చేతుల్లో....** సర్వికల్ కేన్సర్ మినహా మరే ఇతర కేన్సర్‌లకు కచ్చితమైన కారణం తెలియదు కాబట్టి నివారణ మన చేతుల్లో లేనట్లే! అయితే పీచు పదార్థాలు ఉంటే పదార్థాలు ఉండే ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, కాలుష్యం, రసాయనాలు, ధూమపానం, మద్యపానా లకు దూరంగా ఉండడం, ఇన్‌ఫెక్షన్లు సోకకుండా చూసుకోవడం ద్వారా కొంత మేరకు రక్షణ పొందవచ్చు.

**కేన్సర్ వంశపారంపర్యమా?** మిగతా కేన్సర్‌లకంటే రొమ్ము కేన్సర్ రక్త సంబంధీకుల్లో ఉంటే, సంక్రమించే అవకాశాలు ఎక్కువ పరీక్షల ద్వారా ఈ కేన్సర్ వచ్చే ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టవచ్చు అయితే వంశంలో రొమ్ము కేన్సర్ చరిత్ర లేకపోయినా, మహిళలకు సోకుతోంది కాబట్టి ప్రతి మహిళా 20 ఏళ్ల వయసు మొదలుకుని అప్రమత్తంగా వ్యవహరించాలి. రుతుక్రమం మొదలైన ఏడో రోజు వేళ్లతో గడ్డల కోసం రొమ్ములను పరీక్షించుకోవాలి. 30 లేదా 40 ఏళ్ల వయసు నుంచి మమోగ్రామ్ ఏడాదికోసారి చేయించుకుంటే రొమ్ము కేన్సర్‌ను ముందే కనిపెట్టవచ్చు.

**కేన్సర్‌పై జయోపజయాలు! ....** కేన్సర్ కణం ఒక్కొక్కరిలో ఒక్కోలా ప్రవర్తిసుంది. కేన్సర్‌ను కనుగొన్న దశ, కేన్సర్ గడ్డ స్వభావం, దశ, అది ఒక చోటకే పరిమితమైంది? వేరే చోటికి పాకిందా? అనే అంశాల మీద చికిత్స ఫలితం ఆధారపడి ఉంటుంది. సర్జరీ, మందులు, థెరపీలు కూడా ఇవే అంశాల మీద ఆధారపడి ఉంటాయి. గ్రేడింగ్ కూడా కీలకమే!

**కేన్సర్ చికిత్స..** కేన్సర్ చికిత్సలో దుష్ప్రభావాల తీవ్రత పూర్వంతో పోల్చుకుంటే తగ్గింది. వైద్య సలహాలు పాటించడం, అన్ని సదు పాయాలూ ఉన్న అనుభవజ్ఞులైన వైద్యులను కలవడం, మనోధైర్యం పెంపొందించుకోవడం, యోగా, ధ్యానం సాధన చేయడం లాంటి నియమాలు అనుసరించాలి. అలాగే ఎటువంటి పత్యం పాటించకుండా పౌష్టికాహారం తీసుకోవాలి. కీమో థెరపీ, రేడియో థెరపీలతో పాటు ల్యాప్రోస్కోపిక్ పద్ధతిలో చేసే కీ హోల్ సర్జరీలు కూడా కేన్సర్ చికిత్సలో అనుసరిస్తున్నారు. సర్జరీ కీమో, రేడియేషన్ తర్వాత కూడా క్రమం తప్పకుండా చెకప్స్‌కు వెళ్తూ, పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. అలా జాగ్రత్తలు పాటిస్తూ చికిత్స తర్వాత మొదటి ఐదేళ్లలో కేన్సర్ తిరగబెట్టకపోతే భవిష్యతుత్తలో మరోసారి కేన్సర్ వచ్చే ప్రమాదం తక్కువ. అయినప్పటికీ ఇరవై ఏళ్ల విరామంతో కేన్సర్ తిరగబెట్టిన సందర్భాలూ ఉన్నాయి కాబట్టి కేన్సర్ అదుపులో ఉంది అనుకోవాలి. అంతేగానీ కేన్సర్ మీద విజయం సాధించాం అనుకోకూడదు. ❑

# తీవ్ర భావం



'అమ్మ దర్శనం పొందలేదని తీవ్రంగా బాధపడుతున్నాను. ఆ దారుణ వ్యధ మెలిపెట్టి తడిబట్టను పిండేట్లు నా హృదయాన్ని పిండివేయ సాగింది. ఈ జన్మలో నాకు ఆమె సాక్షాత్కార భాగ్యం లభించదేమో అన్న ఘోర అశాంతీ, భయమూ నన్ను క్రమ్ముకొన్నాయి. వియోగతాపం దుర్భరమైంది. ఎందుకు ఈ బ్రతుకు అనిపించింది. హఠాత్తుగా నా దృష్టి గుళ్లోని ఖడ్గం మీద పడింది. జీవితం అంతంచేసుకో నిశ్చయించుకొని, పిచ్చివాడిలా అక్కడకు పరుగెత్తి ఖడ్గం పుచ్చుకొన్నాను. అకస్మాత్తుగా అమ్మ అద్భుత దర్శనం కలిగింది'. కాళికాదేవి భక్తుడైన రామకృష్ణ పరమహంస మాటలు ఇవి. భోధి ధర్మ గోడవైపు ముఖంపెట్టి మూట్లాడేవాడు. ఒకసారి ఆయన మాటలు వినదలచి ఒక వ్యక్తి వచ్చాడు. బోధిధర్మ అతనితోకూడా అలాగే గోడవైపుకు చూస్తూ పన్నెండు గంటలు మాట్లాడాడు. అంత మధురమైన బోధను వినిన ఆ వ్యక్తికి బోధి ధర్మ ముఖారవిందాన్ని చూడాలనిపించింది. కానీ బోధి ధర్మ అంత సులభంగా ఉత్తుత్తి మాటలకు లొంగేవాడుకాదని గ్రహించి తన ఒక చేతిని నరికి బోధి ధర్మముం ఉకువేసి, గురువుగారూ! మీరు ఇటువైపు, నా వైపు తిరిగి మీ ముఖాన్ని చూపకపోతే నా తలను నరికి వేసుకొంటాను అన్నాడు. అప్పుడు బోధిధర్మ, వద్దు, నీవు చేసిందే చాలు శ్రద్ధను తెలుపటానికి అంటూ అతనివైపు తిరిగి అతనితో సంభాషించి అతని సందేహాలను తీర్చాడు ఆ వ్యక్తికున్న తీవ్ర జిజ్ఞాసను తెలుపుతుంది ఈ సంఘటన. ఆంగ్లేయులు కుమర్‌సింగ్ వెంటబడ్డారు. కుమర్‌సింగ్ గంగానది వరకు సాగివెళ్లాడు. ఈ జాతీయ వీరుడు నదీ మధ్యములో ఉండగా శత్రువులు ఆ వృద్ధుడు దానిని కూడా లక్ష్యపెట్టలేదు. మణికట్టు వేలాడుతూ అడ్డంగా ఉండేసరికి రెండవ చేత కత్తి ధరించి మోచేతి వరకు తెగనరికి 'అమ్మా, గంగా భవానీ' నీ ప్రియసుతుని ఈ ఆఖరి కానుకను స్వీకరించు, అంటూ నదిలో వదిలాడు. ఇది కుమర్ సింగ్ తీవ్రదేవ భక్తిని సూచిస్తుంది. ధైర్యాన్ని, సహనాన్ని సూచిస్తుంది.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం

# ఇందులో పోషకాలు.. మెండు



పుట్టగొడుగుల్లో కెలోరీలు, పిండి, కొవ్వు పదార్థాలు తక్కువ. ఇందులో పీచు పదార్థాం ఎక్కువగా ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్ స్థాయులు అదుపులో ఉంచి గుండెనిఆరోగ్యంగా ఉంచు తాయి. బరువు తాగ్గాలనుకునే వారు వీటిని తినడం మంచిది.

- మష్రూమ్స్‌లో విటమిన్- సి అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని హాని కలిగించే ఫ్రీ రాడి కల్స్‌ను తొలగించడంలో సహాయ పడుతుంది. వీటిని తినడం వల్ల మధుమేహం మచ్చే ముప్పు తక్కువగా ఉంటుంది.
- పొటాషియం, మెగ్నీయం ఖనిజాలు పుట్టగొడుగుల్లో ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తపోటును క్రమబద్ధీ కరించి, ఎముకలు బలంగా మారడానికి ఉపయోగపడతాయి.
- ఇందులో సెలీనియం సమృద్ధిగా ఉండడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది. అంతేకాకుండా ఇది థైరాయిడ్ గ్రంథి పని తీరునూ మెరుగుపరు స్తుంది.
- పుట్ట గొడుగుల్లోని కాపర్ ఎర్ర రక్తకణాలు పెరగడానికి తోడ్పడుతుంది. రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చూస్తుంది. ❑

# అల్లంతో ముంజేతుల మెరుపు



వేళ్లకు ఉంగరాలు, నఖ సౌందర్యానికి రంగులు వేసినంత మాత్రాన చేతికి అందం రాదు. ముంజేనతులు మెరుపులీనితేనే. మిగతావన్నీ మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వంటింటి పదార్థాలతోనే ముంజేతులను తళుక్కుమనేలా చేసుకోవచ్చంటున్నారు చర్మసౌందర్య నిపుణులు.

**విటమిన్ ఈ....** చర్మంపై పేరుకొన్న మృత కణాలను తొలగించడానికి విటమిన్ ఈ మసాజ్ మంచి ప్రయోజనాన్నిస్తుంది. రెండు చెంచాల బ్రౌన్ షుగర్‌కు అయిదారు చుక్కల విటమిన్ ఈ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని రాసి 2,3 నిమిషాలు స్క్రబ్ చేసికడిగితే చాలు. చర్మం కాంతులీనుతుంది.

**చక్కెరతో....** చెంచా చొప్పున కొబ్బరినూనె, తేనె కలిపిన మిశ్రమానికి పావ కప్పు చొప్పున చక్కెర, సీసాల్ట్, అయిదారు చుక్కల నిమ్మరంస వేయాలి. మరోసారి బాగా కలిపి ఈ మిశ్రమాన్ని ముంజేతులకు రాసి మూడునాలుగు నిమిషాల తర్వాత శుభ్రం చేయాలి. పొడారి, నల్లబడిన చర్మం మృదువుగా, మెరిసేలా మారుతుంది.

**కాఫీపొడితో...** చర్మాన్ని పూర్వపుస్థితికి తీసుకొచ్చి మెరిసేలా కాఫీపొడి చేయగలదు. మూడు చెంచాల కాఫీ పొడి, రెండు చెంచాల కొబ్బరినూనె, చెంచా చక్కెర కలిపిన మిశ్రమాన్ని ముంజేతులకు రాసి మృదువుగా రుద్దాలి. ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో కడిగితేచాలు. చేతుల చర్మంపై చేరే మురికిని ఎప్పటికప్పుడు తొలగించకపోతే ముంజేతులు, వేళ్ల కణుపుల వద్ద నలుపు దనంతోపాటు పొడిబారినట్లు మారుతుంది. ఈ మురికిని స్క్రబ్బింగ్‌తో పోగొట్టొచ్చు. దీని కోసం.. కప్పుఎప్సమ్ సాల్ట్‌లో కప్పు ఆలివ్ లేదా గ్రేప్ సీడ్ ఆయిల్‌నుకలిపిన మిశ్రమాన్ని ముంజేతులకు రాసి రెండుమూడు నిమిషాలు మృదువుగా స్క్రబ్ చేసి కడిగితేచాలు. చర్మమంతా మృదువుగా, మెరుపులీనుతుంది.

**అల్లంతో......** 100 గ్రాముల అల్లంను చెంచా కొబ్బరినూనె కలిపిన పావుకప్పు నీటిలో వేసి బాగా మరిగించి చల్లార్చి వడకట్టాలి. నీటిలో నానబెట్టి మిక్సీలో వేసిన 3.4 బాదం పప్పుల మిశ్రమాన్ని ముందుగా వడకట్టి ఉంచిన అల్లం నీటికి కలపాలి. ఇందులో చెంచా చెక్కరవేసి ముంజేతులకు రాసి స్క్రబ్ చేసి ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే చాలు చర్మం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది. ❑

# నకిలీ పన్ను బిల్లులతో జగ్గయ్యపేట మున్సిపాల్టీకి టోపీ

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో పన్ను వసూళ్ళ అవినీతి అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయి. గత సంవత్సరం ఈవ్యవహారంలో కీలక పాత్ర పోషించిన అనిల్ అనే బిల్‌కలెక్టర్‌ను అధికారులు సస్పెండ్‌చేశారు. అయితే రాజేంద్రప్రసాదు, బాజీ అను వారు తమ ఇంటి పన్నులను గత ఏడాది చెల్లించామని, ఇప్పుడు కంప్యూటర్‌లో చెల్లించివున్న పన్నులు కూడా ఎరియర్స్‌గా మిగివుండటంపట్ల ఆశ్చర్యపోయారు. ఈమేరకు అధికారులకు ఫిర్యాదుచేశారు. దీంతో తమ వద్ద గల బిల్లులను కార్యాలయంలోని బిల్స్‌ను పరిశీలించగా సదరు అనిల్ కుమార్ నకిలీ బిల్ బుక్స్ ద్వారా వసూలుచేసి దాదాపు రూ.1.20 లక్షలు కాజేసినట్లు అధికారులు గుర్తించారు. ఇంకా గుర్తించనివి ఇప్పటికి వస్తుండటంతో ఈఅవినీతి దాదాపు రూ.5 లక్షల వరకు జరిగివుండవచ్చునని భావిస్తున్నారు. ఈవిషయమై మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రను ప్రభాతవార్త ప్రశ్నించగా గత ఏడాది మే నెలలో అనిల్ అనే బిల్‌కలెక్టర్ అవినీతికి పాల్పడినట్లు గుర్తించి అతడ్ని అధికారులు సస్పెండ్ చేశారన్నారు. ఈఅవినీతిపై మున్సిపల్ ఉన్నతాధికారులు గుడివాడ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించారని వీటిపై దర్యాప్తు జరుగుతుందని వివరించారు. దేవాలయాల నిర్వహణలో అంతులేని అవినీతి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో హిందూ దేవాలయాల నిర్వహణలో ప్రభుత్వ యంత్రాంగం, అర్చకుల కారణంగా అంతులేని అవినీతి జరుగుతుందంటూ, సమగ్ర విచారణ జరిపించాలని ఇరువురు వ్యక్తులు దేవాదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదుచేశారు. జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లోగల స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో అర్చకులు విశేష పూజల పేరుతో భక్తుల నుండి డబ్బు వసూలుచేసి, రసీదు ఇవ్వకుండా స్వలాభానికి పాల్పడుతున్నారని, ఆలయంలో నిర్వహించాల్సిన మహార్నివేదనలు ఆలయ ఆదాయానికి గండి కొడుతున్నారని జి రామారావు అనే వ్యక్తి ఉన్నతాధికారులు అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే జి మణికంఠ అనే మరొక ఫిర్యాదిదారు మండలంలోని తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో కూడా ప్రత్యేక పూజలు, హోమాలు అంటూ వ్యక్తిగతంగా డబ్బులు వసూలుచేస్తున్నారని లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్‌కు ఫిర్యాదుచేశారు. లక్షలాది రూపాయల భక్తుల సొమ్ము దేవాలయశాఖ నిబంధనలకు విరుద్ధంగా దారిమళ్ళుతుందని విచారణ జరిపించి వాస్తవాలు ప్రకటించాలని, దోషులుగా నిర్ధారణ అయితే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు.

## ఆర్ఐఎన్ఎల్, ఎఫ్ఎస్ఎన్ఎల్ ఉద్యోగుల వేతన సవరణ ఒప్పందం అమలు చేయాలి

### కేంద్ర స్టీల్ శాఖ మంత్రిని కోరిన ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ఆర్ఐఎన్ఎల్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్) ఎఫ్ఎస్ఎన్ఎల్ (ఫెర్రోస్క్రాప్‌నిగమ్ లిమిటెడ్) ఉద్యోగుల వేతన సవరణ ఒప్పందం అమలు చేయాలని కోరుతూ రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి కేంద్ర స్టీల్, పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు లేఖ రాశారు. విజయసాయిరెడ్డి లేఖపై స్పందించిన మంత్రి డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మార్గదర్శకాలు, కంపెనీ స్థోమత, ఆర్థిక స్థిరత్వం దృష్ట్యా ఆర్ఐఎన్ఎల్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల వేతన సవరణ సాధ్యం కాలేదని వెల్లడించారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఎంపీకి రాసిన ప్రత్యుత్తరంలో వేతన సవరణ ఒప్పందంపై సాధ్యాసాధ్యాలను వివరించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ 2017 నవంబర్ 24న విడుదల చేసిన మార్గదర్శకాలు ప్రకారం సీపీఎస్ఈ (సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్)ల్లో నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల సవరించిన వేతనాలు ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు, ఆఫీసర్లు, నాన్ యూనియనైజ్డ్ సూపర్ వైజర్ల వేతనాలకు మించకుండా ఉండాలని అన్నారు. ఎఫ్ఎస్ఎన్ఎల్ ఉద్యోగుల వేతన సవరణ అంశం ప్రస్తుతం స్టీల్ మంత్రిత్వ శాఖ పరిశీలనలో ఉందని మంత్రి చెప్పారు. ఎఫ్ఎస్ఎన్ఎల్ సంస్థ వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ దశలో ఉందని, ఈ ప్రక్రియ ప్రస్తుతం చివరి అంకంలో ఉందని మంత్రి పేర్కొన్నారు.

సీపీఎస్ఈల పెట్టుబడుల ఉపసంహారణకు సంబందించి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ డిఐపీఏఎం (డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ పబ్లిక్ అసెట్ మేనేజ్మెంట్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తోందని మంత్రి తెలిపారు.

# సాంఘిక చిత్రాలలోనూ సవ్యసాచి విశ్వనాథ్

# 'కళాతపస్వి'కి నివాళి

**తడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** కళాతపస్వి కాశీనాథుని విశ్వనాథ్ కేవలం సంగీత, సాహిత్య, కళాచిత్రాల దర్శకుడు మాత్రమే కాదు. ఆరంభం నుంచి ఆయన ఎన్నో సంచలన సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చిన తెలుగు చిత్రాల దర్శకుడు కూడా. దురదృష్టవశాత్తు వయోభారంతో మృతిచెందిన కె.విశ్వనాథ్‌ను మీడియా వారు కేవలం సంగీత చిత్రాల దర్శకుడుగానే ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. ఆయన మరణానికి ముందు సైతం ఇటువంటి ప్రచారమే జరిగింది. ఈ వెల్లువలో అత్యంత ప్రజాదరణ పొందిన, సమాజానికి ఉపయోగపడిన ఎన్నో సాంఘిక చిత్రాల గురించి సమాచారం మరుగున పడిపోతోంది. విశ్వనాథ్ నిజంగా సకల కళా వల్లభుడు. సిరిసిరిమువ్వ నుంచి సీతామాలక్ష్మి, శంకరాభరణం, శుభలేఖ, సాగరసంగమం, స్వాతిముత్యం, సిరివెన్నెల, స్వయంకృషి, శృతిలయలు, స్వర్ణకమలం, శుభసంకల్పం, సూత్రధారులు, ఆపద్బాంధవుడు.. ఇలాంటి చిత్రాలు నిర్మించడంతో కళాతపస్విగా ఆయన ప్రపంచంలోని తెలుగువారందరికీ దగ్గరయ్యారు. సాంప్రదాయ సంగీతం విలువలు కాపాడిన ఈ చిత్రాలతో తెలుగు చలనచిత్ర రంగంలో ముందు వరుసలో ఉన్న ముఖ్యమైన దర్శకులలో ఒకడిగా పేరు సంపాదించారు. అయితే ఈ చిత్రాలు కాకుండా విశ్వనాథుని సినీ ప్రయాణంలో మరికొన్ని ఆణిముత్యాలు ఉన్నాయి. అందులో అగ్ర కథానాయకులు కూడా నటించారు. అప్పట్లో తెలుగు సినీ కళామతల్లికి అపురూప సేవలు అందించిన ఎంతోమంది నిర్మాతలు విశ్వనాథుని దర్శకత్వంలో ఘనవిజయాలు సాధించిన సాంఘిక చిత్రాలు నిర్మించారు. సిరిసిరిమువ్వకు ముందు తెలుగు చిత్రరంగంలో నాలుగు స్తంభాలుగా విస్తృత ప్రచారం పొందిన అగ్రశ్రేణి నాయకులు ఎన్‌టిఆర్, ఎఎన్ఆర్, శోభన్‌బాబు, కృష్ణలు కూడా విశ్వనాథ్ దర్శకత్వంలో నటించిన వారే. కళాతపస్వి తొలిచిత్రం ఆత్మగౌరవంలో అక్కినేని హీరో. కారణమైతే తెలియదు గాని ఈ చిత్రం తర్వాత రెండు దశాబ్దాలకు పైగా ఈ కాంబినేషన్‌లో మరే చిత్రమూ రాలేదు. 1989లో సూత్రధారులు విశ్వనాథ్ దర్శకత్వంలో అక్కినేని నటించిన సినిమా. అటు ఆత్మగౌరవం కానీ, ఇటు సూత్రధారులు కానీ మరిచిపోలేని కళాఖండాలే. ఇక ఎన్‌టిఆర్, కె.విశ్వనాథ్ కాంబినేషన్‌లో కలిసొచ్చిన అదృష్టం, నిండు హృదయాలు, చిన్ననాటి స్నేహితులు చిత్రాలు రూపుదిద్దుకున్నాయి. జయాపజయాలు పక్కనపెడితే ఈ మూడు సాంఘిక చిత్రాలు కూడా ఇప్పటికీ చిన్న టివి తెరలపై ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి.

గోల్డెన్ కాంబినేషన్ శోభన్, విశ్వనాథ్‌లది

తెలుగు చలనచిత్ర చరిత్రలో అత్యంత విజయవంతమైన హీరో, డైరెక్టర్ల జంటలు ఎన్నో ఉన్నాయి. అందులో అందాల నటుడు శోభన్‌బాబు, కళాత్మక దర్శకుడు కె.విశ్వనాథ్‌లది కూడా ఒకటే. కేవలం బాక్సాఫీస్ విజయాలే కాకుండా పలు అవార్డులు సాధించిన చిత్రాలు ఇందులో ఉన్నాయి. అంతేకాదు హ్యాట్రిక్ బంగారు నంది అవార్డులు వీరిద్దరి చిత్రాలకు వరుస సంవత్సరాలలో రావడం ఒక చరిత్ర. 1971లో చెల్లెలి కాపురం, 1972లో కాలం మారింది, 1973లో శారద సినిమాలకు అరుదైన రికార్డు. వరుసగా వచ్చిన ఈ మూడు చిత్రాలతో పాటు 1975లో వచ్చిన జీవనజ్యోతి కూడా బంగారునంది కైవసం చేసుకుంది. విభిన్న తరహా చిత్రాలు చేసిన దర్శకుడు. కుటుంబ కథా చిత్రాలలో మెరిసిన హీరోలు కలిసి నాలుగు బంగారు నంది అవార్డులు అందుకున్న ఘనత సాధించారు. పైన చెప్పిన ఈ నాలుగు చిత్రాలు నందులే కాదు... నిర్మాతలకు ఆనందాన్ని, ధనాన్ని తీసుకొచ్చాయి. జీవనజ్యోతి ఆల్‌టైమ్ బ్లాక్‌బస్టర్ హిట్ కాగా, శారద సూపర్ డూపర్‌హిట్ అయ్యింది. కాలం మారింది సూపర్‌హిట్‌ను సొంతం చేసుకుంటే, చెల్లెలి కాపురం హిట్ చిత్రంగా నిలిచింది. ఇంత గొప్ప కాంబినేషన్ మరెంతో గొప్ప సినిమాలను అందించినా మీడియా అంతంతమాత్రమే పట్టించుకోవడం అత్యంత విచారకరమైన విషయంగా ఒక తరం ప్రేక్షకులు అంటూనే ఉన్నారు.

శోభన్‌బాబుతో ఈ నాలుగు చిత్రాలు కాకుండా ఆయన కథానాయకునిగా నటించిన ప్రేమబంధం, జీవిత నౌక, కాలాంతకులు కూడా ఉన్నాయి. వసూళ్ల పరంగా యావరేజ్ స్థాయిలో ఈ మూడు నిలిచాయి. ఇవి కాకుండా ఎన్‌టిఆర్‌తో పాటు మరో హీరోగా శోభన్ నటించిన చిన్ననాటి స్నేహితులు, నిండు హృదయాలు, శోభన్ గెస్ట్‌రోల్ పోషించిన ప్రైవేటు మాస్టారు కూడా ఈ కాంబినేషన్‌లో కలుపుకుంటే మొత్తం 10 చిత్రాలు విశ్వనాథ్, శోభన్‌ల కాంబినేషన్‌లో వచ్చాయి. అంటే విశ్వనాథ్ దర్శకత్వంలో అత్యధిక చిత్రాలలో



నటించిన ఘనత శోభన్‌బాబు సొంతం చేసుకున్నారు. మరెందరో హీరోలు కృష్ణ, విశ్వనాథ్‌ల కాంబినేషన్ లోనూ కొన్ని చిత్రాలు వచ్చాయి. ఒక యాక్షన్ చిత్రాల హీరో, ఒక కళాత్మక దర్శకుడితో సినిమాలు తీశారని ఎవరూ నమ్మకపోవచ్చు. అది కూడా సుమారు 400 సినిమాలలో నటించిన హీరో ఒకే ఒక్క చిత్రంలో విలన్‌గా నటించడం అది విశ్వనాథ్ డైరెక్షన్‌లో వచ్చిన ప్రైవేట్ మాస్టారు కావడం ఇక్కడ కొసమెరుపు. ఈ చిత్రంతో పాటు ఉండమ్మా బొట్టు పెడతా, నేరము శిక్ష వంటి హిట్ చిత్రాలు ఈ కాంబినేషన్‌లో ఉన్నాయి. కృష్ణంరాజుతోనూ విశ్వనాథ్ అల్లుడు పట్టిన భరతం సినిమా నిర్మించారు. వాస్తవానికి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన శంకరాభరణంలో శంకరశాస్త్రి పాత్రకు మొదట అనుకున్న పేరు కృష్ణంరాజు. అనంతరం జెవి సోమరాజులును ఆ పాత్ర వరించి ఆయనకు తిరుగులేని పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టింది. చంద్రమోహన్, మురళీమోహన్ తదితర ద్వితీయ శ్రేణి హీరోలు కూడా విశ్వనాథ్ దర్శకత్వంలో నటించి ఉన్నారు. అయితే చంద్రమోహన్ నటించిన పలు చిత్రాలు సంగీత ప్రధానమైనవే. 1980వ దశకం నుంచి స్టార్లు.. మెగాస్టార్లు కూడా విశ్వనాథ్ దర్శకత్వంలో కళాత్మక సినిమాల్లో నటించి పేరు సంపాదించారు. వారిలో ఎప్పటికీ విశ్వనాథ్‌పై అపార గౌరవ మర్యాదలు చూపించే మెగాస్టార్ చిరంజీవి కూడా ఒకరు. శుభలేఖ, స్వయంకృషి, ఆపద్బాంధవుడు సినిమాలు చిరంజీవికి పేరుతో పాటు నందులను కూడా ఇంటికి తీసుకొచ్చాయి. ఇక నందమూరి బాలకృష్ణ విశ్వనాథ్ దర్శకత్వంలో ఒక చిత్రంలో నటించారు. 1984లో బాలకృష్ణ హీరోగా మారిన సమయాన జననీ జన్మభూమి అనే చిత్రం వీరి కాంబినేషన్‌లో వచ్చింది. ఆ సినిమా గ్రామాల అభివృద్ధికి పాటుబడే యువకుని ఇతివృత్తం. దాదాపు ఇదే కథతో 2015లో అంటే మూడు దశాబ్దాల తర్వాత మహేష్‌బాబు హీరోగా శ్రీమంతుడు చిత్రం రూపుదిద్దుకుంది. వెంకటేష్, విశ్వనాథ్ కాంబినేషన్‌లో వచ్చిన స్వర్ణకమలం కళాత్మకం. చిన్నబ్బాయి కూడా వీరి కాంబినేషన్‌లో వచ్చినదే. ఒక్క నాగార్జునతో తప్ప మిగిలిన అగ్రహీరోలందరితోనూ విశ్వనాథ్ సాంఘిక చిత్రాలు నిర్మించారు. తమిళ, తెలుగు.. ఆ మాటకొస్తే విశ్వనటుడు కమలహాసన్ విశ్వనాథ్ చిత్రాలతోనే మరింత గుర్తింపు పొందారు. సాగరసంగమం, స్వాతిముత్యం, శుభసంకల్పం ఒక ఉదాహరణ మాత్రమే. మళయాళ అగ్రనటుడు మమ్ముట్టి తెలుగులో స్వాతికిరణం చేశారు. పరభాషా నటుడు సర్వదమన్ బెనర్జీ సిరివెన్నెల చేశారు. రంగస్థల నటుడు జెవి సోమయాజులు శంకరాభరణంతో అజరామర కీర్తిని ఆర్జించారు. పోలీసుపాత్రలకే పరిమితమైన రాజశేఖర్ శృతిలయలు వంటి సామాజిక స్పృహతో కూడిన పాత్రలో నటించారు. వీటితో పాటు మరికొన్ని సామాజిక విప్లవ కథలతో విశ్వనాథ్ తెలుగు చలన చిత్రసీమను అలరించారు.

## ఆంధ్రప్రదేశ్‌లో భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించేందుకే

# జగనన్న శాశ్వత భూరక్ష పథకం

### జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



వత్సవాయిలో న్యూహోప్ మినిస్ట్రీస్ ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉదయభాను.

**జగ్గయ్యపేటపెనుగంచిప్రోలువత్సవాయి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూవివాదాలను శాశ్వతంగా పరిష్కరించేందుకు జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం ద్వారా భూముల రీ సర్వే జరుగుతుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు మండలం ముండ్లపాడు గ్రామంలో శుక్రవారం భూముల రీ సర్వే కార్యక్రమాన్ని ఉదయభాను ప్రారంభించారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను, వారి అవసరాలు గురించి ఆదుకునే కార్యక్రమాలను చేపట్టటంలో జగన్మోహనరెడ్డి వంటి సిఎం మరొకరు ఉండరంటూ కొనియాడారు.

**వత్సవాయి జెడ్‌పి హైస్కూలులో న్యూహోప్ మినిస్ట్రీస్ ఉచిత వైద్యశిబిరం** మండల కేంద్రమైన వత్సవాయి జెడ్‌పి హైస్కూలులో శుక్రవారం న్యూహోప్ మినిస్ట్రీస్-చిల్లకల్లు సంస్థ అధ్యక్షులు, రెవరెండ్ పాపాబత్తిని ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి, దంత మెగా వైద్యశిబిరాన్ని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ప్రారంభించారు. అమెరికన్ డాక్టర్లచే గుంటూరు శంకర నేత్రాలయం, ఖమ్మం మమత మల్టీ స్పెషాల్టీ హాస్పటల్ వైద్య బృందం సహకారంతో పేదలకు సేవలు అందించే సంకల్పంతో ఈకార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు ప్రభుదాస్ వెల్లడించారు. గత 20 సంవత్సరాలుగా ఆధునిక వైద్య పరికరాలతో ఈసేవలు కొనసాగిస్తున్నట్లు ప్రభుదాసు తెలిపారు. ఈసందర్భంగా ఉదయబాను ప్రభుదాసు సేవలను కొనియాడుతూ చుట్టుప్రక్కలగల మరిన్ని గ్రామాలకు సేవలను విస్తరింపజేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రుత ప్రభుదాసు, సర్పంచ్ భూక్యా సీతమ్మ, జెడ్‌పిటిసి యేసుపోగు దేవమని, మండల వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు గాదెల రామారావు, పిఏసిఎస్ అధ్యక్షులు రంగిశెట్టి ముత్తయ్య, నాయకులు యేసుపోగు శ్రీనివాసు, భూక్యా రాజా, కొలికపోగు వెంకటేశ్వర్లు, చింతల ఏడుకొండలు, పండుగ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల జగన్‌ను సాగనంపుదాం

## సిఎం బినామీలే మద్యం వ్యాపారులు రాయలసీమ ద్రోహి సిఎం వైఎస్ జగన్

### బహిరంగ సభలో జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**బంగారుపాళ్యం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** రాయలసీమలో పుట్టిన ద్రోహి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. యువగళం పాదయాత్ర 8వ రోజు చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని మొగిలి గ్రామం నుండి నారా లోకేష్ ప్రారంభించారు. సాయంత్రం బంగారుపాళ్యం నాలుగు రోడ్ల కూడళ్ళ వద్ద ప్రజలను ఉద్దేశించి నారా లోకేష్ మాట్లాడారు. రాయలసీమలో రాయలసీమ ద్రోహిగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొన్నారని ఆరోపించారు. సీమ జిల్లాలకు అవసరమైన సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణంలో సిఎం వైఎస్ జగన్ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. అలాగే వెనుకబడ్డ రాయలసీమ జిల్లాల యువతకు ఉపాధి కల్పనలోను సిఎం వైఎస్ జగన్ వెనుకంజలో వున్నారని, చిత్తూరు జిల్లాలో ఉపాధి కల్పిస్తున్న అమర్‌రాజా ఫ్యాక్టరీ ఇతర రాష్ట్రాలకు వెళ్ళడానికి సిఎం వైఎస్ జగనే కారణమన్నారు. మద్యపాన నిషేధిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన సిఎం వైఎస్ జగన్ మద్యం ధరలను మరింతగా పెంచారని ఆయన పేర్కొన్నారు. మద్యం తయారీ, అమ్మకాలు సిఎం వైఎస్ జగన్ బినామీలే వ్యాపారం చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల హామీల్లో పెన్షన్ 3 వేల రూపాయలకు పెంచుతామని చెప్పిన సిఎం వైఎస్ జగన్ ఆపై పెంచుతూ వెళ్తానని అపద్దం ఆడారన్నారు. మన రాష్ట్రం గంజాయి వ్యాపారం, కల్తీ మద్యం, మహిళలపై దాడులు, అప్పులు చేయడంతో అగ్రస్థానంలో వుందని ఇందుకు సిఎం వైఎస్ జగన్ పాలనే నిదర్శనమన్నారు. 45 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేస్తామని చెప్పిన సిఎం వైఎస్ జగన్ అధికారం చేపట్టాక అమలు చేయలేదన్నారు. పులివెందులలో తన బాబాయ్



వివేకానందరెడ్డిని హత్య చేసింది ఎవరో సిఎం వైఎస్ జగన్‌కు తెలుసునని, వారిని కాపాడటానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు. తల్లి, చెల్లిలను రాష్ట్రం నుండి గెంటివేశారని, ప్రజలను నిత్యం వేధిస్తున్నట్లు నారా లోకేష్ పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్, ప్రత్యేక హోదా, మద్యపాన నిషేధం, కడప ఉక్కు కర్మాగారం ప్రారంభిస్తామని సిఎం వైఎస్ జగన్ అపద్దాలు చెప్పారన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్లుగా ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగుల వద్ద డబ్బులు గుంజుకొన్నారని ఆరోపించారు. జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండగా శ్రీకాంత్‌రెడ్డి ఇసుక దందా, ఆనందరెడ్డి కల్తీ మద్యం వ్యాపారాలు సాగిస్తూ కోట్ల రూపాయలు దండుకొంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నేడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పాలన సాగడం లేదని వైఎస్ రాజారెడ్డి రాజ్యాంగ పాలన సాగుతుందని ఆరోపించారు. పోలీసులు తమకు విరోధులు కారని వారి యొక్క టిఎ, డిఎల కోసం నేను సైతం యువగళం పాదయాత్ర చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తినాని, మండల టిడిపి అధ్యక్షుడు జయప్రకాష్ పలువురు దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడ్డికి గడ్డు పరిస్థితులు.. పశువులు కనుమరుగు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** గడ్డికి గడ్డు పరిస్థితులు ఏర్పడటంతో కాడెద్దులతో కళకళలాడిన రైతుల వాకిళ్లు ప్రస్తుతం పశువులు లేక బోసిపోతున్నాయి. ప్రతీ ఊరిలో 90 శాతం మంది రైతు కుటుంబాల్లోకాడెద్దులు ఉండగా, ప్రస్తుతం 10 శాతం కుటుంబాల్లోనైనా పశువులు కనిపించడం లేదు.పశు గ్రాసం దొరక్క పోగా, వాటి ధరలు భారీగా పెరగడంతో నిర్వహణ భారం పెరిగి తెలంగాణలో పలువురు పశువులను సంతల్లో అమ్ముకుంటున్నారు. కొందరు అయితే కబేళాలకు సైతం తరలిస్తున్నారు. ఖమ్మం, కొత్తగూడెం, నల్లగొండ, చేవెళ్ల, కొత్తగూడెం, వరంగల్, భూర్గంపాడు తదితర ప్రాంతాల్లో పశు గ్రాసం దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎద్దుల పోషణ భారంతో రైతులు వాటిని పోషించ లేక సంతలు, కబేళాలకు తరలిస్తున్నారు. దీంతో గ్రామాల్లో పశు సంపద బాగా తగ్గింది. పాడి పశువులు, దున్నుకానికి పనికొచ్చే ఎడ్లు, దున్నల పోషణ పడిపోయింది. సాగు విస్తీర్ణం పెరగడం, బంజరు భూముల్లో మొక్కల పెంపకం, రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగడం, వర్షాలతో వరి పంట దెబ్బతినడం, వరి కోతలో యంత్రాల వినియోగం తదితర కారణాలతో పశు గ్రాసానికి సమస్యలు తలెత్తుతున్నాయి. పశువుల మేత తీవ్ర సమస్యగా మారడంతో పచ్చిక దొరగక, దూర ప్రాంతాలకు వెళ్లి వేలాది రూపాయలు పెట్టి గ్రాసాన్ని తెచ్చుకునే ఆర్థిక పరిస్థితి లేని పలువురు దిక్కుతోచని స్థితిలో తెగనమ్ముకుంటున్నారు.

**భారంగా పశువుల పెంపకం**

**భారీగా పెరిగిన మేత ధరలు**

**సంతలు, కబేళాలకు జీవాలు**

గడ్డికి గడ్డు పరిస్థితులు ఏర్పడడంతో, పచ్చి గడ్డి, ఎండు గడ్డిదొరక అష్టకష్టాలు పడుతున్నారు. పశు గ్రాసం లేక పాడిరైతులుసైతం విలవిల్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరు అయినకాడికి పశువులను తెగనమ్ముకోవాల్సి వస్తోందని చెబుతున్నారు. పెబ్బేరు, నర్సాపూర్, ఎల్లారెడ్డి, బాన్స్‌వాడ తదితర సంతలకు పశువులను అమ్మకానికి తరలిస్తున్నారు. గ్రాసం సమస్య రోజు రోజుకూ పెరగడంతో వాటి యజమానులు కబేళాలకు తరలిస్తున్నారు. మరో పక్క మేత తక్కువ కావడంతో పాల దిగుబడి కూడా తగ్గుతోంది. పాడి పశువులే పలువురు చిన్న, సన్నకారు రైతులకు జీవనాధారంగా ఉన్నాయి. పాడి పశువులను పోషిస్తే అవి తమ కుటుంబాలకు ఆధారం అవుతున్నాయని భావిస్తున్నారు. దీంతో పశువులకు మేత తగినంత లేకపోవడంతో పాడిరైతులు ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. దీనికి తోడు దాణా ఖర్చులు పెరిగిపోయాయయిన చెబుతున్నారు. ఇదే అదనుగా భావించి పచ్చి గడ్డి, ఎండు గడ్డి వ్యాపారులు వివిధ క్రమాల్లో వాటి ధరలను అమాంతం పెంచివేస్తున్నారు. సాధారణంగా ఒక్కో ఆవుకు పశ్చిమ మేత, ఎండు మేతతోపాటు, అర కిలో తవుడు, కిలో ఫీడ్‌ను కూడా వేస్తారు. పచ్చిగడ్డి, ఎండుగడ్డి దొరకక పోవడంతోపాటు, దాణా ఖర్చు అందుబాటులోలేకుండా పోతున్నాయి. 50 కిలోల తవుడు ధర దాదాపు 1,300 రూపాయలు, బస్తా పిండి ధర 1,000 రూపాయలు, 50 కిలోల జొన్నల ధర 1,300 రూపాయలు ఉండడంతో రైతులకు పశు పోషణపై ఆసక్తి సన్నగిల్లుతోంది. ఒక ట్రాక్టరు ఎండగడ్డి సుమారు 10 వేల రూపాయల వరకూ పలుకుతుండగా, గత్యంతరం లేక అప్పులు చేసి మరీ పాడిరైతులు వరి గడ్డిని కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే వేసవి కాలంలో పశు గ్రాసం సమస్య మరింత తీవ్రతరం అవుతుందని పలువురు ఆందోళన చెందుతున్నారు.

# అదానీ ప్రభావం ఎస్‌బిఐ, ఎల్ఐసిపై స్వల్పమే

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** దేశాన్ని కుదిపేస్తున్న ఆదానీ గ్రూప్ వ్యవహారంపై ఎట్టకేలకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందించింది. ఆదానీనప్రభావం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ), జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)పై స్వల్పమేనని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సెక్రటరీ టీవీ సోమనాథన్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రైవేటు కంపెనీల వ్యక్తిగత సంపద పతనంపై స్పందించలేమన్నారు. ఆయా కంపెనీల బలాలు, బలహీనతల ఆధారంగా సంపద పెరుగుతుంది, తరుగుతుందని చెప్పారు. అయితే ఎస్‌బిఐ, ఎల్ఐసీ విషయంలో మాత్రమే స్పందిస్తానని, ఈ రెండు సంస్థల్లోని ఇన్వెస్టర్లు (పెట్టుబడి పెట్టిన వారు) పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. రిస్క్ పరిమితికి లోబడే ఎస్‌బిఐ, ఎల్ఐసీ సంస్థలు ఆదానీ కంపెనీల్లో పెట్టుబడిపెట్టాయని వెల్లడించారు. ఇది చాలా స్వల్పమని, ఒక కంపెనీ తలరాత ఇతర కంపెనీలపై పెద్దగా ప్రభావం చూపదని వివరించారు. జాతీయ బ్యాంకులు లేదా కంపెనీలకు చెందిన డిపాజిట్లు లేదా పాలసీహోల్డర్లు ఆందోళన చెందడానిక ఎలాంటి కారణం లేదని ఖచ్చితంగా చెప్పగలనని తెలిపారు. కాగా హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణల నేపథ్యంలో ఆదానీ గ్రూప్ స్టాకుల పతనపరంపర శుక్రవారం కూడా కొనసాగింది. ఆదానీ ఎంటర్‌ప్రైజెస్‌తో సహా పలు కంపెనీ షేర్లు ఒడుదుడుకులకు లోనై నష్టాల బాటలో పయనించాయి. ఈ ప్రభావంతో రోజుల వ్యవధిలోనే ఆదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ వ్యాల్యూయేషన్ సగానికి పైగా పతనమైంది. దాదాపు 120 బిలియన్ డాలర్ల దిగజారింది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు 9.8 లక్షల కోట్ల రూపాయలకు సమానం. ఈ పరిణామంతో ప్రభుత్వ రంగ సంస్థ ఎస్‌బిఐ, బీమా సంస్థ ఎల్ఐసీ ఖాతాదారులు, పెట్టుబడిదారులైన పాలసీ దారులను ఆందోళనకు గురి చేస్తోంది. మరోపక్క ఆదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఎస్ఐసీ 4 బిలియన్ డాలర్లు (32,863.82 కోట్ల రూపాయలు), ఎస్‌బిఐలో 2.6 బిలియన్ డాలర్లు (21,364.60 కోట్ల రూపాయలు) చొప్పున పెట్టుబడి పెట్టాయి.

# ప్రభుత్వ జూ. కాలేజీల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి

- 1వ తేదీ నుంచే అమలు
- హాజరు ఆధారంగానే వేతనాలు మంజూరు
- ఆదేశాలిచ్చిన ఇంటర్ విద్య కమిషనర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఫిబ్రవరి 1 నుంచి బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్‌ను అమలు చేయాలని ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యా సంస్థల్లో బయోమెట్రిక్ అటెండెన్స్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని ప్రభుత్వ నిర్ణయం మేరకు ఈ ఆదేశాలను జారీ చేస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్ట్, గెస్ట్, ఎంటీఎస్, పార్ట్‌టైమ్, ఔట్‌సోర్సింగ్ ఫ్యాకల్టీతోపాటు సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్‌ను అమలు చేయాలని ఆదేశాలోలన స్పష్టం చేశారు. ఉదయం వచ్చినపుడు వేసిన పంచింగ్‌కు తిరిగి సాయంత్రం వెళ్లేటప్పుడు వేసే పంచింగ్‌కు మధ్యాహ్నం 6 గంటల సమయం ఉండాలని.. అలా ఉంటేనే ఒక రోజుగా పరిగణిస్తారని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. పంచింగ్‌కు మధ్య 3 గంటల సమయం ఉంటే ఒక పూటగా పరిగణిస్తామని.. 3 గంటల కంటే తక్కువ సమయం ఉంటే.. ఆ రోజు గైర్హాజరుగా పరిగణిస్తామని ఉత్తర్వులో స్పష్టం చేశారు. వీటిని ఫిబ్రవరి 1 నుంచి అమలు చేయాలని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. రాష్ట్రంలోని 408 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోనూ బయోమెట్రిక్ అటెండెన్స్‌ను అమలు చేయాలని ఆదేశాల్లో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1.87 లక్షల మంది ఉన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలోలన రెగ్యులర్ జూనియర్ లెక్చరర్లు సుమారు 750 మంది ఉండగా.. కాంట్రాక్ట్ లెక్చరర్లు 3500 మంది.. గెస్టు ఫ్యాకల్టీ 900 మంది ఉంటారు. వీరు కాకుండా ఎంటీఎస్, ఫార్ట్‌టైమ్ లెక్చరర్లు సుమారు 200 నుంచి 300 వరకు ఉంటారు. బోధనేతర సిబ్బంది సుమారు 1500 మంది వరకు ఉంటారు. వీరందరూ కూడా బయో మెట్రిక్‌న అటెండెన్స్‌ను అమలు చేయాలని.. తద్వారా వారి హాజరు ద్వారా వారికి వేతనాలు.. గౌరవ వేతనాలను లెక్క కట్టడానికి ఉపయోగపడుతుందని ఆదేశాల్లో నవీన్ మిత్తల్ పేర్కొన్నారు.

## నడిరోడ్డుపై ఉపాధ్యాయురాలు హత్య

### అందరు చూస్తుండగానే భార్యను రాడ్‌తో కొట్టి చంపిన భర్త


కరీనా బేగం (ఫైల్)

**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** నడిరోడ్లపై హత్యలు పరిపాటిగా మారాయి. కుటుంబ కలహాలు అయినా.. ఆర్థిక లావాదేవీలైనా చివరకు హత్యలకే దారి తీస్తున్నాయి. నడిరోడ్డుపై అందరు చూస్తుండగానే హత్యలు జరుగుతుండడంతో స్థానికులు భయాం దోళనలకు గురవుతున్నారు. మొన్న కుల్సుంపుర పీఎస్ పరిధిలో.. తాజాగా లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నడిరోడ్డుపై హత్య జరగడం ప్రజలను కలరవపాటుకు గురిచేస్తున్నాయి. ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఓ మహిళను స్కూల్‌కు వెళ్తున్న సమయంలో నడిరోడ్డుపై అడ్డగించిన ఆమె భర్త రాడ్డుతో కొట్టి హత్య చేశాడు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆశంనగర్‌కు చెందిన కరీనా బేగం (26)కు ఏడేళ్ల క్రితం టోలిచౌకి హాకీంపేటకు చెందిన మహమ్మద్ యూసూఫ్‌తో వివాహం జరిగింది. ఈ క్రమంలో వారికి ముగ్గురు సంతానం. అయితే సంవత్సర కాలంగా భార్యభర్తలకు మనస్పర్థలు రావడంతో వేరువేరు ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. భార్య కరీనాబేగం స్థానికంగా లంగర్‌హౌస్‌లోని ఓ ప్రైట్ స్కూల్‌లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. శుక్రవారం ఉదయం కరీనా స్కూల్‌కు వెళ్తున్న సమ యంలో కాపుకాసిన భర్త.. భార్యను అందరు చూస్తుండగానే నడిరోడ్డుపైనే రాడ్డుతో కొట్టాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలపాలైన కరీనా బేగంను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. క్లూస్ టీం సం ఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 'ఎందుకు రావట్లేదు?': మంత్రి కెటిఆర్
## 'పిలిస్తే కదా వచ్చేది' : ఎమ్మెల్యే ఈటల

### అసెంబ్లీలో ఆసక్తికర సన్నివేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3:** తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ముందు ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. బిజెపి ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, రాజాసింగ్ వద్దకు మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రత్యే కంగా వచ్చి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారి మధ్య సంభాషణ జరిగింది. హుజురాబాద్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఎందుకు పాల్గొనలేదని ఈటలను మంత్రి కెటిఆర్ ప్రశ్నించినట్లు తెలిసింది. పిలిస్తే కదా హాజరయ్యేది అంటూ ఆయన సమాధానం ఇచ్చినట్లు సమాచారం. ప్రభుత్వ విధానాలు ప్రజల్లోకి వెళ్లే ప్రాక్టీస్ సరిగా లేదని మంత్రి కెటిఆర్‌కు ఈటల హితవు పలికారు. వారి మధ్య సంభాషణ జరుగుతుండగానే సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అక్కడికి వెళ్లారు. తనను సైతం అధికారిక కార్యక్రమాలకు పిలవడం లేదని ఆయన ప్రస్తావించారు. మళ్లీ ఈటల కలుగజేసుకుని కనీసం కలెక్టర్ నుంచైనా ఆహ్వానం ఉండాలన్నారు. ఆయన వ్యాఖ్యలకు మంత్రి కెటిఆర్ నవ్వి ఊరుకున్నారు. ఆ తర్వాత రాజాసింగ్, కెటిఆర్ మధ్య కూడా సరదా సంభాషణ జరిగింది. కాషాయరంగు చొక్కా వేసుకొచ్చిన రాజాసింగ్‌ను ఉద్దేశించి మాట్లాడారు. రంగు చొక్కా భవిష్యత్‌లో మీరూ వేసుకోవచ్చేమో అని రాజాసింగ్ సరదాగా అన్నారు. మరోవైపు గవర్నర్ సభలో వస్తున్నారంటూ మంత్రిని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అలెర్ట్ చేయగా... ఆయన తన ట్రెజరీ బెంచీల వైపు వెళ్లిపోయారు. కెటిఆర్ కంటే ముందు డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ వచ్చి ఈటలతో ప్రత్యేకంగా మాట్లాడారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ గ్యాంగ్

- భారత్, న్యూజిలాండ్ టి-20 మ్యాచ్‌పై పందెం



క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడ్డ నేరగాళ్ల వద్ద లభించిన నగదు, సెల్‌ఫోన్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి క్రికెట్ బెట్టింగ్ గ్యాంగ్ పట్టుబడింది. అహ్మదాబాద్‌లో బుధవారం భారత్, న్యూజీలాండ్ జట్ల మధ్య జరిగిన టి.20 మ్యాచ్‌ను ఈ ముఠా పందెం కాయగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి ముగ్గురు పందెం రాయుళ్లను కటకటాల్లో నెట్టారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 12 లక్షల ఐదు వేల రూపాయల నగదుతో పాటు నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబం ధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి శుక్రవారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని బర్కత్‌పురాకు చెందిన వికాస్ అగర్వాల్ (40) చిన్నపాటి వా ్యపారి. అయితే తన వ్యాపారం అంతంత మాత్రంగానే సాగుతుండడం, నష్టాలు రావడంతో ఇతను దారితప్పి క్రికెట్ బెట్టింగ్‌కు దిగాడు. ఈ క్రమంలో తనకు పరిచయం వున్న గుజరాత్‌కు చెందిన మహేంద్ర పటేల్ (36), రాజేంద్ర పటేల్ (36)లతో కలిసి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు దిగాడు. ఇందుకోసం రాధే ఎక్స్‌చేంజ్ అనే వెబ్‌ను ఎంచు కున్నాడు. ఈ వెబ్‌ను తనకు తెలిసిన వ్యక్తి నుంచి ఖరీదు చేశాడు. ఇలా వికాస్ అగర్వాల్ తన ఇద్దరు మిత్రులు మహేంద్ర పటేల్, రాజేంద్ర పటేల్‌లతో కలిసి ఈ వెబ్ ద్వారా నగరంలో తనక తెలిసిన ఫంటర్లను రంగంలో దించి ఆన్‌లైన్ ద్వారా క్రికెట్ మ్యాచ్‌లను పందెం కాయసాగాడు. ఇందులో భాగంగా ఈ నెల ఒకటవ తేదీన భార త్, న్యూజీలాండ్ జట్ల మధ్య గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో జరిగిన టి.20 మ్యాచ్‌ను ఈ ముఠా గోషామహల్ కేంద్రంగా పందెం కాసింది. కాగా దీనిపై పక్కా సమా చారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలోని పోలీసులతో పాటు షా..ఇనాయత్ గంజ్ పోలీసులు సంయుక్తంగా దాడిచేసి ఇక్కడి గోల్‌మాల్ కార్యకలాపాలను రట్టు చేశారు. ఈ సందర్భంగా వికాస్ అగర్వాల్‌తో పాటు మహేంద్ర పటేల్, రాజేంద్ర పటేల్‌లు ఆన్‌లైన్‌లో క్రికెట్ మ్యాచ్‌ను బెట్టింగ్ చేస్తూ దొరికిపోయారు. వీరి వద్ద నుంచి 12 లక్షల ఐదు వేల రూపాయల నగదుతో పాటు నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమి త్తం షా..ఇనాయత్ గంజ్ పోలీసులకు అప్పగించారు. కాగా ఇదే ముఠాలో హైదరాబాద్‌కు చెందిన కనక్, గుజరాత్‌కు చెందిన అశ్విన్ పటేల్, ముంబాయికి చెందిన సాగ ర్, నాగపూర్‌కు చెందిన అనిల్, చేతన్, మహారాష్ట్రకు చెందిన కార్తిక్, రాయ్‌పూర్‌కు చెందిన ప్రిన్సు అనే ఫంటర్లు పరారీలో వున్నారు. వీరి కోసం గాలిస్తున్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 7

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 7 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,518 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4573 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,13,117 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,375మంది కోలుకోగా (99.51శాతం) శుక్రవారం ఎవ్వరూ కోలుకోలేదు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 32కు చేరింది. శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలో 3 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## మళ్లీ పెరిగిన అమూల్ పాల ధరలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** దేశంలోనే అతి పెద్ద పాల ఉత్పత్తి సంస్థ అమూల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది తొలిసారిగా పాల ధరలు పెంచింది. గత ఏడాది అక్టోబరు నెలలో అమూల్ పాల ధర లీటరుకు 2 రూపాయలు పెంచగా, తాజాగా 3 రూపాయలు పెంచింది. ఫుల్ క్రీమ్ మిల్క్, గేదె పాలపై లీటరుకు 3 రూపాయల చొప్పున పెంచుతున్న అమూల్ బ్రాండ్ పేరిట మార్కెటింగ్ చేసే గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (జీసీఎంఎంఎఫ్) వెల్లడించింది. ఇది శుక్రవారం నుండే అమల్లోకి వస్తాయని ప్రకటించింది. తాజా పెంపుతో అమూల్ తాజా లీటరు ధర 54 రూపాయలు, అమూల్ ఫుల్ క్రీమ్ మిల్క లీటర్ ధర 66 రూపాయలకు చేరింది. అమూల్ ఆవు పాలు 56 రూపాయలు, గేదె పాలు లీటరు 70 రూపాయలకు పెరుగుతుంది. గుజరాత్ మినహా అన్ని రాష్ట్రాల్లోనూ పెరిగిన ధరలు అమలవుతాయని మార్కెటింగ్ ఫెడరేషన్ ఎండి ఆర్ఎస్ సోథి తెలిపారు. పెరుగుతున్న ఉత్పత్తి ధరల దృష్ట్యా పాల ధరను పెంచినట్లు వెల్లడించారు.

## రాష్ట్రంలో తగ్గిన రైతు ఆత్మహత్యలు

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు తగ్గాయని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో రైతుల మరణాలపై ఆత్మహత్యలంటూ జరుగుతున్న ప్రచారం అసత్యమని ఖండించారు. ప్రతీ ఏటా రైతుల మరణాలు తగ్గుతూ వస్తోందన్నారు. తెలంగాణలో 2017లో 846 మంది రైతుల మరణాలు నమోదైతే, 2021లో 352 అని స్వయంగా కేంద్ర మంత్రి ప్రకటించారని చెప్పారు. రైతు బీమా కింద ఇప్పటి వరకూ 90 వేలకు పైగా రైతుల కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని తెలిపారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## బయ్యక్కపేటలోని సమ్మక్కగుడిలో పూజలు

### డోలు వాయిద్యాలతో వనం గుడిలో ప్రతిష్ఠ

### గద్దెకు చేరిక సమ్మక్క..

### మొక్కులు చెల్లించిన భక్తులు

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఆదిపరాశక్తి కోట్లాది మంది భక్తులకు వరాలిచ్చే సమ్మక్క తల్లి పుట్టింట బయ్యక్కపేటలో పండుగ ప్రారంభమైంది. గుడిని శుద్ధి చేసి పసుపు, కుంకుమలు పెట్టి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రధానపూజారి చందా పరమయ్య ఆధ్వర్యంలో చందా రఘుపతి, గోపాల్‌రావు, కళ్యాణ్‌రావు, భూషణం, గోపాలకృష్ణ గుడిలో పూజలను నిర్వహించారు. డోలు వాయిద్యాలతో దేవుడి గుట్టకు వెళ్ళి వనాన్ని తీసుకుని గుడికి చేరారు. సమ్మక్క దేవత పుట్టింట బయ్యక్కపేటలో అయినందున చందా వంశస్తుల ఇంట్లో జన్మించింది. సమ్మక్క పుట్టుక ఇక్కడే అయినందున చందా వంశస్తులే ప్రధాన పూజారులు అయినందున పండుగను ఇక్కడనే నిర్వహించేది. కానీ 1939కు ముందుగానే నిజాం పరిపాలకులు సమ్మక్క దేవత బయ్యక్కపేటలో కొలువుదీరిందని జగమెరిగిన సత్యం వస్తుంది. దేశమంతా తెలిసే విషయంగా ప్రజల్లో మొదులుతుంది. ఆ కాలంలో సమ్మక్క పండుగను చేయాలంటే ఆర్థిక స్తోమత లేక చందా వంశస్తులు, దేవతను సిద్ధబోయిన వంశస్తులకు వదిలారు. అప్పటి నుండి మేడారంలోని నిజాం కాలంలో రాజు చేయాలని అనుమతించినట్లు పెద్దలు అనుకుంటున్నారు.

### గద్దెకు చేరిన సమ్మక్క దేవత

దేవుడి గుడి నుండి వనాన్ని ప్రధాన పూజారి ఇంట్లోకి చేర్చారు. ప్రత్యేక పూజల అనంతరం సమ్మక్క దేవతను డోలు వాయిద్యాలతో గద్దెపైకి ప్రతిష్ట చేశారు. ఆ రోజంతా పూజారులు ఉపవాస దీక్షలను చేస్తారు. రాత్రి ఏడున్నర గంటలకు ఊరేగింపుగా చేసి గద్దెపై ప్రతిష్ట చేశారు. రాత్రంగా జాగారం చేసి దేవత కొలువుల్లో ఉన్నారు. భూపాలపల్లి, అజాంనగర్, దూదేకులపల్లి, కరీంనగర్ ఈ ఏరియాల నుండి వేలాదిమంది భక్తులు బయ్యక్కపేటకు చేరుకుని సమ్మక్క దేవతకు మొక్కులు సమర్పించారు. శుక్రవారం మొక్కులు ఇస్తే కోరిన భక్తులకు వరాలిస్తుందని భక్తులకు నమ్మకంగా ఉంటుంది. బయ్యక్కపేట అంతా సందడిగా ఉంది. అదేవిధంగా గంగలో స్నానం చేసిన పూజారులు అడేరాలు (దేవుడి కుండలు)లను తీసుకుని గ్రామానికి చేరుకుని ప్రధాన పూజారి ఇంటో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అక్కడి నుండి అడేరాలతో బయలుదేరి గుడికి చేరుకున్నారు. గుడి నుండి రాత్రి 8 గంటలకు సమ్మక్క దేవతను గద్దెలపై ప్రతిష్ట చేశారు. బయ్యక్కపేటకు చేరుకున్న భక్తులంతా సమ్మక్క దేవతకు మొక్కులను సమర్పించారు.

## నేను, దేవుడు వద్దనుకున్నాం.. అందుకే సచివాలయం కాలిపోయింది : కెఎ పాల్

**హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** సచివాలయాన్ని చూసేందుకు వెళ్ల కుండా తనను అడ్డుకున్నారని, దేవుడికి కూడా కెసిఆర్‌కు వ్యతిరేకంగా ఉన్నారని, నేను దేవుడు వద్దనుకున్నాం కాబట్టే సచివాలయం భస్మమైపోయిందని కెఎ పాల్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈసారి కెసిఆర్ ముఖ్యమంత్రిగా గెలవలేరని, అలాంటి వ్యక్తి ప్రధాని అవుతారా అని ఎద్దేవా చేశారు. కొత్త సచివాలయాన్ని కెసిఆర్ పుట్టినరోజున కాకుండా అంబేద్కర్ పుట్టినరోజున ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అమరవీరుల వద్దకు వెళ్లకుండా తనను అడ్డుకున్నారని తనను తెలంగాణ నుంచి బహిష్కరిద్దామనుకుంటున్నారా అని ప్రశ్నించారు.

## రాష్ట్రంలో రాజన్న పాలన అందిస్తా

### మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే రమేష్‌పై వైఎస్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు



**వరంగల్, ప్రభాతవార్త, ప్రతినిధి:** తెలంగాణ ప్రజలను మాయమాటలతో మోసం చేసే కేసీఆర్‌ను గద్దె దింపుతామని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల పిలుపునిచ్చారు. రాజన్న బిడ్డగా వస్తున్న రాజన్న పాలన అందిస్తానన్నారు. ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఆమె నెక్కొండ మండల కేంద్రం నుండి 225వ రోజు యాత్రను ప్రారంభించారు. నెక్కొండ నుండి సాయిరెడ్డిపల్లి మీదుగా పర్వతగిరి మండలంలోకి ప్రవేశించింది. సాయిరెడ్డిపల్లిలో ఆమె ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గత తొమ్మిదేళ్లుగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని ఆమె విమర్శించారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను కట్టుకున్నారని ఆమె తెలిపారు. నర్సం పేట నియోజక వర్గంలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్ని గ్రామాలలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఏర్పాటుచేసిందో బిఆర్ఎస్ నాయకులు చెప్పాలన్నారు. ఋణ మాఫీ చేయకుండా రైతు లను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వాన్ని ఏమి చేయాలో మీరే చెప్పాల న్నారు. బంగారు తెలం గాణలో కేసీఆర్ కుటుం బం బంగారు మయమైందని ఎద్దేవా చేశారు. కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్న కేసీఆర్ తెలంగాణ ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టారని చెప్పారు.

స్కూటర్ నుండి హెలికాప్టర్ స్థాయికి ఎదిగిన కేసీఆర్‌కు రాష్ట్రం బంగారు కుండగా మారిందన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అందించిన పథకాల ఫలాలు ప్రతి గ్రామంలో ఉన్నాయని ఆయన బిడ్డగా నన్ను ఆశీర్వదిస్తే రాజన్న పాలనను అందిస్తానని హామీ ఇచ్చారు. పాదయాత్రలో భాగంగా సాయిరెడ్డిపల్లిలో ఆమెకు మహిళలు స్వాగతం పలికి హారతులు ఇచ్చారు.

### మంత్రి ఇలాకలో అభివృద్ధి శూన్యం

రాష్ట్ర మంత్రి సొంత మండలమైన పర్వతగిరి అభివృద్ధిలో శూన్యమన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు సొంత మండల కేంద్రంలో కనీసం ఇంటర్ విద్యార్థులకు జూనియర్ కళాశాల లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. 24 గంటల ఆసుపత్రి లేదు. పంచాయితీ రాజ్ శాఖామంత్రి సొంత మండలంలోని పంచాయితీల అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. మంత్రిగా ఉండి ఖాళీ సీసాలతో గ్రామ పంచాయితీలు నడుపుకోవాలని సూచించడం అవమానకరమన్నారు. వ్యవసా యాన్ని పండుగ చేసిన వైఎస్ఆర్ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి అని పిలుపునిచ్చారు. పోడు భూములకు పట్టాలివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వంపై రైతాంగం తిరగబ డుతుందని హెచ్చరించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చేస్తున్న భూకబ్జాలకు అంతు లేకుండా పోయిందన్నారు. అవినీతికి మారుపేరుగా ఎమ్మెల్యే నారాయణ అని ఓ పత్రికలో చదివానని చెప్పారు. తనకు ఎదురు తిరిగిన వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్న వ్యక్తికి ప్రజలు తగినరీతిలో సమాధానం చెప్పాలన్నారు. గుట్టలను మాయం చేస్తున్న ఎమ్మెల్యేను ఇంటికి పంపిద్దామన్నారు.

## కంటి వెలుగు వైద్య బృందానికి డిజిపి అభినందన

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** డిజిపి కార్యాలయంలో గడచిన పది రోజులుగా జరిగిన కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న వైద్య బృందాన్ని డిజిపి అంజనీ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా డిజిపి కార్యాలయంలో శుక్రవారం నాడు జరిగిన కార్యక్రమంలో డిజిపి మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరంలో పాల్గొన్న వైద్యులతోపాటు ఇతర సహాయ సిబ్బందిని


కంటి వెలుగు వైద్య బృందానికి జరిగిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్న డిజిపి అంజనీకుమార్

అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ జిల్లా వైద్య శాఖ డిహెచ్ఎంఓ వెంకట్ ఆధ్వర్యంలో 15 మంది వైద్య బృందం జనవరి 25వ తేదీన డిజిపి కార్యాలయంలో అందరు సిబ్బందికి కంటి పరీక్షలు ప్రారంభించి, విరామం లేకుండా కొనసాగించిందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా డిజిపి కార్యాలయంలో 1152 మందికి కంటి పరీక్షలు నిర్వహించారని, వీరిలో 515 మందికి రీడింగ్ గ్లాస్‌లు ఇవ్వగా, 326 మందికి రెఫరల్ కళ్లజోళ్లను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్‌తో పాటు డిఐజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు తీవ్ర అన్యాయం

- 45 లక్షల కోట్ల బడ్జెట్‌లో బిసిలకు 2 వేల కోట్లేనా?
- రివైజ్డ్ బడ్జెట్‌లో రెండు లక్షల కోట్లు కేటాయించకుంటే తిరుగుబాటు: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులతో ప్రవేశపెట్టిన 45లక్షల కోట్ల బడ్జెట్‌లో బిసిలకు 2 వేల కోట్లు మాత్రమే కేటాయించి బిసిలకు అన్యాయం చేశారని కేంద్ర ప్రభుత్వంపై బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య ధ్వజమెత్తారు. గతంలో ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను బిసి సంఘాలు కలిసి బిసిలకు రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరగా పెంచుతామని హామీ ఇచ్చారని, కానీ పెంచలేదని విమర్శించారు.

ఈ యేడాది కేంద్ర బడ్జెట్‌లో 2వేల కోట్లు మాత్రమే కేటాయిస్తే, 75కోట్ల మంది బిసిలకు ఎంత వస్తుంది. 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలకు కలిపి 2వేల కోట్లు పంచితే ప్రతి రాష్ట్రానికి 50 కోట్లు కూడా రావని, కేంద్ర ప్రభుత్వం ఎంత తీవ్రంగా బిసి వ్యతిరేక వైఖరి అవలంభిస్తూ ఉన్నదో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బిసిలకు బడ్జెట్ కేటాయించకుండా అన్యాయం చేస్తుంటే 96 మంది బిసి ఎంపిలు, 36 పార్టీలు ఏం చేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ప్రధానమంత్రి బిసి వర్గానికి చెందిన వారు ఉన్నారు. కానీ బిసిల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించడం లేదని విమర్శించారు.

బిజెపి బిసిల వ్యతిరేక వైఖరి మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. బిసిలకు రివైజ్డ్ బడ్జెట్‌లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని, లేకపోతే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఒబిసిల బడ్జెట్‌ను 2లక్షల కోట్లు పెంచాలని, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో కనీసం 5శాతం మొత్తాన్ని ఒబిసిలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ బిసి కార్పొరేషన్ ద్వారా బిసి అభ్యర్థులకు 80శాతం సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేయగా కేవలం మూడు సిఫార్సులు విద్య-ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు, అలాగే జాతీయ బిసి కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. కానీ ఆర్థిక పరమైన స్కీములకు బడ్జెట్ కేటాయించడం లేదు. మండల్ కమిసన్ సిఫార్సులో బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పూర్తి ఫీజుల మంజూరు, ప్రత్యేక బిసి హాస్టళ్లు, బిసి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి ఈ కులాల పిల్లలు చదువుకునేటట్లు చేయాలని సిఫార్సు చేసిందని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య గుర్తుచేశారు. బిసిల డిమాండ్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.


కేంద్ర బడ్జెట్‌పై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో గుజ్జ కృష్ణ తదితరులు

# గవాస్కర్‌ట్రోఫీ తొలి టి20కి భారత్ జట్టు ఇదే!



**న్యూఢిల్లీ:** భారత్‌లో ఈనెల 9వ తేదీనుంచి జగరనున్న గవాస్కర్ ట్రోఫీకిగాను భారత్‌జట్టును బిసిసిఐ సిద్ధంచేసింది. కెప్టెన్‌గా రోమిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్‌ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్, కెఎస్‌భరత్ వికెట్‌కీపర్‌గా ఉంటారు. ఆతడితోపాటు ఇషాన్‌కిషన్, రవిచంద్రనన అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్/కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్‌లు కూడా ఉంటారని చెపుతున్నారు. టీమింబడియాలో ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. స్పిన్‌కు అనుకూలమైన వికెట్‌నే తొలి టెస్ట్‌కు సిద్ధంచేయనున్నారు. రవిచంద్రన్ అశ్విన్ జడేజాలు స్పిన్ ఆల్‌రౌండర్లుగా ఉంటారు.మూడో స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ అక్షర్‌పటేల్‌లమధ్యనే పోటీ ఉంది. బ్యాటింగ్ డెప్త్‌కావాలనుకుంటే అక్షర్‌ను జట్టులోకి తీస్తారు. లేదంటే కుల్దీప్‌కు ఛాన్స్ వస్తుంది. పేసర్లుగా మహ్మద్‌సిరాజ్, మహ్మద్‌షమీలు ఉంటారు. ఎవరైనా గాయపడితే తప్ప జట్టులో మార్పులుండవని అంచనా. ఇక ఓపెనర్‌గాశుభ్‌మన్‌గిల్, రాహుల్‌లలోరోహిత్‌శర్మకు ఎవరు ఉంటారన్నది ఉత్కంఠగా ఉంది. గిల్ ఓపెనర్‌గా రావచ్చు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో వరుస సెంచరీలతోజోరుమీదున్న ఆతడికే ఓపెనర్ అవకాశం ఉంటుంది. వైస్‌కెప్టెన్ కెఎల్‌రాహుల్ మిడిలార్డర్‌లో ఉంటాడు. రాహుల్ ఓపెనర్‌గా వస్తే గిల్‌ను మిడిలార్డర్‌లో ఆడిస్తారు. ఛతేశ్వర్‌పుజారా మూడోస్థానంలో వస్తే కోహ్లీ నాలుగోస్థానంలో బరిలోకి వస్తాడు. ఐదోస్థానంలో రాహుల్ ఉంటాడు. సూర్యకుమార్‌యాదవ్‌కు తుదిజట్టులో చాన్స్ కష్టమేనని చెప్పాలి. ఆతడు టెస్ట్ అరంగేట్రంకోసం మరికొన్నిరోజులు వేచిఉండాల్సిందే. ఇక వికెట్‌కీపర్‌గా తెలుగుతేజం కెఎస్‌భరత్‌కు తుదిజట్టులో ఆడే ఛాన్స్‌వస్తుంది. రిషబ్‌పంత్‌లాగా అటాకింగ్ బ్యాటింగ్ ఆప్షన్ ఉండాలంటే కెఎస్‌భరత్‌కు రిక్తహస్తమే ఉంటుంది. లేదంటే కీపర్‌గా భరత్ ఖరారు అవుతాడు.



# అన్నిఫార్మాట్లకు జోగిందర్ గుడ్‌బై!

**న్యూఢిల్లీ:** టీమిండియా తొలి టి20 ప్రపంచకప్‌ఫైనల్‌లో చివరి ఓవర్‌బౌలింగ్‌చేసి కప్ గెలవడంలో కీలకపాత్రపోషించిన జోగిందర్‌శర్మ రిటైర్ అయ్యాడు. 2007నుంచి టి20 ప్రపంచకప్‌ఫైనల్‌లో నరాలు తెగే ఉత్కంఠమధ్య చివరిఓవర్‌బౌలింగ్‌చేసిన జోగిందర్ మిస్బా ఉల్‌హక్ వికెట్‌తీసి జట్టుకు విజయం అందించాడు. అన్ని ఫార్మాట్లనుంచి రిటైర్ అవుతున్నట్లు శర్మ ప్రకటించాడు. 2002నుంచి 2017వరకూ నాప్రయాణం అద్భుతంగా సాగిందని భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపాడు. తన కలను నిజంచేసుకోడానికి సహకరించిన సహచర ఆటగాళ్లు కోచ్‌లు మెంటార్లు, సపోర్ట్‌స్టాఫ్‌కు జోగిందర్‌ధన్యవాదాలుతెలిపాడు. మీతో కలిసి ఆడటం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపాడు. క్రికెట్‌ప్రపంచంలో కొత్త అవకాశాలు వెదుకుతున్నానని, ఆరకంగా నాకెంతో ఇష్టమైన ఆటలో మరో విభాగంలో కొనసాగుతానని అన్నాడు. కొత్త చాప్టర్‌కోసం ఎదురుచూస్తున్నట్లు జోగిందర్ వెల్లడించాడు. 2004:07 మధ్య శర్మ నాలుగు వన్డేలు 4 టి20ల్లో భారత్‌తరపున ఆడి ఐదు వికెట్లు తీసాడు. 2007 టి20 వరల్డ్‌కప్ ఫైనల్‌లో చివరిఓవర్‌వేసేబాధ్యతను కెప్టెన్‌దోనీ ఆతడికి ఇచ్చాడు. చివరి నాలుగు బంతుల్లో పాక్ విజయానికి ఆరుపరుగులు అవసరం కాగా చేతికి ఒక వికెట్‌మాత్రమే ఉంది. ఈ దశలో స్కూప్‌షాట్ ఆడిన మిస్బా ఉబల్‌హక్ షార్ట్‌ఫైన్‌లెగ్‌లో శ్రీశాంత్‌కు క్యాచ్‌ఇచ్చి ఔట్ అయ్యాడు. దీనితో భారత్ వరల్డ్‌కప్ గెలిచింది. ధోనీ నాయకత్వంలోని సిఎస్కే తరపున ఐపిఎల్‌లో తొలి నాలుగుసీజన్లు ఆడాడు. ఐపిఎల్‌లో 16 మ్యాచ్‌లు ఆడిన జోగిందర్‌శర్మ 12 వికెట్లుతీసాడు. దేశవాళీక్రికెట్‌లో హర్యానా తరపున ఆడిన జోగిందర్ 77 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు 80 లిస్టఏ మ్యాచ్‌లు 43 టి20లు ఆడాడు. చివరిగా 2017లో ఆతడు హర్యానా తరపున విజయ్ హాజారే ట్రోఫీలో ఆడాడు.

# 13,14 తేదీల్లో ఉమన్ ప్రీమియర్ లీగ్ ప్లేయర్ల వేలం




ముంబయి: మహిళల ఐపిఎల్ ఫ్రాంచైజీలను భారీ మొత్తానికి కట్టబెట్టిన బిసిసిఐ ఇపుడుప్లేయర్ల వేలానికి సిద్ధం అవుతోంది. ఈనెల 13న ముంబైలో ప్లేయర్ల వేలం నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లలో ఉంది. న్యూజిలాండ్‌తోమూడో టి20 సందరనర్భంగా నిర్ణయించినట్లు సమాచారం. వేలానికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈనెల 13 లేదా 14న ఉంటుందని అంచనావేస్తున్నారు. కొత్తలీగ్‌కాబట్టి ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, ప్రతి ప్లేయర్‌గురించి అన్ని విషయాలను మేం తెలుసుకోవాలనఇస ఉంటుందని ఆదాని స్పోర్ట్స్‌లైన్‌ప్రతినిధి ఒకరు తెలిపారు. మొత్తం వెయ్యిమంది ప్లేయర్లు వేలం కోసం రిజిస్టరుచేసుకున్నారు. వుమణనప్రీమియర్‌లీగ్ తొలి ఎడిషన్‌లో మొత్తం 22 మ్యాచ్‌లుంటాయి. మ్యాచ్‌లన్నీ ముంబయిలోని బర్‌బోర్న్ స్టేడియం, డివై పాటిల్‌స్టేడియం వేదికగా నిర్వహిస్తారు. లీగ్‌మార్చి తొలివారంలోప్రారంభం అయి చివరివారంలోముగుస్తుంది. ఐదు జట్ల విక్రయాలద్వారా బిసిసిఐకి 4669.99 కోట్లు రాబడులు వచ్చాయి ఐదేళ్లమీడియా రైట్స్‌ను రిలయన్స్‌కు చెందిన వయాకామ్‌సంస్థ 951కోట్లకు కొనుగోలుచేసింది. అహ్మదాబాద్, ముంబయి, బెంగలూరు, ఢిల్లీ, లక్నో బేస్‌ఫ్రాంచైజీలకోసం మొత్తం 30 కంపెనీలు పోటీపడ్డాయి. కాగా ఆదానిగ్రూప్,ముంబయి ఇండియన్స్, ఆర్సీబి, ఢిల్లీ కేపిటల్స్, కాప్రిగ్లోబల్‌సంస్థలు ఫ్రాంచైజీలు దక్కించుకున్నాయి.

# గుజరాత్ జెయింట్స్ హెడ్‌కోచ్‌గా హేన్స్



**అహ్మదాబాద్:** ప్రతిష్టాత్మకంగా త్వరలో ప్రారంభం కానున్న మహి ళల ప్రీమియర్‌లీగ్‌లో గుజరాత్ జెయింట్స్ ఫ్రాంచైజీ తన జట్టు ప్రధాన కోచ్‌గా ఆస్ట్రేలియా మాజీక్రికెటర్ రాచెల్‌హేన్స్‌ను నియ మించింది. అలాగే తుషార్ అరోథేను బ్యాటింగ్‌కోచ్‌గాను, భారత మాజీ స్పన్నర్ నూషిన్ ఆల్‌ఖదీర్‌ను బౌలింగ్‌కోచ్‌గా గుజరాత్ ఎంపికచేసింది. తొట్టతొలి అండర్19 మహిళల టి20 ప్రపంచ కప్‌ను సొంతంచేసుకున్న భారత జట్టుకు ప్రధానకోచ్‌గా నూషిన్ ఆల్‌ఖదీర్ పనిచేసాడు. ఆతడి నాయకత్వంలోని భారత జట్టు అన్నివిభాగాల్లో రాణించింది. ఇక ఈ ముగ్గురు గుజరాత్‌జెయింట్స్ మెంటార్ మిథాలిరాజ్‌తోకలిసి పనిచేస్తారు. ఆస్ట్రేలియా మహిళల క్రికెట్‌లో చాలాకాలం పాటు కొనసాగిన రాచెల్ హేన్స్ ఆరుసార్లుప్రపంచఛాంపియన్ అయిన జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ఆమె ఆసీస్ జాతీయ జట్టుకు ఆరుటెస్టులు 77 వన్డేలు, 84 టి20ల్లో పాల్గొంది. ఆమె వన్డేల్లో అద్భుతంగా రాణించింది. హేన్స్ 77 వన్డేల్లో 2585 పరుగులుచేసింది. అందులో 19 అర్థసెంచరీలతోపాటు రెండు సెంచరీలుకూడా ఉన్నాయి.

# టి20 తొలిటెస్ట్‌కుముందే ఆసీస్‌కు గ్రేట్‌షాక్!



**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ ప్రారంభానికి ముందే ఆస్ట్రేలియాకు భారీ షాక్ తగిలింది. ఆల్‌రౌండర్ కామెరాన్‌గ్రీన్ నాగ్‌పూర్‌టెస్టుకు దూరంగా ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన బాక్సింగ్‌డే టెస్టులో గ్రీన్‌చేతివేలికి ఫ్రాక్చర్ అయింది. దీనితో 23 ఏళ్ల ఆల్‌రౌండర్ ఇప్పటికీ కోలుకుం టూనే ఉన్నాడు. ఫిట్‌నెస్ నిరూపించుకో డానికి గ్రీన్‌కు కొద్దిరోజులే మిగిలి ఉంది. దీనితోగ్రీన్ తొలిటెస్టులో ఆడే ఛాన్స్‌లేద న్నట్లు ఆసీస్‌కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ సంకేతా లిచ్చాడు. నాగ్‌పూర్‌టెస్టులో ఆడినా బౌలింగ్‌చేయలేడని అంతకుముందే ఆసీస్ ఫాన్స్ తెలిపాయి. గ్రీన్ ఆడతాడో లేదో ఇప్పటికీ కచ్చితంగా తెలియదని కమిన్స్ వెల్లడించాడు. ఆతడు బౌలింగ్‌చేయలేడని నాకు తెలుసని వచ్చేవారంఎంతోముఖ్యమని ఇప్పటిక ఈపూర్తిగా కోలుకోలేదని, వచ్చే వారంరోజుల్లో ఆతడు గాయంనుంచి కోలుకోవాలనే ఆశిస్తున్నట్లు కమిన్స్ తెలిపాడు. ఆల్‌రౌండర్‌కమిన్స్ ఆడితే ఆసీస్‌జట్టులో సమతూకం ఉంటుంది. ఒకవేళ ఆడినా గ్రీన్‌బౌలింగ్ చేయలేకపోతే ఆతడిని ఒక బ్యాటర్‌గానే పరిగణి స్తుంది.గ్రీన్‌పూర్తి ఫిట్‌గా ఉంటే ఆతడు మూడో పేసర్‌గా పనికొస్తాడు కాబటి ఆసీస్‌జట్టు ఇద్దరు ఫాస్ట్‌బౌలర్లు ఇద్దరు స్పెషలిస్టు స్పిన్నర్లతో బరిలోకి దిగితే సరిపోతుంది. ఆతడు బౌలింగ్‌చేయలేకపోతే జట్టులోకి అదనంగా మరో బౌలర్‌ను తీసుకోవాలి. తొలిటెస్టు నాగ్‌పూర్‌లో తొమ్మిదన ప్రారంభం అవుతోంది.

# అశ్విన్ కట్టడికి ఆసీస్ ట్రయల్స్

## డూప్లికేట్ బౌలర్‌తో నెట్‌ప్రాక్టీస్



**ముంబయి:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్యతొమ్మిదవ తేదీ నుంచి జరిగే టెస్టుసిరీస్‌కోసం ఇరుజట్లు తీవ్రస్థాయిలో పోటీపడుతున్నాయి. భారత్ అనగానే స్పిన్‌పిచ్‌లే ప్రత్యర్థు లకు ఎదురవుతాయి. టీమిండియా టాప్ స్పిన్నర్ రవి చంద్రన్‌అశ్విన్‌నుంచి ఆసీస్‌కు ఇబ్బందులుతప్పవు. భారత్ పిచ్‌లపై అశ్విన్ చాలాప్రమాదకరమైన బౌలర్ అని ఆసీస్ జట్టుకు తెలుసు. ఇదేక్రమంలో ఆతడిని కట్టడిచేసేందుకు కూడా ఆసీస్ జట్టు కృషిచేస్తోంది. ఆస్ట్రేలియా జట్టు ప్రాక్టీస్‌కోసం అశ్విన్ తరహా బౌలింగ్‌చేసే డూప్లికేట్ బౌలర్‌ను కూడా బెంగళూరులోని తమ శిబిరానికి రప్పించుకుంది. మహేశ్‌పితియా అనే యువబౌలర్ అచ్చం అశ్విన్ తరహాలోనే బందులను సంధించడం సోషల్‌మీడియాలో ఆసీస్ కోచింగ్ బృందంచూసింది. వెంటనే ఆతడిని బెంగళూరుకు రప్పించింది. అశ్విన్‌వేసే ఫ్లైటెడ్ డెలివరీలను ఆసీస్‌బ్యాటర్లు ప్రాక్టీస్ చేసేందుకు మహేశ్‌ను నెట్‌బౌలర్‌గా ఎంపిక చేసుకున్నారు. బెంగళేరులోనే ఆసీస్‌కు నాలుగురోజుల శిక్షణ క్యాంప్‌ను బిసిసిఐ ఏర్పాటుచేసింది. గత ఏడాది డిసెంబరులో బరోడా జట్టుతరపున ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లోకి వచ్చిన 21 ఏళ్ల పితియా బౌలింగ్ యాక్షన్‌తో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాడు.

# అదానీ కంపెనీలపై ఎన్ఎస్ఇ నిఘా

**ముంబై, ఫిబ్రవరి 3:** హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికతో ప్రారంభమైన అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల పతనం ఇంకా కొనసాగుతూనే ఉంది. శుక్రవారం కూడా ఈ స్టాక్స్ భారీ పతనాన్ని చవిచూశాయి. ఈ నేపథ్యంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్‌ను 'సస్టైనబిలిటీ సూచి' నుంచి తొలగిస్తున్నట్లు అమెరికాకు చెందిన ఎస్అండ్‌పి డోజోన్స్ వెల్లడించింది. అందుకనుగుణంగా 'డోజోన్స్ సస్టైనబిలిటీ సూచీ'కి ఫిబ్రవరి 7న సవరణలు చేయనున్నట్లు పేర్కొంది. అదానీ కంపెనీలను సమస్యలు చుట్టుముడుతున్నాయి. రోజులు గడిచే కొద్దీ అదానీ షేర్లపై బ్యాంకులు, నియంత్రణ సంస్థలు తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అదానీకి చెందిన మూడు కంపెనీలపై దృష్టిపెంచింది. ప్రధానంగా అదానీకి చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్, అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ కంపెనీలపై స్వల్ప కాలిక అదనపు నిఘాను ఎన్ఎస్ఇ పెంచింది. ఈ క్రమంలోనే ట్రేడింగ్‌పై అందించే మార్జిన్ విషయంలో తాజాగా సర్క్యులర్ జారీచేసింది. కొత్త పొజిషన్లు ఫిబ్రవరి 6 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ క్రమంలోనే స్టాక్ ఎక్స్ఛేంజ్ అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్ బ్యాండ్‌ను 10శాతం నుంచి 5శాతానికి తగ్గించింది. అదానీ వివాదం దావానంలా ఇన్వెస్టర్ల సంపదను దహించి వేస్తుండగా, రాజకీయ డిమాండ్లు కూడా పెరిగాయి. అదానీ అండ్ కో వాణిజ్య ఆస్తులను జాతీయం చేయాలని బిజెపి నేత సుబ్రమణ్య స్వామి డిమాండ్ చేయడం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. యుఎస్ స్టాక్ మార్కెట్ సూచి ఎస్అండ్‌పి డౌజోన్స్ అదానీ కంపెనీల విషయంలో కీలక ప్రకటన చేసింది. అదానీ గ్రూప్‌లోని ప్రఖ్యాత కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ సబ్సిడరీ ఇండీసెస్ నుంచి తొలగిస్తున్నట్లు అందులో వెల్లడించింది. ఫిబ్రవరి 7 నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. అదానీ కంపెనీలపై వచ్చిన సంచలన రిపోర్స్ తర్వాత చాలా సంస్థలు చర్యలకు దిగుతున్నాయి.



# అందుకే భారత్‌లో భారీ పెట్టుబడులు: ఆపిల్ సిఇఒ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** భారత్ మార్కెట్‌పై అత్యంత విశ్వాసంతో ఉన్నట్లు ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ చెప్పారు. భారత్ మార్కెట్ తమకు అత్యంత కీలకమని, అందుకే ఇక్కడ భారీ మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నట్లు పేర్కొన్నారు. ఆపిల్ సంస్థ తమ డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. మొత్తం 117.2 బిలియన్ డాలర్లు రెవెన్యూ సాధించింది. మార్కెట్ సంఖ్యాపరంగా ఇది ఆల్‌టైమ్ రికార్డు. కెనడా, ఇండోనేషియా, మెక్సికో, స్పెయిన్, టర్కీ, వియత్నాం, బ్రెజిల్, భారత్ మార్కెట్ల నుంచి ఈ రెవెన్యూ వచ్చింది. భారత్‌లో ఆపిల్ సంస్థ రెండంకెల వృద్ధితో దూసుకెళ్తోందని, దీనిపై చాలా సంతృప్తికరంగా ఉన్నట్లు టిమ్ కుక్ పేర్కొన్నారు. భారత్‌లో కంపెనీ విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టామని అందులో భాగంగా 2020లో ఇక్కడ ఆన్‌లైన్ స్టోర్ ఏర్పాటు చేశామని తెలిపారు. త్వరలో ఆపిల్ రిటైల్ స్టోర్‌ను కూడా తీసుకురానున్నట్లు చెప్పారు. కొవిడ్ సంక్షోభం తర్వాత భారత్‌లో తమకు బాగా కలిసివచ్చిందన్నారు. మార్కెట్ రీసెర్చ్ సంస్థ కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం, 2020లో భారత్‌లో 30 వేల రూపాయలకుపైగా ధర ఉన్న ప్రీమియం స్మార్ట్‌ఫోన్ల అమ్మకాల్లో ఆపిల్ వాటా 11శాతం. ఇది మార్కెట్ రెవెన్యూలో 35శాతం. భారత్‌లో గతేడాది ప్రీమియం స్మార్ట్‌ఫోన్ల సెగ్మెంట్‌లో ఆపిల్‌దే అగ్రస్థానం. ఇందులో ఐఫోన్13 అత్యధికంగా అమ్ముడుపోయిన ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌గా నిలిచింది.



# నెమ్మదించిన సేవల రంగం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** దేశంలో సేవా కార్యకలాపాలు జనవరిలో స్వల్పంగా నెమ్మదించాయి. ఎగుమతులు, కొత్త ఆర్డర్లలో వృద్ధి తగ్గడమే ఇందుకు కారణం. ఎస్అండ్‌పి గ్లోబల్ ప్రతినెలా విడుదల చేసే సేవల పిఎంఐ సూచి గత నెల 57.2గా నమోదైంది. డిసెంబరులో ఇది 58.5గా ఉంది. 50 కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగా తక్కువగా నమోదైతే క్షీణతగా పరిగణిస్తారు. సేవారంగంలోని కంపెనీలకు కొత్త ఆర్డర్ల సంఖ్య వరుసగా 18వ నెలలోనూ పెరిగాయి. అయితే వృద్ధి మాత్రం నెమ్మదించింది. కొత్త ఆర్డర్ల పెరుగుదలలో దేశీయ కంపెనీలదే ప్రధాన పాత్ర. విదేశీ ఆర్డర్లు తగ్గాయి. ప్రస్తుత స్థాయిలతో పోలిస్తే భవిష్యత్తు ఉత్పత్తిలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చునని చాలా కంపెనీలు తెలిపాయి. ఈ నేపథ్యంలోనే సేవారంగంలో ఉద్యోగ కల్పన జనవరిలో నెమ్మదించింది. మరోవైపు సేవా, తయారీ రంగాల సంయుక్త వృద్ధిని సూచించే 'ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా కాంపోజిట్ పిఎంఐ ఔట్‌పుట్ సూచి' జనవరిలో 57.5గా నమోదైంది. డిసెంబరులో ఇది 11యేళ్ల గరిష్టానికి పెరిగి 59.4గా నమోదైన విషయం విదితమే.



# వాణిజ్యం

# హెచ్‌డిఎఫ్‌సి నికర లాభం రూ.7,078 కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** ప్రైవేట్ రంగ మార్టిగేజ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అక్టోబరు-డిసెంబరులో నికర లాభం 15శాతం పెరిగి రూ.7,078 కోట్లకు చేరింది. స్టాండెలోన్ నికర లాభం కూడా రూ.3,261 కోట్ల నుంచి రూ.3,691 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం 13శాతం మెరుగై రూ.4,840 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్లు 3.5శాతంగా నమోదయ్యాయి. స్థూల మొండిబకాయిలు 2.32 శాతం నుంచి 1.49శాతానికి తగ్గాయి. ఆర్‌బిఐ వడ్డీరేట్ల పెంపునేపథ్యంలో లాభదాయకత మందగించినట్లు హెచ్‌డిఎఫ్‌సి వైస్ చైర్మన్, సిఇఒ కెకి మిస్త్రీ వెల్లడించారు. అయితే రుణాలను కొత్త రేట్లకు వేగంగా అనుసంధానిస్తున్నట్లు, ఈ ప్రభావం రుణాలపై తదుపరి త్రైమాసికం నుంచీ ప్రతిఫలించనున్నట్లు తెలియచేశారు. వ్యక్తిగత రుణ విభాగం 26శాతం వృద్ధిని సాధించగా, సగటు టిక్కెట్ పరిమాణం రూ.35.7 లక్షలకు బలపడినట్లు వెల్లడించారు. రూ.18 లక్షలకుపైగా వార్షిక ఆదాయం గల రుణ గ్రహీతలకు 52శాతంగా తెలియచేశారు. గ్రూప్ సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు విలీనంపై ఆర్‌బిఐ, ఎన్‌సిఎల్‌టి నుంచి నిర్ణయాలు వెలువడవలసి ఉన్నట్లు పేర్కొన్నారు.




# అమూల్ పాల ధరలు పెంపు

**ముంబై, ఫిబ్రవరి 3:** అమూల్ పాల ధర ఫిబ్రవరి 3 శుక్రవారం నుంచి మళ్లీ పెరిగింది. అమూల్ బ్రాండ్‌కు ప్రసిద్ధి చెందిన గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఈ విషయాన్ని తెలియచేసింది. అమూల్ మిల్క్ ప్యాక్‌ల అన్ని వేరియంట్లలో లీటరుకు రూ.3 చొప్పున పెంచబడింది. ఫిబ్రవరి 3, 2023 ఉదయం నుంచి పెరిగిన ధరలు అమల్లోకి వచ్చేలా సవరించబడిందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. గత 10 నెలల్లో పాల ధర రూ.12 పెరిగింది. అంతకుముందు సుమారు ఏడేళ్ల పాటు పాల ధర పెరగలేదు. ఏప్రిల్ 2013 నుంచి మే 2014 మధ్య పాల ధర లీటరుకు రూ.8 పెరిగింది. వేసవిలో పాల ఉత్పత్తి తగ్గిపోవడంతో పాలను విక్రయించే కంపెనీలు పాడి రైతులకు అధిక ధరలు చెల్లించాల్సి వస్తోంది. అందుకే రానున్న రోజుల్లో పాల ధర మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మదర్ డెయిరీ ధర మార్చి 5, డిసెంబరు 27, 2022 మధ్య లీటరకు రూ.57 నుంచి రూ.66కి పెరిగింది. టోన్డ్ మిల్క్ ధర లీటరుకు రూ.6 పెరిగింది. 2022 నుంచి పశుగ్రాసం ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి. అలాగే కరోనా వైరస్ మహమ్మారి సమయంలో పాలను విక్రయించకపోవడం వల్ల పాడి రైతుల వద్ద పశువుల సంఖ్య బాగాతగ్గిపోయింది. ఇదికాకుండా దేశంలోని అనేక ప్రాంతాలకు వ్యాపించిన చర్య నాద్యూల్ వ్యాధి పశువులను చాలా ప్రభావితం చేసింది. ఈవ్యాధి వేలాది ఆవులను చంపింది. దీని వల్ల పాల ఉత్పత్తి తగ్గుతుంది. 2021 చివర్లో లాక్‌డౌన్ ప్రారంభమైన వెంటనే పాల సరఫరాతో పోలిస్తే డిమాండ్ గణనీయంగాపెరిగింది. అధిక డిమాండ్, పాల ఉత్పత్తి తగినంత లేకపోవడంతో ధరలు పెరిగాయి.




# ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు రూ.1.6లక్షల కోట్లు!

**ముంబై, ఫిబ్రవరి 3:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 36.8శాతం వృద్ధితో రూ.1.6 లక్షల కోట్లు దాటుతాయని ఇండియా సెల్యులార్, ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసిఇఎ) అంచనా వేస్తోంది. ఇందులో మొబైల్స్ వాటా దాదాపు సగభాగం ఉంటుందని భావిస్తోంది. దేశం నుంచి 2021-22లో రూ.1,16,937 కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ పలు దేశాలకు సరఫరా అయ్యాయి. ఇందులో మొబైల్స్ వాటా రూ.60వేల కోట్ల రూపాయలు. ఉంటుందని అంచనా. 2021 ఇందులో మొబైల్స్ వాటా రూ.45వేల కోట్లు. 2022-23లో ఇది రూ.76వేల కోట్లు దాటుతుంది. 2022 ఏప్రిల్-డిసెంబర్‌లో భారత్ నుంచి ఎగుమతి అయిన ఎలక్ట్రానిక్స్ విలువ రూ.1,3,33,313 కోట్లు. ఏప్రిల్-డిసెంబర్‌లో మొబైల్స్ ఎగుమతులు27,288 కోట్ల రూపాయలు. యుఎఇ, యుఎస్, నెదర్లాండ్స్, యూకె, ఇటలీకి అధికంగా మొబైల్స్ సరఫరా అయ్యాయి అని ఐసిఇఎ వివరించింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో భారీ లాభాల్లో ముగిసాయి. ఆరంభం నుంచి పాజిటివ్‌గా సూచీలు ఆ తర్వాత మరింత కోలుకున్నాయి. దాదాపు అన్ని రంగాల షేర్లు పుంజుకున్నాయి. సెన్సెక్స్ 910 పాయింట్లు పెరిగి 60,842 పాయింట్లకు చేరగా, నిఫ్టీ కూడా 244 పాయింట్లు పెరిగి 17,854 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్ 6.94శాతం, బజాజ్ ఫిన్ సర్వ్ 5.15 శాతం, బజాజ్ ఫైనాన్స్ 5.09 శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 3.46శాతం, హెచ్‌డిఎఫ్‌సి 3.15 శాతం చొప్పున లాభాల్లో ముగిసాయి. విప్రో 0.32 శాతం, టెక్‌మహీంద్రా 0.22శాతం, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ 0.16శాతం వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.